ఆంధ్రపత్రిక

సచిత్ర వార పత్రిక



4 అణాలు
17-11-'54

ANDHRA PATRIKA ILLUSTRATED WEEKLY

ఆంధ్రపత్రిక

సచిత్ర వారపత్రిక

నవలా రచనలో పోటీ

బహుమతి రు. 250

రచనలు చేరవలసిన ఆఖరు తేదీ

ఫిబ్రవరి 1, 1955

తెలుగులో నవలారచనను ప్రోత్సహించడానికిగాను ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక నవలా రచనలో పోటీ నెలకొల్పుతున్నది. పోటీకి వచ్చే నవలల్లో ఉత్తమ రచనకు రు 250/- బహుమతి ఇవ్వబడుతుంది.

పోటీ సందర్భంలో రచయితలు ఈ క్రింది వివరాలను గమనించ కోరుతున్నాము.

* రచన వారపత్రికలో 80 లేక 90 పేజీలకు మించకూడదు. రచన, కథ స్వతంత్రమైనవై ఉండాలి

* నవల తెలుగు దేశంలో సామాన్య కుటుంబ జీవితానికి సంబంధించినదై ఉండాలి.


* రచనలు మా కార్యాలయానికి ఫిబ్రవరి 1, 1955 తేదీలోగా అందేటట్లు పంపాలి.

* ఈ పోటీకి పంపే రచనలకు కవర్ పైనా, రచన మొదటి పుటలోనూ కూడా స్పష్టంగా "ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక నవలారచన పోటీకి" అని వ్రాసి పంపాలి. ఈ రచనలను, "ఎడిటర్, ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక, మద్రాసు 1" చిరునామాకు పంపాలి. రచనలు అందినట్లు తిరుగు జవాబు కోరేవారు రిజిస్టర్డ్ బుక్ పోస్టు (ఎక్నాలెడ్జిమెంట్ డ్యూ) లో పంపవచ్చును. లేదా రచనతో బాటు తమ స్వంత చిరునామాకల కార్డు జతపరిచి పంపాలి.

* బహుమతి పొందిన నవలను సీరియల్ గా ప్రచురించే హక్కు ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రికకే ఉంటుంది. పోటీ ఫలితం మార్చి మూడో వారం వారపత్రికలో ప్రకటించబడుతుంది.

* పోటీకిగాని, ప్రచురణకుగాని స్వీకరించబడని రచనలను త్రిప్పి పంపడానికిగాను రచయితలు తమ రచనలతో బాటు అవసరమైన స్టాంపులు జతపరిచి పంపాలి. లేదా స్టాంపులు అంటించిన స్వంత చిరునామా వ్రాసిన పెద్ద కవరు పంపడం మంచిది.

* బహుమతిగురించిన తుది నిర్ణయాధికారం సంపాదకులకే ఉంటుంది



నేడే చూడండి!
రక్తిరంజిలు రమ్యడోలిక భక్తిముక్తి ప్రబోధమాలిక
వెలుగులొసగే విశ్వదీపిక తెలుగుతెరకొక దివ్యకానుక
గుబ్బి కర్ణాటక వారి
కాళహస్తి మహాత్మ్యం
స్టూడియో: ఏ.వి.ఎమ్
* విజయవాడ - శ్రీ దుర్గా కళామందిరం
* నెల్లూరు - శేష్ మహల్
* గుంటూరు - హరిహర మహల్
* తెనాలి - రత్నా టాకీస్
* మచిలీపట్టణం - మినర్వా టాకీస్
* భీమవరం - మారుతీ సినిమా
* గుడివాడ - శ్రీనివాస టాకీస్
* రాజమండ్రి - అశోక్ మహల్
* కాకినాడ - క్రౌన్ టాకీస్
* విశాఖపట్టణం - లక్ష్మి టాకీస్
* విజయనగరం - కృష్ణా సినిమా
* పార్వతీపురం - వేణుగోపాల టాకీస
* కడప - రాయల్ పిక్చర్ ప్యాలెస్
* కర్నూలు - చాంద్
* అనంతపురం - శ్రీకంఠం
* బళ్లారి-ప్రభాత్ * గుంతకల్లు-క్రౌన్
రచన: తోలేటి · దర్శకత్వం: హెచ్.ఎల్.ఎన్.సింహా · విజయా రిలీజ్




నేను తుషార్‌కు మార్చాను

ఎందుకనగా

తుషార్
వనస్పతి

- అది అధికశక్తిని ప్రసాదిస్తుంది.
- అది పదార్థాలకు రుచి కలిగిస్తుంది.
- అది వాసన చెడనిది.
- అది కాగబెట్టినా పొగరాదు.
- అది ఒకటికి రెండుసార్లు వాడుకోతగినది.
- అది వనస్పతిలో అతి పొదుపైనది.
- అది ఆరోగ్యప్రదంగా ప్యాక్ చేయబడిన 10, 5, 2 పౌనుల టిన్నులలో దొరుకుతుంది.

నేడే తుషార్‌కు మారండి



తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్.,
కర్నూలు.

సంవత్సర చందా
రు. 12-0-0
విడిపత్రిక 4 అ.


ఆంధ్రపత్రిక

సచిత్రవారపత్రిక

Founder : K. NAGESWARA RAO

సంపుటము 48
సంచిక 12
17-11-54

జయ కార్తిక బహుళ అష్టమి బుధవారం



కవాతు

ఫొటో : ఎస్. కామేశ్వరరావు—రాజమండ్రి.

కాలక్షేపం

రాజవు నీవు; - మేము గురు
రాట్కలిత ప్రతిభాభిమాన వి
భ్రాజి మహోన్నతాత్ములము; -
భవ్యధన ప్రథితుండ వీవు; - వ
ర్ధాజి నుతించుమాయశము; -
దవ్వుసుమీ మనవాసికి; - మమ్ము ని
ర్వ్యాజత జూడవేని,
యనురాగము మాకును లేదు నీయెడన్.

తా॥ నీవు రాజువు - మేము గురురాజుల వద్ద (అనగా శ్రేష్ఠులైన గురువులవద్ద) శుశ్రూషచేసి, సంపాదించిన ప్రతిభచేత అభిమానింపబడి గౌరవింపబడి ప్రసిద్ధిలోనికి వచ్చిన మహోన్నతాత్ములము. నీవు గల ధనముచేత నీవు ప్రసిద్ధిలోనికి వచ్చినవాడవు - . మాయొక్క కీర్తిని కవులు కొనియాడుచున్నారు. మన ఉభయులకూ, ఉన్నటువంటి ప్రశస్తిలో వ్యత్యాసం చాలా ఉంది. మమ్ములను అవ్యాజగౌరవంతో నీవు చూడనియెడల, మాకుకూడా నీయెడల అనురాగములేదు.

ఆయూరికి యీయూరు ఎంతదూరమో, ఈయూరికి ఆయూరు అంతదూరం అనే కోమటిసాక్ష్యంవంటి కొంటెజవాబు ఒకటి లోకం ప్రకోపించినప్పుడూ, తరముగా నీరసం విరసం అయినప్పుడూ, క్షీర నీర న్యాయంగా ఉండవలసిన పరస్పరవిశ్వాసం విరిగి వ్యర్థమైపోయినప్పుడూ, పలుకుచుంట పరిపాటిగా ఉంది. “మీరుమీరే; మేముమేమే;” అనే ధోరణిలో ప్రవర్తిస్తే రాజుకు రాజే, యతిరాజుకు యతిరాజే. - కాని, యతికీ, భూపతికీ ఉండే అహము ఊడినయెడల, బ్రతుకు వ్యర్థమవుతుంది. ఇహానికీ పరానికీ మనుష్యులను దూరంచేసే అహం ప్రబలమవుతుంది. ఈ సందర్భంలో ‘ఈసప్’ వ్రాసిన నీతికథ ఒకటి ప్రజానేతయైనవానికిగల గౌరవము తాలూకు లోతుపాతులను ముంజేతి కంకణంలాగున ముచ్చటగా సొచ్చరించి వివరించింది. ఒక ఎద్దు బండిమీద దేవుణ్ని కూర్చుండబెట్టి వీధులలో ఊరేగిస్తున్నారు. మధ్య మధ్య ప్రజలు హారతులిస్తున్నారు. అందుకొరకై బండిని మధ్య మధ్య ఆపుతున్నారు. భక్తులైన వారు నేలమీద సాగిలబడి సాష్టాంగ ప్రణామములు చేస్తున్నారు. ఇదంతా ఆ ఎద్దు చూచింది. కాని తనకు ఎందుచేత యీ విధంగా జనులు సోహోగు చేస్తున్నారో ఊహింపలేకపోయింది. నెత్తిమీద యీ జనతండముల అఖండ దండ ప్రణామములన్నియు తన ఉద్దండ ప్రచండ దోర్దండ బలాతిశయమునకే అని ఊహించింది. ఆ ఎద్దుబుద్ధి అంతవరకే. ఆ ఎద్దు మొద్దు తెలివి కూడా అంతవరకే అగుటవల్ల తనకు తానే యథేష్టంగా ఎక్కడ ఆగినా మొక్కులు చెల్లిస్తారనే భావం బలమైంది. రస్తామీద ఊరేగింపు సాగుతోంది. కాని, అకస్మాత్తుగా ఆ ఎద్దు ఒక షాపు వద్ద పోకుగా ఠీవిగా నిలువబడి భక్తుల నీరాజనములకై నిరీక్షించింది. కాని, ఆ బండిమీద కూర్చుండిన అర్చకుడు, దానిని ఎంత అదలించినా అది కదలలేదు. నాలుగురోడ్లు కలిసే యీ రస్తాలసంధివద్ద యీ ఎద్దు ఏల ఈ లీల స్తంభించినదో అతనికి అర్థం కాలేదు. వెంటనే చబుకుతీసి వేడి వేడి చురుకులు రెండు చురుకుగా వేసినపిమ్మట, అర్చకుని ఆజ్ఞ ఉల్లంఘన చేయక, చౌక చేయక, షాపునుండి చకచకా ముందుకు నడిచింది. ప్రజానీకముల నమోవాకముల స్వీకరించి తన గౌరవం తాను నిలువబెట్టుకొవలెనని మధ్యలో నిలువబడిన ఎద్దు తన స్వీయగౌరవమ్ము వమ్మని శూన్యమ్మని నమ్మిన సమయమ్మిది సుమ్మ నిజమ్ము. ఆ వృషభరాజుయొక్క, ఆ పుంగవరాజము యొక్క నడినడకకు గాని, నడవడికకు గాని, ఆమాత్రపు ప్రబోధం అవసరమైంది.

పశుపుంగవ ప్రపంచం గాని, పురుష పుంగవ ప్రపంచం గాని, గౌరవ సత్కారముల అంతరార్థం గ్రహించకపోతే, అవి వారికి అంతర్ధానమవుతాయి. బుద్ధభగవానుడు రెండువేల సంవత్సరాల క్రిందట సిద్ధిపొంది తన అవతారం చాలించాడు. ఆయనయొక్క అస్థికలను సేకరించి సంచయనంచేసి అతి పవిత్రంగా ఆయన శిష్యులు భద్రం చేశారు. బుద్ధభగవానుని పన్ను ఒక్కటి సంపాదించి దానిని రమ్యమైన భరిణలో పెట్టి, ఆ భరిణను ఒక మందసపు పెట్టెలో పెట్టి, శిథిలంకాకుండా పదిలంగా ఉండేటట్లు కట్టుదిట్టంచేసి, భూస్థాపితంచేసి, ఆ విధంగా స్థాపించిన చోట స్తూపంకట్టి, ఆ ప్రాంతము నొక ప్రశాంత పవిత్రక్షేత్రంచేసి, అక్కడనే తత్వజిజ్ఞాస చేయుటకు తగిన [illegible] బౌద్ధ సన్యాసుల ఆరామము నేర్పరచి, ధ్యానమందిరములుగా చైత్యములను నిర్మించి ఆ నిర్మాణములయందు అనల్ప శిల్పనైపుణ్యమును చూపిన పుణ్యపురుషుల కవి స్మారకచిహ్నములైనవి.

గుంటూరుజిల్లాలో అమరావతీ స్తూపము ఏనాడో ఇక్ష్వాకులనాడు నిర్మింపబడింది. దానియందు ఉన్నటువంటిశిల్పమును చూచి చీనాయాత్రికులు ముక్కుమీద వేలువేసి కొన్నారు. చీనాదేశంలోకూడా యిటువంటి కట్టడములను, యిటువంటి చెక్కడములను, అనుకరించడంవల్లనే, ఆ శిల్పకళకు వారు నమస్కరించినట్లుగా మనము పరిగణించాలి. ఈవిధంగా అటువంటి బౌద్ధ పుణ్యక్షేత్రములకు శంకుస్థాపనగా మూలాధారమైనదిగా వెలసినది ఏమిటి? బుద్ధుని దంతమా? బుద్ధుని జీవిత ఉదంతమా? ఆ బౌద్ధ ఆరామంలో ఆ బౌద్ధచైత్యంలో ఉన్న

విషయానుక్రమణిక

ముఖచిత్రం :—
అంజలీదేవి.

కాలక్షేపం—	4
హానోయ్. 2.—	6
సుగుణ—	9
సుడిగుండాలు—	12
వనితాలోకం—	22
విలుబడి (పెద్దకథ)—	31
సంగీతం : ఉత్తరహిందూస్థానీ పద్ధతులు—	35
బొమ్మరిల్లు—	36
వాసు చదువు—	37
డాక్టరు భీమశంకరంగారి పరిశోధన—	45
సినిమా—	50

చైతన్యం ఏమిటి? అక్కడఉన్నది బుద్ధుని శిల్పమా? ఆనాటి శిల్పుల కౌశల్యమా? ఈ విధంగా త్రవ్వి తత్వవిమర్శ చేసినట్లయితే, యింతటి భక్తిపరత్వమునకు బుద్ధునితత్వమే కారణమని నిర్ధారణ యగుచున్నది. "ఆత్మవత్ సర్వభూతాని" అనగా తనయందు నిఖిలభూతములందు నొక భంగి సమహితత్వంబున" సంచరించిన మహాపురుషుని ఆత్మతేజం ఒక "ఇజం"గా, ఒకమతంగా దేశమంతటనూ వ్యాపించి, విస్తరించి, కొండలను తొలిచి, బండలను మలిచి, రాళ్లలోనూ, రప్పలలోనూ, ఆ బుద్ధభగవానుని ఆత్మతేజం ప్రసిద్ధమయ్యేటట్లుగా ప్రత్యక్షమయ్యేటట్లుగా ప్రబలమైన కృషి పరిపరి విధాలుగా చేశారు. అది బౌద్ధతేజమున కొక మహాలుగాని, అబద్ధతేజమున కొక తాజమహాలు కాదు. "ఆత్మవత్ సర్వభూతాని" అనే అహింసా ధర్మమును ఒక సీసాలోకి ఎక్కించవలెనని బౌద్ధసన్యాసులు ప్రయత్నించారు. నాగార్జునకొండవద్దగాని, అమరావతివద్దగాని మనకు లభించేవి ఏమిటి?

సీతాఅమ్మవారి ఆనవాళ్ళు. కనిపించినప్పుడు శ్రీరాముడు విలపించాడు. అదే విధంగా బౌద్ధ ధర్మం ఆంధ్రదేశంలో సంచరించి విస్తరించి అస్తమించినదనే ఆనవాళ్లుగా యీ రాళ్లు, యీ రాళ్లమీద పేర్లు మిగిలివున్నాయి. ఈ ఆనవాళ్ళు చూచి, యీ ఆరామం చూచి విలపించేరాముడు నేడు లేడు. నాగార్జునకొండవద్దఉండే శిల్పములశిలలను నందికొండ ప్రాజెక్టుక్రింద మన భూముల వరిపంటకాలువకు బియ్యంలోవచ్చిన రాళ్లవలె ఏరితీసి వేరొకచోట నేడు చేర్చుచున్నారు. నాగార్జునుని ప్రాజెక్టు ఎక్కువా? నందికొండప్రాజెక్టు ఎక్కువా?

అక్కడేఉంది అసలైన సమస్య - ప్రభుత్వానికి కావలసింది పంట — వరిపంట. ఏడాదికొకపంట - వీలైతే నెలకొక పంట. వెంటవెంటనే వరిపంట - జనవరి కొక వరిపంట - ఫిబ్రవరికొక వరిపంట - భూమి వరులు కోరేది భూమి వరులే.

ప్రభుత్వముయొక్క దృష్టి ఆర్థికమార్గంలో పోతూఉంటుంది. ఈ ఆర్థికమార్గం అనే రస్తాలో ప్రభువులు ఊరేగుతూ ఉన్నప్పుడు ప్రజలదృష్టి ఆ పురుషపుంగవులమీద లగ్నం అవుతుంది. కాని ఆ ప్రభుత్వాధికారులు ఆ రథం మీద ఎక్కి కూర్చుండే అర్చకులు మాత్రమే. కాని, ఆ విషయం వారు మరచిపోతారు. రథంమీద ఉండే దేవుణ్ని యీ అర్చకులు కూడా మరచిపోతారు. జనులు కోరతలిస్తే

(49-వ పేజీ చూడండి)

గద్యపద్యం:

స్వాతంత్ర్యస్తుతి

అసలు రచన : లియొనిడ్ ఆంద్రీయెవ్
నకలు రచన : నండూరి రామమోహనరావు

జగమెల్ల గాలించి,
నరులు తమలోన తామాడుకొను, పాడుకొను
మృదుల వాక్కుల,
సకల సూక్తుల,
సుధామధుర గీత సందోహముల
నన్నిటిని రాశిగా నొనరించి,
విహంగముల గములట్లు
ఆనంద నిర్ఝరాకాశ మార్గముల కెగయించినా?

పసిపాప లొలికించు లేనగవు తేటలను,
సౌశీల్య సంపదలు కొల్లొప్పు ముగ్ధకన్యల స్నిగ్ధదరహాస లేశముల,
వృద్ధజననీ పరీరంభ సంరంభముల,
చెలికాని బిగికౌగిలింపు పులకింపులను
అకలంక సుమహార మటులల్లి
ఏ రమ్య కంఠలావణ్య సీమకో కానుక నొసగినా?

వనులందు,
కేళీ వనములందు,
శాద్వలస్థలులందు,
సస్యభూములయందు,
సాగర నదీ గర్భ కుహరాంతరములందు
ఒక్కచోటన కేల,
విశ్వమెల్లెడ వెదకి విరులన్ని గొనివచ్చి,
గనులందు,
గిరికందరములందు చొరబారి,
సార్వభౌముల స్వర్ణమకుటాగ్రములనుండి,
ధనికరమణీ కర్ణరత్న భూషలనుండి
కోటి మాణిక్యముల కొల్లగా గొనితెచ్చి
ఆ విరుల నీ మణుల నొకరాశి పోసినా?

సృష్టిలో కనుపట్టు
వింతకాంతుల,
తటిన్మాలికల,
కేలికల,
కౌముదీ దీధితుల,
భగ్నాగ్ని శైలాంతరాళ చ్ఛటాచ్ఛటల
నొకచోట రగిలించి
భీత సంభ్రాంత లోకాల వెలిగించినా?

ఓ దేవి! ఓ జ్యోతి!
నిరుపమాద్భుత కీర్తి!
స్వాతంత్ర్య జనయిత్రి!
నీ దివ్యనామమ్ము నొకసారి జపియించి వర్ణింతునా?

ఓ దేవి! సుఖదాత్రి!
స్వాతంత్ర్య జనయిత్రి!

హనోయ్ విశేషాలు : 2

3. గడ్డురోజులు

మేం చెమ్మదిగా కానుగరెడ్లలాగ తయారయేం, ఓ మూడు నాలుగు వారాలు తిరిగేటప్పటికి. ఉదయాన్నే లేవడం, కాఫీ అదీ పుచ్చుకుని ఎదరగా ఏ వీధి కనిపిస్తే అందమ్మటపడి ఓ అరగంటో, గంటో తిరగడం, తొమ్మిదింటికల్లా కచేరీకి చేరుకోవడంన్నూ. ఆరోజుల్లో 9 నుంచీ 5 దాకా పనిచేసేవాళ్ళం. ఆతరవాత యింటికి వొచ్చి, మొహం అదీ కడుక్కుని, మళ్లీ తయారు ఎనిమిది గంటల దాకా చాంద్రాయణానికి! ఆ యీ తిరుగుళ్ళలోనే ఊరు కాస్త చూడ్డానికీ, పరిస్థితులు ఆకళించుకోడానికీ అవకాశం మాకు.

రాను రాను, ప్రతీ రోజూ—ముఖ్యంగా అక్టోబరు ఒకటో తేదీ లగాయతూ - మాకు కంటపడేది ఒక్కటే దృశ్యం. నిన్నటి దాకా తెరిచిఉంచిన షాపు యివాళ మరి లేదు. షాపు ఎదరగా పెద్ద లారీవో, ట్రక్కో కనిపించేది. షాపులో సామాను ఆ బళ్ళలో సర్దిఉండేది. ఇలా యే రోడ్డు మీద చూసినా ఫ్రెంచి తరహా హోటేళ్లు, సినీమాలూ, దుకాణాలూ అన్నీ మూసేసుకుని లారీల్లోనూ, ట్రక్కుల్లోనూ, టాక్సీల్లోనూ వెళ్లిపోయేరు. "అసలే ముక్కిడి దానిమీద పడిశం" అన్నట్టు, ఆదిలోనే జనాభా బహు స్వల్పంగా కనిపించేవారు;

క్రొవ్విడి లక్ష్మన్న

ఊరు దిబ్బలాగ కనిపించేది; ఆ వున్నవాళ్లూ వెళ్లిపోవడం మొదలెట్టడంతోనే బొత్తిగా నేను.

ఏఁవిటా సంగతీ అని కనుక్కున్నాను. డబ్బు ఉన్నవాడికి భయం యెక్కువ. ఈ వెళ్లినవాళ్లంతా బాగా పెద్ద షావుకారూ సినీమా ప్రొప్రైటర్లూ, హోటేలు ప్రొప్రయిటర్లున్నూ. కొత్త ప్రభుత్వం ఎలా గుంటుందో యెవ్వడికీ తెలియదు. కాగా, విన్న కబుర్ల మూలాన్న, స్వంత డబ్బు ప్రభుత్వం తీసుకుంటుందేమో నని భయం! అదలా ఉంచగా "ఫ్రెంచివాళ్లు దక్షిణానికి పోతే మా పేరిస్ హెయిరాయిలూ లవండర్లూ, సినీమాలూ, షోకులూ యెవరికి కావాలి బాబూ?" అనేవాళ్లు. ఇందువల్ల మనకి వొచ్చిన ముప్పు మరేం లేదు గాని, 12 పియాస్ట్రిలకి అమ్మే సిగరెట్టు పేకెట్టు, 13, 15, 19, 25, 30 పియాస్ట్రిల దాకా పెరిగిపోయింది!—సిగరెట్టు ఫ్యాక్టరీలు మూసెయ్యడం మూలాన్ని.

పకోడీలూ, చట్నీ

అప్పటికప్పుడే మూడువారాలకి పైగా అయింది, మేం ఇంగ్లీషుపద్ధతిని భోజనం చేస్తూఉండీ. ఏ వస్తువా చప్పగా ఉడికించి తగలెయ్యడమే కాని, కారం పులుపూ అన్నమాట ఉండేది కాదు. ఓనాడు సాయంకాలం ఊరమ్మట తిరుగుతూ అనుకున్నాం: "చెన్నపట్నంనుంచి ఢిల్లీవరకూ ఏ ఊరు వెళ్ళినా పకోడీలనేవి భజియాలనో మరే పేరుతోనో అఘోరిస్తారుకదా, ఆ బాపతు వొస్తువ యిక్కడమాత్రం ఉండదా? అనీ" చిల్లరతిళ్లు అమ్మే చిన్న చిన్న దుకాణాలన్నీ - పధ్నాలుగువీధుల మొత్తమ్మీదా, పట్టుమని పుంజీడు దుకాణాల్లేవు! గాలించేం. ఏ దుకాణంలో చూసినా ఉడికించిన నత్తగుల్లలూ, బాతులూ, ఎలకలూ వాళ్లే పిండామూడూను! చివరికి కూరల బజారులో తేలి 'పియాస్ట్రి' పెట్టి అల్లంముక్క కొనుక్కుతిన్నాం!

కానయితే నాతోకూడా ఉన్నాయన కూడా తెలుగువాడే; కాస్త రుచిగా భోంచెయ్యడం అంటే ఆయనకి ప్రీతి. అలమ్మక్కతో తృప్తిపడిపోవడం ఆయనకి అట్టే మనస్కరించలేదు. ఇహ రిసెర్చికి మొదలెట్టేం - అరవ్వాడిహోటలు ఏదైనా ఉండకపోతుందా అని. ఉండకపోతుందా మరి? అవతల పెద్ద బజారులో ఏదో ఓ హోటేలు ఉందిట అన్నారు, యెవరోను. తూర్పున ఉన్నవాళ్లం పడమటికి వెళ్లేం కాళ్ళీడ్చుకుని. ఒహరిద్దరు మాయవరం తురకాళ్లు కనిపిస్తే, వాళ్ళని మెల్లిగా భోగట్టా చేసి ఆచోకీ తీసేం; వెళ్లేం. అదీ ఓ తురకవాడి హోటేలేను! అచ్చంగా చీపురుపల్లి బస్సుస్టాండుదగ్గిర కాఫీదుకాణం లాగ ఉంది; ఎటొచ్చీ అది పాకా, యిది పెంకుటిల్లూను. వాడు నవ్వుతూ పలకరించి మాట్లాడి, కబుర్లతో కడుపు నింపేసేడు ఆదిలోనేను! సాంబారూ అదీ కావాలంటే ప్రత్యేకించీ మీకోసం చెయ్యాలి. ఓనాడు ముందుగా చెప్పండి అన్నాడు.

ప్రియ సోదరీమణులకు

నేను వర్సునో, డాక్టరునో కాదు. మీవలె సామాన్యస్త్రీని. నాకు వివాహమైన తర్వాత నేను భయంకరమైన కుసుమవ్యాధికి గురి అయితిని. అకాల బహిష్టువల్ల బాధ, బలహీనత, నడుమునొప్పి, మూర్ఛ, తలనొప్పి ఏర్పడినది. నా భర్త వేల కొలది రూపాయలు ఖర్చుపెట్టి అనేక ఔషధములు యిప్పించిరి కాని ఫలితము కలుగలేదు. ఇలా మూడు సంవత్సరములు గడిచింది. అదృష్టవశాత్తు మా యింటికి వచ్చిన ఒక సన్యాసికి భిక్ష పెట్టునప్పుడు, ఆ మహాత్ముడు నన్ను చూచి "అమ్మాయి! నీకేమి వ్యాధి. ఈ వయస్సులో నీ ముఖము పాలిపోయినదే" అని ప్రశ్నించిరి. వెంటనే నా భర్త నా వ్యాధి పూర్తి వివరములు ఆ మహాత్మునికి తెలిపిరి. మహాత్ముడు ఒక మందును చెప్పిరి. ఆ మందు నా వ్యాధిని పూర్తిగా పోగొట్టింది. ఈశ్వరానుగ్రహంవల్ల నాకు యిప్పుడు చక్కని బిడ్డలు గలరు. ఈ మందును అనేక సోదరీమణులకు యిచ్చి వారి వ్యాధి నయం చేసినాను. ఇంకను అనేకులకు యిస్తున్నాను. "నారీ కల్యాణ్" వలనైె ఆయుర్వేద ద్రవ్యములచే చేయబడినది. యీ మందును తయారుచేయుటకగు విలువకు మాత్రమే అమ్ముచున్నాను. దీనివల్ల నేనేమి లాభం పొందటంలేదు. పై వ్యాధిచే పీడింపబడు ఏస్త్రీయైన నాకు వ్రాయండి. ఒక స్త్రీకి 15 రోజుల మందు తయారుచేయుటకు ఖర్చు రూ. 8/- పోస్టు ఖర్చు ప్రత్యేకము.

గమనిక: నేను పై వ్యాధికి మాత్రమే మందునివ్వగలను.

ఇతర వ్యాధులనుగూర్చి నాకు వ్రాయవద్ద గోరుచున్నాను

మీ పేరు, అడ్రసు యింగ్లీషులో వ్రాయండి.

Wanted Stockists in all towns:

KAMALAVATI,

Above A-1 Resturant, 3rd Floor, Grant Road Bridge,

BOMBAY-7

అప్పటిమట్టుకు జిహ్వ శాంతిపరచడానికి ఓ అరడజను "భోండాలు" ప్లేట్లో పెట్టి ట్టుకొచ్చేడు;

"చట్నీ గురూ?" అన్నాను.

"కొంచెం యిరుంగో, సార్. తయార్ రెడీ" అన్నాడు వాడు.

నాదైతే మాయవరంవాడు కాని, హోటేలు వా పూరివాళ్లకోసం పెట్టుకున్నాడన్న యిక్క అంతవరకూ తట్టలేదు, మాకు!

చట్నీలో ఏమాత్రం కారం వెయ్యాలో మేం పురమాయించేం.

చాయ వాడే యిచ్చేడు.

బిల్లుచూస్తే చాయ ఫ్రీ. ఛట్నీకి 7 పియాస్ట్రిలు (అంటే పధ్నాలు గణాలు!).

చూస్తూఉండగా ఆ వారం గడిచిపోయింది. అక్టోబరు పదో తేదీని ఫ్రెంచి వాళ్ళు వియట్ నామ్ వాళ్లకి హానోయ్ పట్నం అప్పచెప్పి వెళిపోతారు అన్నారు. ఎనిమిదీ, తొమ్మిదీ, పదీ ఆ మూడురోజులు ఫ్రెంచి పటాలాలు పట్నం ఖాళీచేసి దక్షిణానికి తరలి వెళిపోతాయి గనక ఆ మూడు రోజులూ యిరవైనాలుగ్గంటలూ "కర్ ఫ్యూ" అన్నారు. తప్పనిసరిగా కచేరీకి వెళ్లాలి గనక మాకు భుజకీర్తులు (తెల్లని పట్టీమీద ఐ. సి. అని రాసి ఉంటుంది) యిచ్చేరు. ఇవి వేసుకునైనా హోటేలుకి వెళ్ళి భోంచెయ్యడం, కచేరికి రావడం తప్పితే యింక రోడ్లమ్మట తిరగడానికి వీలేదని స్ట్రిక్టుగా యిన్ స్ట్రక్షన్సు యిచ్చేరు - ఎట్నుంచి గొట్టు వొస్తుందనో వనీ. ఆ హోటేలుకి వెళ్ళినప్పుడయినా ముగ్గురు నలుగురు కలిసి జట్టుగా వెళ్ళండి కాని, ఒక్క మనిషిగా వెళ్లడానికి వీల్లేదని వార్నింగు పారేసేరు! రోడ్లమీద చూస్తే ప్రతీ ఫ్రెంచి సోల్జరూ మమ్మల్నే తీక్ష్ణంగా చూసినట్టనిపించేది, పట్టపగలేను.

ఎనిమిదో తేదీ గడిచింది. తొమ్మిది సాయింకాలం దాటి చీకటిపడింది. నేనేదో పట్నంలో చూసిన బాపతు డైరీలో నోట్సు రాసుకుంటూ ఉండిపోయినాను. ఏడున్నర అయిపోయింది! కర్ ఫ్యూ మూలాన్ని, మరో అరగంట కనక అయితే ఆ పూటకి ఏకాదశే నన్నమాట అప్పుడు తట్టింది. గదిలోంచి బైటకి వొచ్చిచూస్తే మిగతా గదులన్నీ వేసిఉన్నాయి. అందరూ ఉడాయించేసేరు భోజనాలకి!

"సాపాటాచో?" అంతలో వెనకనుంచి మా సారథి పిలుపు!

అతను ఆఫీసులో ఉండిపోయేట్ట అంత వరకూను. ఇద్దరం కలిసి వెళ్లేం భోజనానికి. ముసుగా మేసేం.

కాని తిరిగే కాలూ, తిట్టే నోరూ ఊరు కోవు అంటారు. గత రెండు రోజులబట్టీ, బొత్తిగా బందికానాలాగ అయిపోయింది. కర్ ఫ్యూ మూలాన్ని రాత్రి భోజనం 6 మొదలు 8 దాకా నేను. మా భోజనాలు అయేటప్పటికి యింకా ఎనిమిది అయినా కాలేదు. ఇహ తెల్లవార్లూ ఎంతకని పడుకోవూ? ఇంటికి వెళ్లడానికి బుద్ధి పుట్టింది కాదు. ఎటు వెళదాంవా అని అనుకుంటూ హోటేలునుంచి ఓ పది గజాలు అలా వొచ్చేవో లేదో, ఎదరగా అడ్డరోడ్డుమీద వెళుతూన్న మిలటరీ లారీ వొహటి "కీచు" మంటూ సడెన్ గా ఆగింది. "ఆ గాడిద మనల్ని గురించే అనుమానపడ్డాడండోయ్" అన్నాడు, మా నిప్పాణి నరసింహారావు గారు.

ఆయన వాక్యం పూర్తిగా నేలేదు— మిలిటరీలారీ వెనక్కి నాలు గడుగులు వెళ్లి, అట్నుంచి యిటు తిరిగి, మాకు ముఖస్థం అయింది; రెండడుగుల్లో నిలిచింది. అది ఆగీ ఆగకముందే పక్క సీటులోంచి ఫ్రెంచిసోల్జరు కిందికి దూకడానికి సిద్ధం అయ్యేడు. అంతలో నా కుడి భుజాన్ని తెల్లపట్టీ, దానిమీద *I. C.* అన్న అక్షరాలూ కంటపడ్డాయి. "కమీసియాసేం తర్నాసియనాల్" అని గొణిగి లారీ పోనిచ్చేడు. మా మొహాలమీద చిన్న నవ్వు తునక (బెంగ కాస్తా తీరిపోయాకా!)!!

ఓ చుక్క వేసుకున్నవాడికి మరో చుక్క వేసుకోవాలని ఉంటుందిట. మా పార్థసారథి రెండడుగులు అలా వెళదాం అన్నాడు—ఆ పై వీధుల్లో బందోబస్తు యెలాఉందో చూద్దాం అనీ. చెప్పొద్దూ? నాకూ కాస్త అలా తిరుగుదాం అనే అనిపించింది. మరో పదిగజాల్లో తిరగనే తిరిగేం మలుపు. ఎక్కడో ఎదర ముప్ఫై గజాల్లో క్రాసింగ్ లోనిలుచున్న సార్జంటు, మొలనున్న రివాల్వరుమీద చెయ్యి భద్రంగా ఆనించి, నిముషంలో మావేపుకి వొస్తున్నాడు. అన్నట్టు చెప్పడం మరిచిపోయేను ఆవేళ చిన్న చినుకూ. నా చేతిలో గొడుగు ఉంది. మా సారథిది రెయినుకోటు! ఆ ఫ్రెంచి సార్జంటు తిన్నగా మాదగ్గిరకి వొచ్చేడు. నా కుడిభుజాన *I. C.* బేడ్జి చూస్తూనే సెల్యూటు చేసేడు. కాని అంతటితో కుదిరిందీ? మాసారథి పక్కని చేరి "మీరా స్వామీ?" అన్నాడు.

సారథికి ఒక్క ఫ్రెంచి ముక్కైనా వొస్తే వొట్టు!

అయితే మహాగడుసుతనం. ఇంగ్లీషులో చెబుతున్నాడు తనూ ఇంటర్నేషనల్ కమీషన్ వాణ్ణేనని. వాడు ఆముక్క చెప్పి, రెయినుకోటులోనుంచి చొక్కా జేబులో చెయ్యిపెట్టి తన "పాస్" తీసి చూపించేలోపున అప్పాటే కుడిపక్కన

అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రములో అధికముగా చక్కెరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు. (Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీనిపాలబడినవారు అరోజా కారోజా మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్ జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. దానివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్ జెక్షన్ల గుణము వున్నంతకాలము మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రము వియుట వెడలటము. దురద మొదలైనవి ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రములో చక్కెర తగ్గించి అత్యధికమూత్రము గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలికయిస్తుంది. దీనికి పత్యం లేదు. ఇన్ జెక్షన్ల అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రిసెర్చి లేబరేటరీ,


పోస్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P. W

కుష్ఠు ★ బొల్లి

వగైరా మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము; సంపాదకు **జి. వి. రెడ్డి & కో.** (రిజిష్టర్డు)

"భాస్కరాశ్రమము."

గోపాలపురం. తూర్పుగోదావరి.



హానోయ్ విశేషాలు: 2

చాటమ్మటే అరడజను సోల్జర్లు తుపాకులు ఎత్తిపెట్టుకుని సిద్ధం అయ్యారు. వాళ్ల వేళ్లు ట్రిగ్గర్లమీదే ఉన్నాయి. ఇహ మరి రోడ్డు మీద పిట్టమనిషి లేడు. ఆతరవాత అయిదు నుయా సెల్యూటుచేసి మమ్మల్ని పోనిచ్చే రనుకోండి, అది వేరేసంతి. కాని నాటి అదృశ్యాలుచూస్తే యుద్ధంగొడవా, మిలిటరీ వాళ్లి అడావిడీ చచ్చినా మరిచిపోం, మరి!

4 అక్టోబరు పది.

అపాళంగా తిరిగి వొచ్చి యింట్లో కూచున్నాం; ప్రతీ పదినిమిషాలకీ ఓ పెట్రోలులారీయో, ఆర్మర్డుకారో, మరేదో వెళ్ళేశబ్దంవే. ఓ రాత్రిదాకా కిటికీల్లోంచే ఉన్నాయి మాకళ్ళు.

తెల్లవారింది. మామూలుగా హోటలుకి వెళ్లేం. తొలినాటిలాగే జనశూన్యంగా ఉన్నాయి రోడ్లు. కాని అంతలోకే చీమల బారులాగ మనుషులు రావడం కనిపించింది. మొదట్లో యెక్కడికి వెళుతున్నారో, యెందుకు వెళుతున్నారో తెలియదు. చూస్తూఉండగా ఎక్కడ చూసినా జన సమూహాలే. ప్రతీవాడూ కలిగినంతవరకూ చక్కగా ముస్తాబయినారు; అంతమందీ ఎందుకో చాలా సరదాగానూ సంతోషంగానూ కనిపించేరు. ఆడా మొగా, పిన్నా పెద్దా మిలటరీవాళ్లూ, సివిలియన్సూ - అంతమందికీ ఒకటేసంతోషం; ఒకటేఆనందం - ఊరుఊరంతటిన్నీ యెవడో కనికట్టు కట్టేసినట్టనిపించింది.

న్యూసుపేపరు సౌకర్యాలు అసల్లేవేమో మాకు ఏంవి జరుగుతూన్నదీ తుదీ మొదలూ తెలియలేదు. కాని అంతలోకే తట్టింది ఇవాళ పదోతారీకు. పట్నం ఫ్రెంచివాళ్లు హోచిన్మిన్ సైన్యానికి అధీనం చేస్తారు 9 గంటలకి అని. ఏవీధీ ఏవాడా చూసినా జాతీయపతాకాలు, మందారపువ్వుల్లాగ వెల్లివిసిరిపోయినాయి యిళ్లమీద. ఎఱ్ఱటి జెండా, దానిమీద పసుపు పచ్చటి నక్షత్రంన్నూ - అదీ వియట్నామ్ జాతీయ పతాక. దీపావళి నాటిరాత్రి, బారులు తీరి ప్రమిదల్లో వొత్తులు వెలుగుతూ ఉంటే వీధులూ, ఊరూ యెంత శోభాయమానంగా ఉంటుందో, అంత జీవం ఉట్టిపడింది హానోయ్ ఆనాటి ఉదయం.

మెయిను రోడ్లమ్మట జనం గుంపులు గుంపులుగా నుంచున్నారు. ఓ చివరనుంచి ఒక్కొక్క పేటా హోచిన్మిన్ సిబ్బంది తమ అధీనం చేసుకుని వొప్పచెప్పుకుని వొస్తున్నారు. ఈ తతంగం అంతా చూడ్డానికి కాలేజీ స్టూడెంట్లూ, ఆడవాళ్ళూ - మొగవాళ్ళూ - ఊరు ఊరల్లా విరగబడి పోతున్నారు. ఎవడిమొహాన్న చూసినా చిరునవ్వే, ఎవరినోటంట విన్నా సంతోషం ఉట్టిపడడమే. ఇంత జనంలోనూ ఎక్కడా తోపులాట గద్దులాటా లేదు. ఆడవాళ్లు కంటపడేసరికి, కోరీ ముందు వరసలో నిలబెట్టి, మొగవాళ్లు వెనక వరసకి తప్పుకునే వాళ్లు.

హోచూతీము ఒనామ్!!

పదిగంటలయింది. కార్యక్రమం అంతా నియమితం అయినట్టూ జరిగిపోతోంది. "డియన్ బియన్ఫూ" యుద్ధవీరులు వొస్తున్నారు. జనంలో కోలాహలం పెరిగింది; సంతోషం పెల్లుబికి వొచ్చింది. జయజయ ధ్వానాలు మిన్నుముట్టిపోయేయి. "హోచూతీము ఒనామ్" (హోచిన్మిన్ కిజై) అన్న కేక యీ చివర ఆరంభించి ఆ చివరకి వెళ్లిందాకా సముద్రపు ఘోషలాగ అలా కెరటాలుగా ప్రభవిస్తూనే ఉంది. బాలభట సమాజాలు, యూత్ లీగువాళ్ళు, స్త్రీల సంఘాలు, కార్మిక ఉద్యమాలవాళ్ళు - ఎన్ని రకాలసంస్థలూ, ఎన్ని వందలమంది మనుషులూ జెండాలు పట్టుకుని తిరిగేరో చెప్పడానికి వీల్లేదు. నిన్నటిదాకా శుద్ధ శూన్యంగా ఉండే ఊళ్లో రాత్రికి రాత్రి యింతమంది జనాభా యెలా వొచ్చేరు చెప్మా, నేలయీనినట్టూ అనిపించింది. అంత వరకూ, పాపం, ఎంతభయంతో మూల మూలల నక్కిపోయేరో అనిపించింది.

సరిగ్గా టైంప్రకారం 10 గంటలకల్లా 'డియన్ బియన్ఫూ' పటాలాలు రా ప్రారంభించేయి. జనం యింకా తండోప తండాలుగా విరగబడుతూనే ఉన్నారు. మొదట్లో లారీలూ అవీ వెళ్ళనంతవరకూ మన దేశంలో "పెరేడులే" లాగే కనిపించింది. కాని అంతకంతకీ ప్రజల ఉత్సాహం మరీ యినుమడించిపోయింది. వేడుక చూడవొచ్చిన జనసంఖ్య పెరిగిపోయింది. టాంకులూ, విమాన విధ్వంసక శతఘ్నులూ వెళ్లేవేళకి రోడ్లమీద జనం మరీ ఎక్కువయిపోయి, ఇహ అవి వెళ్లడానికి జాగాలేదనిపించేసింది. ముఖ్యంగా ఏంటో ఎయిర్ క్రాఫ్ట్గన్సు వెళుతూన్నప్పుడు ప్రజల సంతోషానికి అంతులేకపోయింది. రోడ్డుమీద తొలివరసలో నుంచున్న ప్రతీ వాడూ, ప్రతీ మిలటరీ పెరేడువాడితోటీ కరచాలనం చేసేడంటే అతిశయోక్తి కాదు!

సాయింకాలం ఊరు చూడ్డానికి వెళ్లేం. ఏ దసరా, దీపావళీ సంక్రాంతినాడూ కూడా అంత శోభ చూడం ఊళ్లోను. ఇళ్లల్లో మనుషులు రోడ్లమీదే ఉన్నారు. ఊరి చివరనున్న యెర్రనది వంతెన మొదలు ఆ చివరదాకా ఎక్కడ చూసినా ప్రజే; ఎవడిమొహాన్న చూసినా ఆనందమే. తీవ్ర పోరాటంమీద గెలుచుకున్న స్వాతంత్ర్య సంరంభం అంతా వాళ్ళ మొహాలమీదా, వాళ్ల యిళ్లల్లోనూ గోచరించింది. ముక్కూ మొహం యెరగనివాళ్లంతా మాతో కరచాలనంచేసి ఫ్రెంచిలోనూ, వియట్నామీజ్ భాషలోనూ ఏదో అన్నారు. మేమూ యథోచితంగా ఓ వెకిలినవ్వునవ్వి, "చాలా ఖుషుగ్గావుంది. చాలా సంతోషం" అన్నాం తెలుగులో! ఒక్క చిన్న విషయం. డియన్బియన్ ఫూలో యుద్ధానికి వెళ్లి ఆరేడు ఏళ్లాయి ఎడబాటయిపోయిన సోల్జరు అకస్మాత్తుగా తన చెల్లెల్ని చూసేడు ఉదయం పెరేడులో. ఉభయులూ గుర్తించుకున్నారు. మరు నిమషంలో అన్నాచెల్లెళ్లు కౌగలించుకున్నారు. కళ్ళు చెమ్మగిల్లేయి. బాహా రెండు నిమషాలదాకా వాళ్ళకి - ఆ నిర్భర సంతోషంలో - నోటమాట రాలేదు. శిలా విగ్రహాల్లాగ అలా ఉండిపోయేరు. అలాగ యెంతమంది, పాపం, యుద్ధం మూలాన్న ఏళ్లతరబడి యెడబాటయిపోయినారో! ఆనాడు వాళ్లసంతోషం వర్ణించాలంటే ఎవరిచేత నవుతుందీ?

అసలు ఆగస్టు 19, 1945 న వీళ్లు స్వతంత్రసమరంఆరంభించినాటికి తుపాకులైనా లేవుట! రైఫిలు పట్టుకుని యుద్ధం చెయ్యడం ఒక్కడికీ చేతగాదు! అలాంటిది క్రమేణా తమ స్వశక్తివల్లా, స్నేహబలం వల్లా యుద్ధం చెయ్యడం నేర్చుకుని, ఫ్రెంచి వాళ్ళని ఓడించి, వాళ్ళ తుపాకులూ మర ఫిరంగులూ అవీ లాక్కుని వాటితో మళ్ళీ యుద్ధంచేసి - కిందా మీదా పడి - వాళ్ల దేశం వాళ్లు నిలబెట్టుకున్నారు. స్వాతంత్ర్యం సంపాదించుకున్నారు. వాళ్లది కాక సంతోషం! ఓ రాత్రిదాకా మాచెవిని పడుతూ నేఉంది జయఘోష: "హోచూతీము ఒనామ్!"

(ఇంకా వుంది)

అబలసుధ

స్త్రీ కుసుమ వ్యాధులు. అకాల బహిష్టు, బుతుబద్ధము, బుతుశూల, ఒడలునొప్పులు, తలనొప్పి, గుండెదడ. కాళ్లు లాగుట, మనస్తిమితము లేకపోవుట. నిద్రపట్టకుండుట, నడుమునొప్పులు, బలహీనత. మలబద్ధము, హిస్టీరియా మొ॥ హరించును.

సీసా రు. 3/- వి. పి. రు. 1/-

ఇండియన్ మెడికల్ హాల్

లక్ష్మి టాకీసు రోడ్డు - విజయవాడ-2.)



పెద్దకథ

సుగుణ

జి. సి. రామకృష్ణ

7

ఏ ఆశాలేనిదే మనిషి ప్రపంచంలో బ్రతకలేడు. రాఘవయ్యగారి దగ్గర చిల్లిగవ్వయినా లేదు. 'కక్షీదారుల్ని నలుగుర్ని బ్రతిమాలుకుంటే ఏదైనా సహాయం చేయకుండా పోతారా' అని రాఘవయ్యగారి ఆశ. ఎన్నో మనువులు విచారించి, విసిగిపోయాడు ఆయన.

పిల్లను చూచినవాళ్లందరూ, ఆమె ముఖంచూచి సంతృప్తిపడేవాళ్లే. కానీ ఆ కుంటికాలు చూడంగానే చాలా బాధపడేవారు. పెండ్లిచూపులకోసం వచ్చేపోయే వాళ్లకు కాఫీ ఫలహారాలు సప్లయిచేయడానికి ముత్తంమీద రెండువందల రూపాలకు పైగానే ఖర్చయింది.

ఒకనాడు సరోజని తండ్రి రామారావుగారు, శుభలేఖలు పట్టుకొచ్చి, సరోజనికి పెళ్లి నిశ్చయమయిందనీ అందరూ రావలసిందనీ ఆహ్వానించి వెళ్ళిపోయాడు.

సుగుణ ఆసక్తితో శుభలేఖ పట్టుకొని చూచింది. వరుడు వెంకటేశ్వర్లు అని అచ్చువేసిఉంది. సుగుణ ఆశ్చర్యానికి అంతులేదు. సరోజని రఘును తప్ప ఈలోకంలో ఇంకెవర్నీ పెళ్ళిచేసుకోనని తనతో ఎన్నోసార్లు చెప్పింది. కానీ ఈ వెంకటేశ్వర్లు ఎవరో?

సాయంత్రం సరోజని ముచ్చటగా ముసిముసి నవ్వులు నవ్వుకుంటూవచ్చింది. ఏదో పట్టరాని ఆనందం ఆమె ముఖంలో తొణికిసలాడుతూ ఉంది. సుగుణ సరోజనిని సంతోషంగా ఆహ్వానించి, "ఏమిటి సరోజా! ఈ వెంకటేశ్వర్లు ఎవరు?" అని అడిగింది.

"ఆయన మా నాన్నగారి ఆఫీసులో హెడ్ గుమాస్తాగారి కుమారుడు. నీవు చూడలేదు కానీ, అచ్చంగా అశోక్ కుమార్ లాగా ఉంటాడు" అంది సరోజ. సుగుణకు ఏం మాట్లాడాలో తోచలేదు. "అయితే రఘు ఏమైపోయాడు?" అంది మెల్లగా.

"ఏమో వాడు ఈమధ్య కనిపించడంలేదు. పాపం ఎక్కడికిపోయాడో. ఆయన రాసిన జాబులన్నీ పొయ్యిలో వేశాను. ఏం చేసేది సుగుణా?" అని పశ్చాత్తాపంతో చూచింది.

ఇంతలో శేషమ్మ సరోజనిని చూచి బలవంతంగా నవ్వు తెచ్చుకొని—

"ఏమమ్మా సరోజా, పెళ్లి అయితే మాయిల్లు నీకు కనిపిస్తుందో కనిపించదో?" అన్నది.

"నా కేమీ కళ్ళు జబ్బు లేదమ్మా. ఖర్మం చాలకపోతే పెళ్లిఅయిన తర్వాత వస్తే రావచ్చు" అని కిలకిల నవ్వింది సరోజ.

"నీవు రావాలనుకున్నా, మొగుడు రానిస్తాడా? ఎవరి జంజాటంలో వాళ్ళు పడ్డ తర్వాత, ఒకరి సంగతి జ్ఞాపకంఉంటుందా" అని శేషమ్మ చిరునవ్వు నవ్వింది.

"రాకుండా ఎందుకుంటానమ్మా. మావారికి ఈవూరి పోస్టాఫీసులోనే ఉద్యోగం, మీకోసం రాకపోయినా, సుగుణను చూడ్డానికైనా వస్తాను" అంది సరోజ.

సుగుణకళ్లు కృతజ్ఞతతో చెమ్మగిల్లాయి. పెళ్ళికి అందరూ తప్పకుండా రావాలని, అందర్నీ ఆహ్వానించి సరోజ వెళ్లిపోయింది.

రాత్రులూ పగళ్లూ ఎన్నో గడచిపోతూనే ఉన్నాయి.

"ఈ కుంటిపిల్లను నేను పెళ్ళి చేసుకుంటాను" అని ధైర్యంగా చెప్పగల మగవాడెవ్వడూ కనిపించలేదు.

నిరాశ సుగుణ హృదయాన్ని కబళించి

★ సుగుణ ★

వేసింది. తన మనసులో ఉన్న ఆవేదనలను తెలుసుకొని సానుభూతి చూపే వారు లేనప్పుడు, ప్రతిమనిషికీ నిరాశ కలగడం సహజం.

సరోజనికి పెళ్లిఅయి ఆరు నెలలు గడిచి పోయాయి.

ఒకనాడు సరోజని శుభ్రంగా అలంకరించుకొని, సుగుణ దగ్గరికి వచ్చింది. సరోజని పూర్తిగా మారిపోయింది. దాంపత్య జీవితం ప్రతిమనిషినీ మార్చివేస్తుంది. ఏదో కొత్త అందంతో సరోజని మెరిసిపోతూ ఉంది.

శేషమ్మ సరోజనిని తనివితీరా చూచి పకపకా నవ్వి "ఆ. తెలిసిందిలే. అలా ఉండాలి" అన్నది.

సరోజ చిరునవ్వు నవ్వుతూ "ఏమిటమ్మా, తెలిస్తే చెప్పరాదూ?" అన్నది.

"నా నోటితోనే చెప్పించాల్నా?" అన్నది శేషమ్మ. సరోజని కిలకిలా నవ్వింది.

"ఎన్నో నెల సరోజా!" అన్నది శేషమ్మ.

"ఏమోనమ్మా. తెలిసిపోనీపీడ. మూడో నెల" అని సరోజని విసుగుతో నవ్వుతూ చెప్పింది. సుగుణ ఆశ్చర్యంగా ఇద్దరి ముఖాలూ చూస్తూ కూచుంది.

శేషమ్మ ఏదో పనిమీద వెళ్ళిపోయింది.

సరోజ సుగుణకు దగ్గరగా కూర్చొని, "ఏంసుగుణా మీ మామయ్య ఏమన్నాడు?" అన్నది. సుగుణ హృదయం ఒక్కసారిగా నిరాశతో నిండిపోయింది. "జైల్లో దూక మున్నాడు" అన్నది.

"ఎందుకు సుగుణా అంతకోపం? నీకు పెళ్లి కాలేదనీ నీవు దిగులుపడాల్సిన అవసరం ఏముంది చెప్పు? నిజంగా మనం పెళ్ళి కాలేదు, కాలేదు అనుకుంటాంకాని, ఆ తొందర పెళ్లి అయేంతవరకే. తర్వాత యథాప్రకారంగానే ఉంటుంది. అన్నిటికీ అలవాటైపోతాం" అన్నది సరోజ.

సుగుణ మెల్లగా నవ్వింది.

"ఏంచేసేది సరోజా. ఎంతసేపటికీ, మా అమ్మా నాన్నా, నా సంగతే ఆలోచిస్తూ ఉంటారు. వీళ్ళకి నేను లేనిపోని బెడదైపోయానే అని నా దిగులు. అంతేగాని, పెళ్ళికావాలనీ, ఏదో బావుకుందామనీ నాకు ఏకోశానా లేదు. సరోజా, నీకంటె నాకు ప్రాణస్నేహితు లెవ్వరూ లేరు. నీతోమాత్రమే చెపుతున్నాను. నేనింక బతకలేను సరోజా. నేను వెళ్ళిపోతే నే అందరికీ హాయిగా ఉంటుంది" అని సుగుణ సరోజని భుజానికి ఆనుకొని కన్నీరు నించింది. సరోజ సుగుణ కన్నీళ్లు తుడిచి, మెడచుట్టూ చేతులు వేసి, గాఢంగా కౌగలించుకొని, "సుగుణా, నేనిప్పుడు తటాలున మగవాణ్ణయిపోతే, నీ కెలా ఉంటుంది చెప్పు?" అని పకపకా నవ్వింది.

అంత దుఃఖంలోకూడా సుగుణకు నవ్వు త్రోసుకొని వచ్చింది.

జోరున వర్షం కురిసిన తర్వాత మబ్బుల వెనుక దాక్కున్న చంద్రుడు మేఘాల ఒత్తిడి తప్పించుకొని బయటపడి ప్రకాశించినట్లుంది సుగుణ నవ్వు.

8

కాలం గడిచేకొద్దీ, దేశంలో ఎన్నో మార్పులు జరిగాయి. కానీ రాఘవయ్యగారి దారిద్ర్యం లో మాత్రం ఏ మార్పూ రాలేదు.

ఒకనాడు రాఘవయ్య ఆందోళనతో గబగబా యింట్లోకి వచ్చి, ఏదో గాఢంగా ఆలోచిస్తూ కూచున్నాడు.

"ఏమిటండీ?" అని భార్య ఆసక్తితో అడిగింది.

"మన చంద్రం, ఎక్కడున్నాడో!... కమ్యూనిస్టుల్ని కాల్చిపారేస్తున్నారని చాలమంది అంటున్నారు. తెలంగాణాలో, కృష్ణా జిల్లాలో, దినానికి ఇద్దరో ముగ్గురో ఎగిరిపోతున్నారు" అని కృంగిపోతూ అన్నాడు రాఘవయ్య.

"అయితే మీ దెక్కడున్నదీ ఎవ్వరూ అననే లేదుకదూ" అని శేషమ్మ ఆవేదనతో అడిగింది.

"ఎవరికి తెలుస్తుంది? అసలు తెలిసినా చెప్పరు."

"అయితే కాల్చెయ్యడం ఎందుయ్యా?" అని శేషమ్మ,అమాయకమైన ఆందోళనతో అడిగింది.

"ఆ, ఏముంది? అసలు గవర్నమెంటుతోనే కమ్యూనిస్టు పార్టీవాళ్ళు జగడం పెట్టుకొని పోరాడుతున్నారు. ఇక కాల్చెయ్యక ఎలా ఊరుకుంటారు?" అన్నాడు రాఘవయ్య.

సుగుణ చాటుకుపోయి, కళ్ళనీళ్ళు తుడుచుకొంది. శేషమ్మ, జలజల కారుతున్న కన్నీరు ఆపడానికి శక్తిలేక గిజగిజలాడుతూ విలపించింది.

ఒకరితో ఒకరు ఎందుకు పోరాడుకొంటారో, ఈ రాజకీయాలేమిటో, ఆ అమాయకురాలైన ఆడవాళ్లకు తెలీదు. దుఃఖం వస్తే కన్నీరు కార్చటం, సంతోషం కలిగితే చిరునవ్వులు నవ్వటం మాత్రమే వాళ్లకు తెలుసు.


దినమొక యుగంగా అష్టకష్టాలతో కాలం వెళ్ళబుచ్చేవాళ్ళకి, ఇక రాబోయే రోజులు, ఎంత భయంకరంగా ఉంటాయోనని తీవ్రమైన ఆందోళన, నిరాశ కలుగుతూ ఉంటాయి.

రాఘవయ్యగారి కుటుంబం, అటువంటి నిరాశాసముద్రంలో మునిగిపోయింది.

సుగుణ ముఖంలో కాంతి క్రమంగా క్షీణించిపోయింది. వెంట్రుకలన్నీ ఊడిపోయి, పిచ్చిదానిలాగా తయారయింది.

బహిష్టు ఆగినదా?

ఎంతకాలంనుంచి ఏ కారణంవల్ల నిలిచిపోయిన బహిష్టు నైనను దేవీపిల్సు తిరిగి అపాయంలేకుండ క్రమపరచును. ఇండియా గవర్నమెంటు (సి డి ఎల్/188) సెంట్రల్ డ్రగ్సు లేబొరేటరీ క్రింద రిజిష్టరుచేయబడినది. ఇది గ్యారంటీ ఔషధము. అనేక యోగ్యతా పత్రములు కలవు. నకిలీ మందుల పాలి పోనీవద్దు. సాధారణ కేసులకు ఖరీదు రు. 8-8-0. పెలుగా నిలిచిపోయిన కేసులకు రు. 10-8-0. వి. పి. పి. ప్రత్యేకం.



సంతాన నిగ్రహం



స్పెక్ పిల్సు రిజిష్టర్డు నెం. 266. గ్యారంటీ ఔషధము. 12 రోజులు సేవించిన 6 సంవత్సరాల వరకు శాశ్వతంగా గర్భము కలుగదు. మామూలుగా బహిష్టుకు భంగం కలిగించదు. ఇతర నకిలీ మందుల పాలి పోనీవద్దు. అనేక యోగ్యతాపత్రములు కలవు. ఖరీదు రు. 12/-లు. వి.పి.ఖ. వేరు.

SEENU & Co., P. B. No. 1638 (   ) Madras-1.

బ్రాంచిలు: సింగపూరు, కౌలాలంపూర్. ఏజంట్లు: సిలోన్, బెంగుళూరు.

ప్రాతినిధ్యంలేని తావులలో ఏజంట్లు కావలెను.

సవరణ

గత వారం సంచికలో "ప్రమాదవశాత్తు మరణించింది" అనే కథ వ్రాసిన వారు కొంతి రామమూర్తి అని గాక కొంతి కృష్ణమూర్తి అని పాఠకులు గ్రహించవలెనని కోరుచున్నాము. సం॥

వయసెక్కువయే కొద్దీ, యవ్వనపు లావణ్యం తగ్గిపోయింది.

ఒకనాడు సుగుణ సుధాకరుడితో ఏదో మాట్లాడుతూ కూచొని ఉంది.

"గంగమ్మలాగా కూచోకపోతే నీళ్ళు పోసుకొని జడవేసుకోరాదూ? అవికూడా ఒకరు చెప్పాల్నా?" అని శేషమ్మ, మట మటలాడుతూ చెప్పింది.

సుగుణ ఆశ్చర్యంతో తల్లివైపు దీనంగా ఒకసారి చూచి, లేచి, స్నానంచేసి, జడ వేసుకొని ఒకమూల కూచుంది.

అమ్మా, నాన్నా, ఏదో మాట్లాడు కుంటున్నారు.

"ఇంత నిర్లక్ష్యంగా ఉంటే ఎలాగండీ, పెద్దమనిషయిన పిల్లను ఎన్నాళ్ళు ఇంట్లో పెట్టుకుందామని మీ ఉద్దేశం? దాని ఈడువాళ్లు బిడ్డలతల్లులవుతున్నారు."

"నేనేం చేసేది చెప్పు? కనపడ్డ వాళ్లందర్నీ విసుగులేకుండా అడుగుతూనే ఉన్నాను. ఆఖరికి మన బతుకు ఎగతాళిగా మారిపోయింది"

"ఒకరేదో అన్నారని మనం ఊరుకుంటే ఎలా చెప్పండి? మన తంటాలు మనం పడాల్నా పనిలేదా? ఎవడికో ఒకడికి ముడిపెట్టేస్తే సగం దిగులు తీరిపోతుందను కుంటే ఆరోజు వచ్చేట్టు లేదు"

"మొన్న బృందావనంలో వెంకటసుబ్బయ్యగారి కుమారుణ్ణి చూచి వచ్చాను. కుంటిపిల్ల అయినాసరే, చేసుకుంటానన్నాడు. షుమారు ముప్ఫయివేళ్ళుంటయి"

"అయితే అయింది, పిల్లను చూచిపొమ్మని చెప్పకూడదూ?" అన్నది అమ్మ.

సంభాషణవింటున్న సుగుణ, ఆ క్షణంలోనే, వెంకటసుబ్బయ్యగారికీ, 'ఆయన కుమారుడికీ, పదివేల నమస్కారాలు పెట్టింది. రంగనాయకస్వామికి లక్షప్రణామాలు అర్పించింది.

మళ్ళీ నాన్న ఏదో అంటున్నాడు.

"వాడికి ఎక్కడలేని రోగాలు. వతి ముండలముండాకోరట" అన్నాడు.

"లేనిపోనివి ఎవరు చెప్పారయ్యా నీకు?" అని శేషమ్మ కస్సుమని అడిగింది.

"ఎవరో చెప్పాల్నా? మనిషిని చూస్తే తెలీదా? అయ్యగారిసంగతి తెలిసే ఎవ్వరూ పిల్లనివ్వలేదట" అన్నాడు నాన్న.

"ఏమైనాగానీ రేపు పిలుచుకరాండి చూస్తాం. ఈ పెడద వదిలించుకుంటే నేగానీ, నాకు నిద్రపట్టేట్టు లేదు" అని మూర్ఖంగా అన్నది తల్లి.

"నాన్నా, నన్ను వాడికిచ్చేబదులు, గొంతు కోసెయ్యండినాన్నా" అని నాన్న కాళ్లు పట్టుకొని ఏడవాలి అనుకొంది సుగుణ; కానీ ధైర్యంచాలక, లోలోపలే ఏడ్చి కన్నీరు తుడుచుకొంది.

9

తనకింక పెళ్లికాదని సుగుణ నిర్ధారణ చేసుకుంది. కానీ ఎంత స్థిమితంగా ఉండాలనుకున్నా, మనసులో ఏదో సంచలనం కలుగుతున్నది.

గాఢాంధకారంలో కొన్ని మైళ్ళ దూరాన సన్నగా చిన్నవెలుగు కనిపిస్తే ఎంత ఆనందం కలుగుతుందో, చంద్రం మామయ్య జ్ఞాపకానికి వస్తే సుగుణకు అంత ఆనందం కలిగేది.

మూర్ఖుడు! పశువు! నిజంగా మనిషే అయితే, దేశాన్ని ఉద్ధరించాలని ఊళ్లమీద తిరుగుతాడా? తన మంచికోరేవాళ్లందర్నీ వదిలి, ఎక్కడికో పారిపోతాడా? నిజంగా చంద్రంమామయ్య హృదయం కలవాడే అయితే, ఇక్కడొక దిక్కులేని పిల్ల, తనకోసం రాత్రింబవళ్ళు కుమిలిపోతూ ఉందని, తెలుసుకోకుండా ఉంటాడా?

ఒట్టి, పిచ్చిగానీ; కమ్యూనిస్టుపార్టీలో చేరి పదిమందిలో తిరిగేవాడు, కుంటిదాన్ని పెళ్ళిచేసుకోడానికి ఆయనమాత్రం ఎలా ఒప్పుకుంటాడు? ఈసారి యెప్పుడైనా వస్తే తెగించి, అడిగెయ్యాలి "మామయ్యా నేనంటే, ఇష్టంలేదా నీకు? నన్ను పెళ్లిచేసుకొని, మా అమ్మకూ, నాన్నకూ, కష్టాలు తప్పించు మామయ్యా" అని కాళ్ళు రెండూ పట్టుకొని అడిగితే, కాదంటాడా? అంతగా అయితే, "మామయ్యా నీతో కూడా వస్తాను. నువ్వెక్కడుండమంటే అక్కడుంటాను." అని వేడుకొంటే, మామయ్య ఎందుకు కాదంటాడు? అనదు.

మా చంద్రం మామయ్య అంత రాతిగుండెవాడు కాదు. మామయ్య పెద్దవాడైతే మాత్రం ఏం? ఎంతో బాగుంటాడు. అంతకంటె మంచి మనసున్నవాడు ఇంకొకడు దొరుకుతాడా?...ఏమో! ఎవరి మనసుల్లో ఎంతెంత ఉందో ఇంకొకరికి ఎలా తెలుస్తుంది? మామయ్యకు ఇంకెవరయినా ఆడవాళ్లున్నారేమో! అంతగా కావాలనుకుంటే, మగవాడికి ఆడవాళ్లే దొరక్కుండా పోతారా? లేకపోతే ఇంతకాలం పెళ్లిచేసుకోకుండా మగవాడు ఉండగలడా?

ఛీ. ఛీ. చంద్రం మామయ్య అలాంటి వాడు కానే కాదు. అయితే, మామయ్యకి నామీద యిష్టం లేకుంటే, ఒకసారి కాఫీ ఇచ్చేటప్పుడు ఏదో అదోక విధంగా చూచేడే? ఏదో కోరిక లేకుంటే అలా ఆశగా చూస్తాడా? ఇంతకూ, మామయ్యకు కాళ్ళేకాలేమో? లేకుంటే, ఇన్నాళ్ళు రాకుండా ఉంటాడా?"

సుగుణ భుజంమైన తటాలున ఎవరో చెయ్యి వేశారు.

"ఎవరు?" అని ఉలిక్కిపడి లేచింది సుగుణ.

"అక్కయ్యా, ఏమిటి, కలవరిస్తున్నావ్?" అన్నాడు సుధాకర్.

"కలవరించానా? లేదే!" అన్నది

(49-వ పేజీ చూడండి)

డాన్‌క్విక్ సెట్
వెల రెండురూపాయలు
పోస్టుఖర్చులు ప్రత్యేకం
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు-1.

ఒక గంటలో యావ్వనము
కామస్తంభన
ధాతుపుష్టి, సంసారసుఖము నిచ్చుటలో సాటిలేనిది విరాశచెందిన వృద్ధులయందు శక్తి ఉత్సాహము నిచ్చును. రు. 2-8-0.
మదనమంజరి ఫార్మసీ
184, చైనాబజారు రోడ్డు, మద్రాసు-1.
బెజవాడ-శ్రీనివాస మెడికల్ స్టోర్సు-పార్కురోడ్
రాజమండ్రి-ఈశ్వరదాస్ & కో. మెయిన్ రోడ్
వెల్లూరు:- ఆర్యన్ ఫార్మసీ-ట్రంకురోడ్.
ఇతర కేంద్రాలలో ఏజెంట్లుకావాలి

మొగలి పొట్లము
15 రేకుల పొట్లము—15 కోర్కెల సంపుటి
మంజుళ పరిమళముసునిసిత హాస్యము.
రచయిత్రి:
కె. లక్ష్మీరఘురామ్.
వెల: రూ. 1-0-0
దొరకు స్థలము:—
55, Harrington Road,
Chetput : : Madras.
లేక హిగిన్ బాదమ్స్ పుస్తక దుకాణములలో

సుడిగుండాలు

జి. వి. జి. కృష్ణ

నిజానికి నాన్న బ్రతికివుంటే అమ్మకి ఈ వయస్సులో ఇన్నికష్టాలుండేవా? పొలం పనులూ, ఇంటిపనులూ సర్వం ఆవిడ ఒకత్తే చూసుకోవాలి. తమ్ముడికి పదహారేళ్లొచ్చినై. కాని ఏం ప్రయోజనం? వాడికి ఏడో యేటనించి శరీరం ఎదగ నారంభించి మెదడు పెరగటం తగ్గిపోయింది. వీధిబడిలో ఐదవ తరగతివరకూ ఎంత చదివాడో అంతే! ముప్పొద్దులా తిని కూర్చొని తోటి నేస్తాలతో గాలిపటాలు ఎగరేయటమో, గోలీకాయలూ బొంగరాలూ ఆడటమో తప్పితే తల్లికి ఏపనిలోనూ సహాయం చెయ్యడు! భర్త ఆఫీసుకెళ్ళాక నాలుగు గోడలమధ్య కూర్చొని ఈవిధంగా పుట్టింటివిగూర్చి తలపోస్తూ దుఃఖించేది సుశీల.

భార్యకు పుట్టింటిమీద మమత ఇంకా తీరలేదన్న విషయం శ్రీహరికి తెలియకపోలేదు. అంచేత ఆఫీసు వదలగానే తిన్నగా ఇంటికి చేరుకునేవాడు. ఇంట్లో వున్నంతసేపూ భార్యకు ఇంటిపనులలో సాయపడ్తూనో, తమాషాగా కబుర్లు చెప్తూనో, భార్య మమతను మరిపింప చూసేవాడు. అప్పుడప్పుడూ బీచ్ కీ, సినిమాలకూ, షాపింగుకని చైనాబజార్ కూ - ఇక్కడికీ అక్కడికీ సుశీలను తీసుకువెళ్లేవాడు. తను ఇంట్లో లేనప్పుడు భార్యకు పొద్దు గడవదేమోనని, పత్రికలూ నవలలూ ఎన్నో తెచ్చి ఇంట్లో పడేసేవాడు.

* * *

రాత్రి పదిగంటలు దాటింది. మేజాముందు కూర్చొని ఏదో రాస్తున్నాడు శ్రీహరి. సుశీల లేచివచ్చి అతని ఉంగరాలజుట్టు సవరిస్తూ "మా అమ్మని చూడాలని వుందండీ" అంది దీనంగా.

"ఓ దానికేం?" ముందు పరధ్యానంగా అనేసి, తర్వాత తెప్పరిల్లాక "ఇంకో రెండుమూడు మాసాలవరకూ సెలవు దొరకదు సుశీలా!" అన్నాడు శ్రీహరి.

"మనం అక్కడికి వెళ్లలేకపోతే...పోనీ వాళ్ళిక్కడికి ఎందుకు రాకూడదండీ?"

"ఔనూ—ఎందుకు రాకూడదూ?"

"అయితే-ఉత్తరం రాస్తాను ఇప్పుడే... పేనా ఇవ్వండి."

"అలమారులో ఇంకో పెన్ వుండాలి చూడూ" అంటూ సిగరెట్ వెలిగించి రాతలో మునిగిపోయాడు శ్రీహరి.

* * *

ఆ రాత్రే కూర్చొని పెద్ద ఉత్తరం తయారుచేసింది సుశీల. శ్రీహరి ఉత్తరాన్ని పోస్ట్ చేసిన రెండు రోజులకల్లా తిరుగుటపాలో మల్లే బండి దిగారు, అత్తగారు రామమ్మ - బావమరిది నారాయణా.

తల్లినీ తమ్ముడ్నీ చూడగానే సుశీల పొందిన ఆనందం ఇంతా అంతా కాదు. ఇక నారాయణ సంగతి చెప్పనక్కర్లేదు. ఆ తారురోడ్లూ, ఎలక్ట్రిక్ దీపాలూ చూచేసరికి దాదాపు పిచ్చెక్కినంత పనైంది వాడికి. పట్టపగలే ఇంట్లో దీపాలు ఊరికే వెలిగించి ఆర్పేస్తూండేవాడు.

రెండు మూడు రోజుల తర్వాత ఓనాటి మధ్యాహ్నం నారాయణ రేడియో స్విచ్ వేసి తెగ తిప్పుతూంటే "ఒరేయ్! దాన్నలా తిప్పొద్దు...చెడిపోతుంది; మీ బావ ప్రాణాలంతా దానిమీదే వున్నాయ్" అంది సుశీల. రామమ్మ బుగ్గలు నొక్కుకుంటూ "అవ్వ...వాడలా దానిమీద చేతులుంచితేనే చెడిపోతుందేటే!... పోనీలేరా నారాయణా—మన కెందుకులే వాళ్ళ వస్తువు, అరిగిపోతుంది పాపం" అంటూ రుసరుసలాడింది.

"అబ్బ! అంతమాత్రానికే కోపమైతే ఎలాగ" తల్లి కళ్ళల్లోకి అదోలాగున చూస్తూ అంది సుశీల.

"లేకపోతే మరేమిటే! ... మొగుడంటే కాస్త భయం భక్తీ వుంటే వుండాల్సిందే కాని, మరీ అతన్ని భూతంలా దెయ్యంలా చూసి భయపడేదానివి నువ్వెందుకు పనికొస్తావే; మా కాలంలో మేమూ కాపురం చేశాం కానీ - ఐనా ఇలా కాదమ్మా!"

"నువ్వు చెప్పటం ఏమిటో నాకు బోధపడటం లేదమ్మా"

"ఎందుకు బోధపడ్తుందీ...ఐనా నీలాటి ఆడదాన్ని నేనెక్కడా చూళ్లేదే! నిన్న త్వరగా వంటచేసి పెట్టలేదని అతను కేకలేస్తూంటే గజగజా వొణికిపోయావ్! ఇంత పిరికిదానివి నాకడుపున ఎలా పుట్టావే?"

"అవును మరి ... వారికి ఆఫీసుకి వేళయింది - అందుకని కేకలేశారూ..."

"పోనీ ఆ సంగతి అలా వుంచు...నిన్న రాత్రి ఎన్ని గంటలకొచ్చాడు ఇంటికి? పది దాటిందా? అతనొచ్చేవరకూ తిండి తినకుండా కాచుకూర్చుని అవస్థపడ్డావే గాని, అతనింటికి రాగానే ఎందుకంత ఆలస్యం అయిందని అడిగావా?"

"వారికి బయట ఏమైనా పనులుండొచ్చు."

"ఆహా...పనులు! ఏం పనులే—నీకూ నాకూ తెలియని మహా పనులు! ఉద్యోగాలు చేసేవాళ్లందరూ ఇలాగే ఆలస్యంగా ఇంటికి చేరుకుంటున్నారా ఏమిటే? పోనీ, ఇంతకీ నీ భర్త కొచ్చే జీతం ఏమిటో నీకేమైనా తెలుసా? అతనన్నా ఎన్నడైనా చెప్పాడా నీతో?"

"ఇంటికి కావాల్సిన బజారు సామానులంతా తెచ్చి పడేస్తారు, అలాటప్పుడు వారి జీతమెంతయితే నాకేం? వారు మాత్రం నాతో చెప్పాల్సిన అవసరం ఏముందీ?"

"ఎందుకు చెప్తాడులేవే—నాకంతా తెలుసు; ఇది పల్లెటూరి పశువుకదా—దీనికెందుకు చెప్పాలీ అని అతని ఉద్దేశం..." అంటూ కాస్సేపాగి గద్గద స్వరంతో "ఆ మహారాజు ఏ స్వర్గాన వున్నాడో కానీ - అమ్మాయ్! ముందు నాతో ఓమాట చెప్పనిదే ఏ పనీ చేసేవారు కాదు మీ నాన్న" అంది.

"అదంతా ఎందుకే ఇప్పుడూ...ఆ బుద్ధి వారికే తోచి వారే స్వయంగా చెప్తే తెలుసుకోవాల్సిందే కానీ, నేనెలా నిలదీసి అడగనే...?"

"ఇలాటి స్వల్ప విషయాలే ఎరగని దానివి ఎలా సంసారం చేస్తున్నావే! ఇవి నువ్వు తెలుసుకోవలసినవే కాని ఒకరు చెప్పేవా? నీ మొగుడిమీద నీకు కాకపోతే మరెవరికి శ్రద్ధ వుంటుందే?......అతను రోజుకు ఎన్ని పెట్టెల సిగరెట్లు తగలేస్తున్నాడో చూశావా? అతనిమీద నీకు శ్రద్ధ లేదు, నీమీద అతనికీ శ్రద్ధ లేదు - ఇద్దరికీ సంసారంమీద బొత్తిగా శ్రద్ధలేదు. అతనూ కుర్రవాడూ - నువ్వూ కుర్రదానివీ. అతనికి బుద్ధి చెప్పే పెద్దలెవరూ లేరు, అతని ఇష్టం వచ్చినట్లు రాత్రిళ్లు ఏ—కొంపల్లోనో గడిపి, డబ్బంతా నాశనం

చేసుకొని ఆలస్యంగా ఇంటికి వచ్చినా వస్తాడు. అతన్ని అడిగేవారెవరు?"

"ఛా... అలా అనకు ... అలాటివారు కాదమ్మా."

"నాకు తెలుసు నువ్విలా అంటావని. వినా నీకులేని శ్రద్ధ నాకెందుకులే. నన్ను ఊరు పొమ్మంటూంది, అడవి రమ్మంటూంది. నీ మంచికే చెప్తున్నా, ముందు ముందు పిల్లా జెల్లా గలిగితే వాళ్లకు పెళ్లిళ్ళూ అవీ జరగాలా. వాటికి నీమొగుడు ఏ మాత్రం సొమ్ము వెనకేసుకొస్తున్నాడో చూసుకో... అంతే నేచెప్పగల్గింది... ఏమిటో పై సంపాదన కూడా వుంది - అని నువ్వనటమూ నే వినటమూ అంతే! మెడలో ఆ పుస్తె తప్ప మరేమీ లేదు. నువ్వు కాపురానికొచ్చి మూడునెలలు దాటింది కదా పోనీ ఒక్క పట్టుచీరయినా కొనిచ్చాడుటే ఆ పెద్దమనిషి?...ఏమిటో నా కడుపున పుట్టావు గనక నేనింతగా చెప్పాల్సొస్తూంది.—మీ నాన్నే బ్రతికివుంటేనా..." అంతే! తర్వాత మాట్లాడలేక పోయిందా ముసలామె. ఈమారు ఆవిడ కళ్ళల్లో నీళ్లు నిలిచాయ్. తల్లి కన్నీళ్ళు చూసేసరికి కూతురి హృదయం ద్రవించింది.

*　　　*　　　*


ఆవేళ రాత్రి...గడియారం పదకొండు గంటలు కొట్టింది. వీధి గుమ్మంవద్ద ఎంత సేపు ఎదురుమాస్తూ నిలుచొనుందో సుశీల, పెద్దగా నిట్టూరుస్తూ మళ్ళీ తలుపులుమూసి గొళ్లెంపెట్టి వచ్చి మంచంమీద పడుకుంది. సాయంత్రం టీనీళ్ళు తప్ప మరేమీ త్రాగలేదు. కడుపులో ఆకలి దహించుకుపోతోంది. ఆవలింతలు కూడా వస్తున్నయ్. ఉన్నట్లుండి వీధితలుపు కొట్టిన చప్పుడు వినపడింది. తలుపు తెరవగానే "అబ్బబ్బ.. ఎంతసేపని తలుపు తట్టాలి?" రుసరుసలాడ్తూనే ఇంట్లో అడుగెట్టాడు శ్రీహరి.

"ఆలస్యంగా రావటమూ - పైగా కోపం నామీద చూపించటమూ...బావుందండీ -" అంది సుశీల.

భార్య అదో కొత్తధోరణిలో మాట్లాడుతూంటే శ్రీహరి మెదడులో ఎన్నో ఆలోచనలు రాసాగినాయ్. ఆవిడ అలా అంటూంటే అతని ఒంటిమీద తేళ్ళూ, జెఱ్ఱులూ ప్రాకినట్లయింది. వంటింటి తలుపు చాటున నిలుచొనివింటూన్న రామమ్మకూ, నారాయణకూ ఆశ్చర్యం వేసింది-సుశీలకు ఎన్నడూ లేనంత తెలివి ఈవేళ ఎక్కణ్నించి ఊడిపడిందా అని.

షర్ట్ విప్పుతూ "క్లబ్‌లో స్నేహితులు ఎంతసేపటికీ వొదల్లేదు" అన్నాడు శ్రీహరి.

"గట్టిగా పట్టుకున్నారా?"



"పట్టుకోవటం కాదు, ఎంత మొత్తుకున్నా వాళ్లు వింటేగా?"

"స్నేహితులంటే - మొగ స్నేహితులేనా?"

"ఏమిటి నువ్వనేది?...ఏమిటో కొత్తగా మాట్లాడుతున్నా వివ్వాళ?"


"రోజురోజుకూ మీరు కొత్తగా మారిపోతూంటే నామాటలూ మీ చెవులకు కొత్తగానే వుంటాయ్. ఇంతకీ పిల్లి కళ్లు మూసుకొని పాలు తాగుతూంటే -"

"నోర్మూయ్!...పిచ్చిపిచ్చిగా వాగకు"

"ఒప్పుకొనిపోయేకొద్దీ మితిమీరిపోతున్నారు, అడిగే దిక్కెవరైనా వుంటేగా. ఇంట్లో భార్య వుందికదా, అది తిండి తినకుండా నాకోసం కాచుకొని పడివుంటుంది కదా అని మీ మనసులో ఏమాత్రమైనా వుంటే మీ రిలాచేస్తారా? మీకేం, స్నేహితులతో హోటల్‌కెళ్లి కడుపునిండా ఫలహారాలూ అవీ మెక్కుతారు, ఇక్కడ నేను ఆకలితో చచ్చిపోవాల్సిందే."

"నిన్నెవ్వరు భోంచేయొద్దన్నారూ? - నేరావటం ఆలస్యమైతే, భోంచేయకుండా నాకోసం కాచుక్కూర్చోవద్దని నీతో చెప్పాలా?

"మీకలాటిభార్యే దొరికివుంటే ..."


వెయింగ్ మెషీన్ మాట్లాడగలిగితే
అబ్బాయిగారూ కొంచెం తిండి ఎక్కువ తినండి....
అమ్మా కొంచెం దూరంగా నిలవబడండి....!

★ సుడిగుండాలు ★

అంటూ ఏదో చెప్పబోయి ఆగిపోయింది సుశీల.

"నీ ప్రతాపాలను సంతోషించాం కానీ, పన్నెండు గంటలు కావస్తోంది. కాళ్లు కడుక్కోటానికి నీళ్ళిచ్చి, పిండం పడేయ్."

"హుం" అని ధర్తవంక, తీక్షణంగా చూస్తూ అక్కణ్ణించి వెళ్లిపోయింది సుశీల.

*   *   *

మర్నాడు ఆదివారం. ఆఫీసు లేనందు చేత ఇంటివద్ద డెస్కు ముందు కూర్చొని ఏదో రాస్తున్నాడు శ్రీహరి. సుశీల వచ్చి కాఫీ గ్లాసును మేజామీద వుంచటంతో అతని రాతకు బ్రేక్ పడింది. గ్లాసును పెదవులదగ్గర వుంచుకుని భార్యకేసి ఓమారు చూశాడు శ్రీహరి. తెల్లచీర కట్టుకొని, కొప్పునిండా అర్ధచంద్రాకారంగా విరజాజిపూలు పెట్టుకుని వొయ్యారంగా నిలుచొనున్న సుశీల అప్పుడతని కళ్ళకు ఓ అప్సరసలా కనపడ్తూంది. కాఫీని కొంత సేవించి "కోపమా" అన్నాడు లాలనగా.

మొహాన్ని అవైపుకు తిప్పుకుంటూ "ఎవరికి కోపం" అంది సుశీల కంటి రెప్పలను వొయ్యారంగా రెపరెపలాడిస్తూ. "ఐతే ఏదీ ఒక్క నవ్వు" అంటూ ఖాళీచేసిన కాఫీగ్లాసును ఆవిడ చేతికి అందిస్తూ, ఆవిడను దగ్గరికి తీసుకొని అన్నాడు. సుశీల పెదవులు బిగబట్టింది. "అదో—నవ్వొచ్చింది...నవ్వొచ్చింది." సుశీల పుటుక్కున నవ్వేసింది, ఆవిడ బుగ్గలు సొట్టలు పడ్డాయ్. ఆ సొట్టలు చూడటంతోటే కోపాలు మూర్ఛపడిపోదామా అనిపించింది శ్రీహరికి.

"చూడు సుశీలా!...ఆఫీసులో అలసి సొలసి అర్ధాయుస్సులో ఇంటికి చేరుకునే సమయాన, చిరునవ్వుతో స్వాగతవచనాలు పల్కాల్సింది పోయి, ఇంటికి వచ్చీ రాకముందే లేనిపోని అనుమానాలు పడి ఈ రాద్ధాంతాలంతా ఎందుకు చెప్పు? ..ఎల్లకాలమూ ఇలా వుంటే మన బ్రతుకు బజారులో పడదూ? మీ అమ్మా తమ్ముళ్ల ముందు మనమిలా ప్రతాపాలు ప్రదర్శిస్తూ కీచులాడుకుంటే ఎలా చెప్పు. మనల్ని చూసి వాళ్లేమనుకుంటారు?"

"మావాళ్లు అలా ఏమీ అనుకోరు."

"ఏమీ అనుకోరనేనా నిన్నరాత్రి అన్ని గొడవలు చేసింది?"

సుశీల జవాబు చెప్పటానికి నోరు తెరిచింది కాని, మళ్ళీ ఏమనుకుందో నోరు మూసుకుంది.

"జరిగిందేదో జరిగిపోయింది కానీ, ఇకనైనా బుద్ధిగావుండు...ఏం?" అన్నాడు శ్రీహరి.

శిరఃకంపనం చేసింది సుశీల. తర్వాత ఆ ప్రస్తావన మరిపించేందుకని "ఈ రోజుతో ఈ రేడియో స్క్రిప్టు పూర్తయిపోతుంది. అన్నాడు శ్రీహరి.

"అన్నట్లు ఎప్పుడండీ మీ ప్రసంగం?.. మీరు రేడియోలో మాట్లాడటం వినాలని నారాయణకు ఎంతో ఆశగా వుందట."

"వచ్చేదీ నెల పదిహేనవ తే!"

"అంటే - ఇంకా దాదాపు ఇరవైరోజులున్నాయన్నమాట...అంతవరకూ వుంటాడుగా, వింటాడు లెండి" అని సుశీల అంటే ఆవిడకేసి ఆశ్చర్యంగా చూశాడు శ్రీహరి. "అంతవరకూ ఇక్కడే వుంటారా సుశీలా! ఊరిలో పొలం పనులూ అవీ ఇవీ..."

"రైతులున్నారుగా, వాళ్లు చూసుకుంటారు. ఐనా మా అమ్మమాత్రం అక్కడుండి చేయగల్గిందేమిటి లెండి...ఎల్లకాలం వాళ్ళు మన ఇంట్లోనే వుంటారా—ఏదో వచ్చారు గనక కొద్దిరోజులుండి వెళ్ళిపోతారు లెండి"

"ఆఁహాఁ...అదికాదు...పైరు నూర్పిడికి వచ్చే సమయమాయె—అందుకని అడిగానులే."

"వాళ్ళకు మాత్రం తెలీదటండీ - మనమిక్కడ పడేకష్టాలు? కానీ వాళ్ళను మళ్లీ ఎప్పుడు చూస్తానో ఏమో..అందుకని నేనే వుండమన్నాను. వాళ్లు వెళ్లిపోతే నాకి ఒంటరిపాటు తప్పదుకదా" అని నిట్టూర్చి "అన్నం ఏమైందో చూసివస్తాను" అంటూ అక్కణ్ణించి వెళ్లిపోయింది సుశీల.

*   *   *

కొన్నాళ్లుగడిచాక ఓరోజు రాత్రి సుశీల అంది "మన ఇద్దరికీ ఇంత ఇల్లు ఎందుకండీ! వృథాగా ముప్పైయైదురూపాయల అద్దె."

"ఇంతకన్నా చిన్న ఇల్లు ఎక్కడైనా దొరికితే దొరకవచ్చుగాని, ఇన్ని సౌకర్యాలుంటాయా?"

"ఆఁహాఁ...అదికాదండీ నే ననేది!... ఈ పక్కగదిన్నీ, ఆ వెనుకగదినీ..."

"ఎవరికైనా బాడిగకు ఇస్తే మంచిదంటావ్! అంతేనా? బావుంది నీఆలోచన"

"ఎవరికో ఇవ్వక్కర్లేదులెండి - మాఅమ్మే ఉంటానంటూంది."

శ్రీహరి క్షణకాలం అవాక్కయిపోయాడు. కనుబొమలు చిట్లించి సుశీల కళ్ళల్లోకిచూస్తూ "మీ అమ్మ పల్లెకు వెళ్లదూ?" అని ప్రశ్నించాడు.

"వెళ్లినా ఆమె అక్కడ చేసేది ఏమిటి లెండి...నారాయణుణ్ని ఇక్కడే ఏదైనా బడిలో చేర్పించి చదివించాలని ఆశపడ్తూంది అమ్మ. ఏదో వాడు హైస్కూల్ చదువు

ప్రమాద రక్షణకు
ప్రశస్తమైనది
భీమా

ఎప్పుడే ప్రమాదం వచ్చేదీ, ఏ క్షణం ఎలా ఉండేదీ తెలియని ఈదినాల్లో
అగ్ని * మోటార్‌కార్ * కార్మిక నష్టపరిహారం
నౌక * ఫయడిలిటీ గ్యారంటీ * మొదలైన భీమాలకు
——మాతో సంప్రదించండి:——

యునైటెడ్ ఇండియా ఫైర్ అండ్
జనరల్ ఇన్సురెన్సు కంపెనీ లిమిటెడ్,
"యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు"
ఎస్ప్లనేడ్ - మద్రాసు.
Telephone: 4241.   Telegrams: "UNIGEN"
బ్రాంచీలు:
బొంబాయి - కలకత్తా - కొలంబో - సింగపూరు - విజయవాడ -
ఢిల్లీ - పాట్నా - లక్నో - బెంగుళూరు - కోయంబత్తూరు.

★ సుడిగుండాలు ★

వరకైనా పూర్తిచేసి, ఎక్కడైనా ఉద్యోగం సంపాదించుకుంటే, వాడికి పెళ్ళి పేటాకులూ చేసి వాడింట్లోనే 'కృష్ణా రామా' అంటూ పడివుంటుంది. ఆమె ఇంక బ్రతికి వన్నాళ్లు బ్రతకదుకదా; మనం ఆమెకు చేయగల్గిన సాయం ఇంతకన్నా మరేం వుంటుందండీ? అదీగాక అమ్మ నాకు తోడుగా వుంటుంది. మాతమ్ముడు మార్కెట్టుకూ, బజారుకూ వెళ్లి సామానులు తేవటమో, లేక - ఇలాగే చిన్న చిన్న పనులు చెప్తే హనుమంతుడిలాగ చేసి పెట్తాడు. వాడికీ చదువులో ఏమైనా తెలియకపోతే మిమ్మల్నడిగి తెలుసుకొంటాడు... ఏమంటారండీ" ప్రశ్నించింది సుశీల.


ఈ యోచన బాగా సెపున్నట్లు తోచింది శ్రీహరికి.

*   *   *

ఇదివరకూ శీళ్ళ ఇంటికి ఎదురింట్లో కాపురం వుండిన అరవ్వాళ్లు ఖాళీచేసి పోగా, ప్రక్కవీధిలో కాపురం వుంటూండిన ఒక పురోహితుని సంసారం వచ్చి ఆ ఇంట్లో దిగింది. వాళ్ళు తెలుగువాళ్లే.

ప్రతిరోజూ మధ్యాహ్నంపూట భోంచేశాక రామమ్మ ఎదురింటికి వెళ్లి కూర్చునేది. తన అల్లుడిగురించి ఎవరైనా చెడ్డగా చెప్తేచాలు, వాళ్ళను తన అప్తులకన్నా హెచ్చుగా చూసుకునేది రామమ్మ. అవధాన్లుగారు ఈ విషయం ఇట్టే గ్రహించారు. అంచేత రామమ్మ ఆదరాభిమానాలను చూరగొనటానికి ఆయనకు ఎంతో కాలం పట్టలేదు. ఏ కాఫీపొడో, మంచి నూనో ఇంట్లో లేకపోతే గరిట చేతబట్టి నేరుగా రామమ్మ ఇంటికి భార్యను బయలు దేరనుసేవాడు అవధాన్లు. ఆమె లేదన కుండా ఇచ్చి పంపుతూండేది.

అవధాన్లుగారికి ఏకైక పుత్రుడు సూరి. స్కూల్ ఫైనల్ పరీక్షకు మూడోమారు కూర్చోబోతున్నాడు. దాదాపు ఇద్దరూ ఒకే వయస్సుగలవారవటంచేత నారాయణకూ సూరికీ కొద్దికాలానికే గాఢమైన స్నేహం ఏర్పడింది. సూరితో స్నేహమైన వారం రోజులకే నారాయణ మద్రాసంతా చూడగల్గాడు. ఎన్నో కొత్త విషయాలు తెలుసుకున్నాడు. నాయరాణుడు ఉత్త



అమాయకుడన్న విషయం మొదటి రోజునే గ్రహించాడు సూరి. ఎప్పుడైనా "ఒరేయ్! ఓ రూపాయి వుంటే పట్టుకు రారా— మంచి ఇంగ్లీషు పిక్చర్ వచ్చిందిట" అని సూరి చెప్తే చాలు, నారాయణుడు నేరుగా ఇంటికి వెళ్లి తల్లితో నానాపోరు చేసి డబ్బు తీసుకు వచ్చేవాడు. ఇంటినించి సునాయాసంగా డబ్బు తెచ్చే రెండు పద్ధతులను ఇటీవల సూరి నారాయణకు నేర్పించాడు: తల్లి ఏ ఇంగువ డబ్బాలోనో, దేవుడిపటం ముందో వుంచిన డబ్బు కాజేయడం— లేదా బజారుకు వెళ్ళి ఏ సామానైనా తెమ్మని వాళ్లక్కయ్య డబ్బిచ్చి పంపిస్తే, అందులో కమీషన్ కొట్టటం!

* * *

తల్లిదండ్రులు చనిపోయాక శ్రీహరిని చదివించి పెళ్లిచేసింది అతని మేనమామ నీలకంఠంగారు. పెళ్లయినతర్వాత కొంత కాలంనించీ - అంటే దాదాపు ఒక ఏడాదిగా వీళ్లిద్దరిమధ్యా ఉత్తరప్రత్యుత్తరాలు జరగటంలేదు. ఉన్నట్లుండి ఒకనాడు ఆయనవద్దనించి ఒక ఉత్తరం వచ్చేసరికి ఆశ్చర్యంతో ఉక్కిరిబిక్కిరై పోయాడు శ్రీహరి. వేసవిసెలవులు గనక తన కొడుకును మద్రాసు పంపిస్తున్నాననీ, వీలునుబట్టి కొడుక్కు మద్రాసంతా చూపించి ఓవారం పదిరోజులుంచుకొని పంపించవలసిందని కోరుతూ రాశాడాయన. మేనమామ తనకు చేసినమేలుకు ఆయన ఋణం తీర్చుకునేందుకు సమయం వచ్చిందికదా అని ఉవ్విళ్ళూరుతూ ఆ అబ్బాయివచ్చిన మర్నాడే, ఆఫీసులో మూడురోజులపాటు సెలవుతీసుకొని మద్రాసులో చూడదగిన ప్రదేశాలన్నీ చూపించాడు. ఆ అబ్బాయికోసం తనభర్త అనవసరంగా ఎంతో డబ్బు ఖర్చు పెడుతున్నట్లుగా భావించింది సుశీల. ఎవ్వరూ లేనిసమయాన భర్తముందు నెత్తీ నోరూ కొట్టుకొంది.

ఆ అబ్బాయి ఈ గొడవ ఎక్కడవిని, ఊరికెళ్ళాక వాళ్లనాన్నతో చెప్తాడోనని భయపడి శ్రీహరి, ఐదురోజులు కాకముందే, వాడిని ఊరికి పంపించేయాలనుకున్నాడు. ఆరోజే ఆ అబ్బాయిని బజారుకు తీసికెళ్ళి ఒక జత చొక్కాలూ, ఒక జత నిక్కర్లూ కుట్టించాడు. ఆ కొత్తబట్టలతో శ్రీహరి ఇంటికి రాగానే "బాగా వుందండీ - సంసార లక్షణం!...అవ్వ!... ఎవరో మేనమామ కొడుకని ఇంత డబ్బు తగలేసే వాళ్లని నే నెక్కడా చూడలేదు" అంది సుశీల, ముక్కు మీద వేలేసుకుని.

"నా ఇష్టం... నేను చెమటోడ్చి సంపాదించిన డబ్బు నా ఇష్టంవచ్చినట్లు నేనేమైనా చేసుకుంటా - మధ్యన నువ్వెవరు అడగటానికి."

"ఔను... లోకంలో మీ రొక్కరే సంపాదిస్తున్నారు...హుఁ... సంపాదన! నా మెడకు ఓ గొలుసు చేయించటానికి డబ్బులేవుకానీ, ఇలాటి అడ్డమైన ఖర్చులకు డబ్బు వుంటుంది."

"నేను పరాయివాళ్ళెవరికీ చేయటం లేదు...మా మేనమామ కొడుక్కి."

"మేనమామ!..మహా మేనమామ లెండి."

"ఛీ" అంటూ అక్కడ ఒక్కక్షణం నిలవలేకపోయాడు శ్రీహరి.

* * *

ఆఫీసులోనైనా, మరెక్కడైనా - తీరికగా ఏకాంతంగా కూర్చొనివున్న సమయాల్లో శ్రీహరికి ఒకటే ఆలోచన - రాను రానూ తన భార్య ప్రవర్తనల్లో ఇంత విపరీతమైన మార్పురావటానికి కారణమేమిటా అని. సుశీల తనకు అనుకూలమైన భార్య అని భావించేవాడు మొదట్లో. కానీ తన కలలన్నీ కల్లలయినాయ్. సుశీల చీటికి మాటికి తనలో లేనిపోని తప్పులెంచి కస్సుమనటం మొదలెట్టింది. ఈ మార్పుకు కారణం అత్తగారి ప్రేరేపణే నేమోనని ఇప్పుడిప్పుడే ఊహించి ఆవిడ నోకంట కనిపెడ్తున్నాడు శ్రీహరి. పైగా కొత్తల్లో తన భార్యకు పూర్తిస్వేచ్ఛ యిచ్చినందువల్లనే ఇప్పుడు తన నింత చులకనగా చూడటానికి కారణమని కూడా భావించి ఇకనైనా సుశీలను అదుపాజ్ఞల్లో వుంచుకోకపోతే లాభం లేదనుకున్నాడు.

తలనొప్పిగా వుందని ఆవేళ అర్ధరోజు సెలవు తీసుకొని మధ్యాహ్నం దాదాపు రెండు గంటలకు ఇంటికి చేరుకున్నాడు శ్రీహరి. గదిలో అడుగు పెట్టగానే మేజా మీద కొత్త పట్టు బట్టలు కనిపించాయ్. సుశీల ఫ్లాస్కు తీసుకురాగానే, అధికార స్వరంతో "ఈ బట్ట లెక్కడివి?" అంటూ ప్రశ్నించాడు.

"మా తమ్ముడివి"

"ఇక్కడి కెందుకు వచ్చాయ్?"

"చెప్తా గానీ - కాఫీ పుచ్చుకోండి" అని గ్లాసును భర్తకు అందిస్తూ "నారాయణుడు దర్జీవాడ్ని పిలుచుకురావటానికి వెళ్లాడు... మనం ఏ పండగకూ కొత్త బట్టలు పెట్టేవ్వలేదని వాడు నసుక్కుంటూంటే, మధ్యాహ్నం ఓ పది రూపాయలు వాడి మొహాన పారేశా, బజారు కెళ్లి ఇవి తెచ్చుకున్నాడు. వాడు ఎంత సంతోషపడ్డాడనుకున్నారు...కుంకాయ్—దారి పొడుగునా అందరికీ చెప్పుకుంటూ వచ్చాడుట - మనం బట్టలు కొనిచ్చామని" అంది భర్త కళ్లల్లోకి సంతోషంతో చూస్తూ.

కానీ శ్రీహరి గుడ్లెర్రచేసి "ఎక్కడిదే నీకా డబ్బు?" అని గర్జించాడు.

"మీరు నిన్న యింటి అద్దె ఇచ్చేసి వెళ్లారుగా - ఇల్లుగలావిడ వస్తే ఇవ్వమని... ఆమె మొన్ననే ఒంగోలుకు వెళ్లిందిట— కూతురికి ఒంట్లో బాగాలేదని జాబువస్తే.."

"అందుకని ఆ డబ్బుతో వస్త్రదానం చేశావన్నమాట...భేష్, బావుంది... బావుందే నీ సంసార లక్షణం - నన్నంటావు గానీ..."

"మీలాగ నేను అడ్డమైన ఖర్చులకూ, పేకాటలకూ తగలేయలేదుగా."

"నోర్ముయ్! ఇటుపైన నన్నేమైనా అంటే ఊరుకోను. పళ్లు రాలగొడ్తాను... తెలిసిందా - ఏమిటనుకుంటున్నావో మరి.



★ సుడిగుండాలు ★

కూ కొనమూడుకోడుక్కి బట్టలు పెట్టేసేమో అది దండుగ... ఇదిమాత్రం దండుగ కదూ?"

"నేనేం ముందూ వెనకా చూడకుండా దండగ చేయలేదు మీలాగ. మనం ఏ పండగకూ వాడికి బట్టలు కుట్టించివ్వలేదని వాడు అందరితోనూ చెప్పుకొని తిరుగుతూంటే, విని ఊరుకోలేక కొనిచ్చాను. వాడు బండ్రోతులా బజారుకెళ్ళి సామానులు తెచ్చివ్వటమూ - ఇంకా ఎన్ని పనులు చేయటం లేదండీ వాడు?"

"ఇలా నాకు తెలీకుండా ఇంకా వేటికి డబ్బు తగలేస్తున్నావ్?"

"ఇంకేం తగలేయలేదు. అంతగా అనుమానముంటే ఇహమీదట నావద్ద చిల్లిగవ్వయినా దాచిపెట్టకండి" అంటూ సుశీల అక్కడ్నుంచి లేచి వెళ్ళిపోయింది.

* * *

ఆవేళ రాత్రి భార్యకు మంచిగా బుద్ధి గరపాలనుకున్నాడు శ్రీహరి: ఎందుకు సుశీలా!-ఇలా నేను ఇంటికి రాగానే లేనిపోని పేచీలు లేవదీస్తావ్?...ఇటీవల ప్రతి రోజూ ఏదో ఒక గొడవ లేవతీస్తూనే వున్నావ్...చూడు సుశీలా!... ఎల్లకాలమూ మనమిలా గోరంత విషయాల్ని కొండంతలుగా పెంచుకుపోయి, చిన్నపిల్లల్లాగా కీచులాడుకోవల్సిందేనా. ఇంతవరకూ వచ్చిన అవమానమే చాలు. సిగ్గువున్నదానవైతే ఇహనన్నా నీ ప్రవర్తన మార్చుకో."

"ఆఁ—సిగ్గు! మిమ్మల్ని పెళ్ళాడిననాడే సిగ్గుకి తిలోదకాలిచ్చేశాను."

"అబ్బబ్బబ్బ...ఎన్నిమార్లు చెప్పాలి సుశీలా! ఇహనైనా తగ్గవే. ఇలా మాటలతో నన్ను హింసించి ఎందుకు చెడ్డవాణ్ని చేస్తావు చెప్పు.

"..............."

"మంచిదానివి కదూ...ఇలా తిరుగు." సుశీల మొహం తిప్పలేదు. బలవంతంమీద శ్రీహరి తనవైపుకు తిప్పుకోబోగా, సుశీల అతని చేతిని దూరంగా విసిరికొట్టింది.

"ఛీ - పశువా!"

"నేనేం కాదు"

"అంటే - నేనా?"

"..............."

ఆగ్రహం పట్టలేకపోయాడు శ్రీహరి. ఛెళ్ళున సుశీల చెంపమీద ఐదువేళ్లూ అంటించాడు. సుశీల ఆరున్నొక్క రాగం ఆలపింపనారంభించేసరికి శ్రీహరి అవస్థలో పడిపోయాడు. సుశీల ఏడుపులోనే మధ్యమధ్య శ్రీహరిని సూటిపోటిమాటలతో తీవ్రంగా గాయపరచసాగింది. శ్రీహరి కొంతవరకూ తాలిమి వహించాడుకాని, కృతిమించి రాగానపడేవరకూ అతని మనసు పట్టు తప్పింది. మళ్ళీ ఈదఫా ఆదఫా వాయించనారంభించాడు. "అయ్యో!... అమ్మా!...చస్తున్నా - చస్తున్నా...నారాయణా! ... అమ్మా!" అంటూ సుశీల కేకలెట్టూండగా "ఛీ...నాపాలిటి శత్రువైనావ్" అంటూ గది తలుపులు తెరుచుకొని బయటికి వచ్చేశాడు శ్రీహరి.

"ఏమిటీ ... ఏం జరిగింది" - "ఏమిటయ్యా!...ఏమిటి" అంటూ పక్కవాటానించి తలుపులు తెరుచుకొని సుశీల తల్లీ, తమ్ముడూ పరుగున వచ్చారక్కడికి.

"ఆగండి!...వచ్చినదారినే వెళ్లండి ... మా గొడవల్లో అనవసరంగా జోక్యం కల్గించుకుంటే బావుండదు" అంటూ గదికి అడ్డంగా నిలబడి వాళ్లవంక తీక్షణంగా చూశాడు శ్రీహరి.

"సంసారం చేసేమనిషి వేనటయ్యా నువ్వు - పెళ్ళాన్నలా చావగొట్టున్నావ్" అని రామమ్మ అంటూంటే "చావగొట్టటానికే నటయ్యా నీకిచ్చి పెళ్ళిచేసింది ... మహా మొగాడివిలే పెళ్ళాన్ని కొట్టడంలో" అంటూ నారాయణుడు అందుకున్నాడు. ఛెళ్లుమనింది నారాయణుడి దవడ. వాడు కూడా ఎదురుతిరిగి శ్రీహరిని కొట్టబోగా సుశీల పరుగున లేచివచ్చి అడ్డుపడింది.

ఈ గోలకి ఇరుగూ పొరుగూ మేలుకొన్నారు. కాని ఇది వీళ్లింట్లో మామూలే కదా అని ఎవ్వరూ రాలేదు - ఒక్క ఎదురింటి అవధాన్లు తప్ప. అవధాన్లు రొప్పుతూ రోజుతూ వచ్చి "ఏమిటయ్యా నీ గొడవ రోజురోజుకీనూ - పగలూ లేదూ రాత్రీ లేదూ......పక్కనున్న వాళ్లు మనుష్యులన్న సంగతి తెలియదటయ్యా నీకు. మేమైనా రాత్రిళ్లు కన్నుమూయాలా అక్కర్లేదా? పెద్ద న్యూసెన్స్‌గావుంది..."

"న్యూసెన్స్‌గా వుంటే న్యూసెన్స్ కేస్ బనాయించు" అన్నాడు శ్రీహరి.

"కేసు పెట్టానో - నిన్ను ఈ వీధినించే తరమగొట్టానో చూస్తాండు"

"నీ చేతనయింది చేసుకో......ఇలాటి మొహాలెన్నింటినో చూశాలే"

"రామమ్మగారూ! మీరూ మీ అబ్బాయీ వచ్చి ఈ రాత్రి మా ఇంట్లోనే పడుకోండి—తెల్లారి వచ్చేదురు గాని... అన్నిటికీ తెగించినవాడులా వున్నాడు, ఏమైనా చేయగలడు" అనేసి ఇహ అక్కడ ఓ క్షణం నిలవకుండా వెళ్లిపోయాడు అవధాన్లు. ఆయన వెనకనే రామమ్మ కూడా పడకచుట్ట చంకనబెట్టి కొడుకుతో వెళ్ళి, ఆ రాత్రి ఆయనింటి వసారాలో పడుకుంది. ఇక్కడ శ్రీహరి హాలులో చాప పరచి పడుకున్నాడు. సుశీల గదిలోనే కాస్సేపు వెక్కి వెక్కి ఏడ్చి తర్వాత కళ్లు మూసుకుంది.

* * * *

శ్రీహరి ఇప్పుడు ఎక్కువకాలం ఇంట్లో గడపటంలేదు. ఒక్కొక్క పూట ఇంట్లో భోజనంకూడా చేయటంలేదు. ఎంత అవసరం వచ్చినా భార్యతో మాట్లాడడు. సుశీల ఏమైనా అడిగినా దానికి జవాబు లేదు. సుశీల ఏడ్చేది, తల గోడకేసి బాదుకునేది, సూటిపోటి మాటలతో శూలంలా పొడిచేది. ఎన్ని చేసినా శ్రీహరి ఒకే నిర్ణయానికి వచ్చేశాడు. బెలంకొట్టిన రాయిలా ఇంట్లో మౌనముద్ర దాల్చేవాడు. చివరికి విసుగెత్తి ఇహ లాభం లేదని ఊరుకోవలసి వచ్చింది సుశీల. భర్త వంటింటికి రాగానే కంచంలో అన్నం వడ్డించేది. అతను నాలుగు మెతుకులు ఎంగిలిపడి లేచి వచ్చేవాడు. అటునైపు ముఖం తిప్పి "బియ్యం నిండుకున్నాయ్" అనేది సుశీల, అతను ఆఫీసుకి వెళ్లేముందు. శ్రీహరి ఏ జవాబూ చెప్పక వెళ్ళిపోయి సాయంత్రం కూలిచేత బియ్యంమూట మోయించుకొని వచ్చేవాడు ఇంటికి.

* * *

ఇలా శ్రీహరి దీక్ష ఎంతకాలమో కొనసాగలేదు. ఉన్నట్లుండి ఒకనాటి సాయంత్రం అతనికి చలితో జ్వరం ప్రారంభమైంది. ఆవేళ కూడా అతను భార్యను పలకరించలేదు. జట్కాలో ఆస్పత్రికి వెళ్లి మందు తెచ్చుకున్నాడు. రెండుమూడు రోజులైనా జ్వరం అలానే వుంది. వొళ్ళు ఉడికిపోతోంది. వెర్రి వెర్రిగా ఏమేమిటో కలవరిస్తున్నాడు శ్రీహరి. సుశీలకు గాభరా వేసింది. పక్కవాటాలో తల్లివద్దకువెళ్ళి "అమ్మా అమ్మా! వారు నాతో మాట్లాడ్డం లేదే....భయంగా వుందే" అంది.

"ఆఁ...భయమెందుకే పిచ్చిపిల్లా- అతని సంగతి తెలియదు గనుకనా...పంతంపట్టి అలా మాట్లాడకుండా వున్నాడేకానీ, కపు జ్వరం ఇంకా ఎక్కువై..."

"ఛా - అవేం మాటలమ్మా! - నువ్వనవలసిన మాటలేనా అవి?...అన్నట్లు నారాయణుడేడీ?"

"ఎదురింటికి వెళ్లాడు, అవధాన్లగారబ్బాయివద్ద లెక్కలు చెప్పించుకుందుకు—"

"ఓమారు పిలిచిరామ్మా! డాక్టర్ను తీసుకురావటానికి ఎవ్వరూ లేరు."

"వాడెక్కడ వస్తాడే...వాడికీ కోపే

పరీక్షలు...చదువు పాడు చేసుకొని వాడ్నెలా వెళ్ళమంటావే?"

"పోనీ నువ్వయినా వెళ్ళి రాకూడదటమ్మా—బట్కా పిలిపిస్తాను. నేనే వెళ్ళకద్దామనుకుంటే, వారిని ఒంటరిగా ఇంట్లో వదలి ఎలా వెళ్ళగలను చెప్పు."

"నేనుమాత్రం ఎలా వెళ్ళగలనే..." మాటా మళ్ళీ సర్దుకోవాలి...మూడు గంటలకే బస్సు—"

"బస్సా!!! ఎక్కడికి కెళ్తున్నావమ్మా?"

"ఇంకెక్కడికే - మన ఊరికే...అక్కడ పొలం పనులు ఎంతవరకూ వచ్చాయో ఏమో...నాపాటికి నేనిక్కడ కూర్చుంటే అక్కడ పనులు సాగుతాయా...తక్షణమే బయలుదేరి రావలసిందని కరణం రాశాడు కూడానూ."

"అదేమిటమ్మా...ఇటువంటి పరిస్థితుల్లో నన్నిక్కడ ఒంటరిగా వదలి వెళ్తున్నావా?"

"ఆఁ...ఏనా నేనిక్కడవుండి నిన్ను ఉద్ధరించేదేమిటెలే... నాకేమో ఈ వూరు వచ్చలేదమ్మాయ్. ఈ కొళాయినీళ్ళు నాకు పడలేదు. కొన్నాళ్ళు గాలిమార్పయినా కావాలి. నే వచ్చేవరకూ నారాయుడ్ని వాళ్ళింట్లోనే వుంచుకుంటానన్నారు అవధాన్లు. వాడి తిండికీ, వసతికీ ఆయనింట్లోనే ఏర్పాట్లు చేశా. వాళ్ళబ్బాయి నారితో పాటు చదువుకొంటూంటాడు. ఊరికెళ్ళి వాడి బడిజీతానికీ, పుస్తకాలకూ డబ్బు పంపించాలి. అవధాన్లగారికి బియ్యమూ, వగైరాలు పంపించకపోతే బావుంటుందా? ఆయనకుకూడా కొంతయినా డబ్బు పంపించాలి."

"అంతేనా అమ్మా?"

"ఆఁ...అంతే...మళ్ళీ ఓవారం పది రోజులకు వచ్చేస్తానుకాదు నే -"

"అమ్మగోరూ!" అన్న కేక వినపడింది. అదిరిపడి వెనుతిరిగిచూసింది సుశీల. అతను ఆఫీసుప్యూన్ సుబ్బరామయ్య. "అయ్యగారికి ఎలావుందో చూసి రమ్మన్నారండీ"

సుశీల నిట్టూర్చి "అలాగే వుంది సుబ్బరామయ్యా ... జ్వరం ఎక్కువైందని చెప్పు మీ అయ్యగారితో - చూడు సుబ్బరామయ్యా! దేవుడిలా వచ్చావ్ సమయానికి ... ఓ చిన్న సాయం చేసిపెట్టాలి. మంచి డాక్టర్ ఎవరైనావుంటే వెంటనే బట్కాలో పిల్చుకురా, నీకో పావలా డబ్బులిస్తాను... నీమేలు చెన్నటికీ మరువను."

"ఎంతమాటతల్లీ - ఇప్పుడే పిల్చుకు రానూ" అంటూ వెళ్ళాడు.

డాక్టర్ రాగానే శ్రీహరిని పరీక్షచేసి "ఇప్పుడెవరినైనా పంపించండి - మందు పంపుతాను ... మీరేం ఖంగారుపడకండి, త్వరలో నెమ్మదవుతుంది ... మళ్ళీ రేపు వచ్చి చూస్తాను" అనేసి వెళ్ళిపోయాడు. సుబ్బరామయ్య చేతికి సీసానిచ్చి పంపించింది సుశీల. వాళ్ళలా వెళ్ళగానే చంకవ మాటతో వచ్చింది రామమ్మ. "డాక్టర్ వచ్చి వెళ్ళినట్లున్నాడు - ఏమన్నాడే" అని ప్రశ్నించింది.

సుశీల జవాబివ్వలేదు.

"ఆఁ...ఏమంటాడులే - మామూలుజ్వరమేగా ... నువ్వు అనవసరంగా లేనిపోని బెంగపెట్టుకొని నీ ఆరోగ్యం పాడుచేసుకోకు సుశీలా! దానంతటదే తగ్గిపోతుందిలే...వెళ్ళి, మరో పది పదిహేనురోజులకంతా వచ్చేస్తాను ... మా ఇంటివైపు ఒక కన్ను వుంచు. రేపు తెల్లవారి పాలవాడూ, పెరుగుమనిషీ వస్తే, నేను వచ్చాక డబ్బు ఇస్తానని చెప్పు. మీకు ఇవ్వాల్సిన ఇంటి బాడుగ డబ్బులుకూడా నేను ఊర్నించి వచ్చినతర్వాత ఇస్తాలే...ఏం?...ఆయనకు జ్వరంతగ్గాక నాకో జాబు రాయించు... వెళ్ళనా?" అంది.

సుశీల తలఎత్తయినా ఆవిడవంక చూడలేదు.

"వస్తానే!" అంటూ తిరుగు జవాబుకు ఎదురుచూడకనే నిష్క్రమించింది ముసలావిడ...సుశీల కళ్ళల్లో నీళ్ళు నిలిచినై.

* * *

మూడు రోజులు గడిచాయ్...సుశీల భర్త నుదుటిపై చెయ్యివేసి చూసింది. ఇంకా ఉడికిపోతూనే వుంది. సుశీల క్రితం రోజంతా గొంతులో పచ్చిమంచినీళ్ళయినా పోసుకొని ఎరగదు. కళ్ళు తిరుగుతున్నాయ్. కడుపులో అదేదో మంట. మెల్లిగా లేచి వంటింటివైపుకు పోబోయింది. ఈలోగా ఎవరో వీధి తలుపు తట్టారు. వెళ్ళి తలుపు తీసింది. తమ్ముడు నారాయణుడు! వాడి వేషభావల్లో ఎంతో మార్పు వచ్చినట్లు తోచింది సుశీలకు.

"ఏమిట్రా- ఇక్కడకు రావడమే మానేశావే?" ప్రశ్నించింది సుశీల.

"ఎక్కడక్కయ్యా! స్కూలూ, చదువూ - వీటితోనే తీరిక లేకుండావుంది"

"ఈ చొక్కా నే కుట్టించిందేకదూ?"

"ఔను."

"రా లోపలికి-బయటనే నిలబడ్డావేం?"

"స్కూలుకు వెళ్ళాలక్కా! టైం లేదు. అమ్మదగ్గర్నించి జాబు వచ్చింది. నీకు కూడా ఏదో రాసింది - ఇచ్చిపోదామని వచ్చాను," అంటూ జేబులోంచి ఒక కాగితాన్ని తీసి సుశీల చేతికిస్తూ "వస్తానక్కయ్యా!" అంటూ జవాబుకు ఎదురుచూడకుండానే మెల్లిగా జారుకున్నాడు.

సుశీల అక్కడే నిలుచొని జాబు సాంతం చదివాక దానిని ముక్కలు ముక్కలుగా చింపి వీధిలో పారేసింది. ఆ జాబులో రామమ్మ ఏమని రాయించిందో కానీ, సుశీలకు ఈసారి ఆవిడమీద ఎక్కడలేనంత కోపం వచ్చేసింది. రోత పుట్టింది.

"సుశీలా! సుశీలా!!" అంటూ శ్రీహరి పలవరించాడు. ఒక్క పరుగున భర్త మంచం వద్దకు వచ్చి "ఏమిటండీ? ఏమిటండీ?" అంది ఆతురతతో.

శ్రీహరి కళ్ళు మూసుకునే వున్నాడు. కాస్సేపటికి పెదవులు చప్పరిస్తూ

"ఈరోజు తారీఖు ఎంత?" అని మూల్గాడు. భర్తనోట మాటవిని చాలారోజులయినట్లనిపించింది. "తారీఖా?...వుండండి చెప్తాను" అంటూ కన్నీళ్ళు తుడుచుకుని, కేలండర్ కేసిచూసి "పదిహేడు" అంది.

"అయితే నేనీస్టేషన్లోనే దిగిపోవాలన్నమాట" అన్నాడు శ్రీహరి ఏదో మత్తుగా...

"ఆఁ ... ఏమన్నారూ? ఏమిటండీ ... ఏమిటండీ" అంటూ సుశీల పదేపదే అడిగింది. కాని మళ్ళీ జవాబు లేదు.

డాక్టర్ వచ్చి "మరేం పరవాలేదమ్మా? ...నేను ఒక ఇంజక్షన్ రాసిస్తాను. అది తెప్పించండి. రేపీపాటికి వచ్చి ఇంజెక్షన్ ఇచ్చిపోతా. నాకూ అర్థంకాకుండా వుంది ఈ జ్వరం ఇంకా ఎందుకు తగ్గలేదో" అంటూ ఇంజెక్షన్ పేరు రాసిస్తూ "ఆరు ట్యూబులకు పన్నెండు పదమూడు రూపాయలు కావొచ్చు. మాత్రలు వేరే రాసిచ్చాను—వాటికి ఐదు రూపాయలవుతుందేమో...మీరేం దిగులు పడక్కర్లేదు—త్వరలో దిగుముఖం పెట్టుంది-మధ్యాహ్నం మా మనిషిచేత బిల్ పంపిస్తాను, దాని తాలూకు పైకం పంపించండి...వస్తాను" అంటూ డాక్టర్ వెళ్ళిపోయాడు.

సుశీల ప్రశాంతంగా వున్న భర్తమొహం కేసీ తర్వాత మందు చీటీకేసీ చూసింది. దుఃఖం పెద్ద ఉప్పెనలా ముంచుకొచ్చేసింది.

"అమ్మా!!!"

మెల్లగా వెనుతిరిగి చూసింది. కళ్ళల్లో నీళ్ళుండడంచేత సుబ్బరామయ్య స్వరూపం మసక మసగ్గా కన్పిస్తోంది.


"డాక్టర్ గారు వచ్చారా అమ్మా?"

"ఆఁ...ఇప్పుడే వచ్చి వెళ్ళారు."

"ఎలా వుందమ్మా - అయ్యగారికి?"

సుశీల ఒక్క నిట్టూర్పు విడిచి "సుబ్బరామయ్యా! మీ అయ్యగార్ని అడిగావా నే చెప్పింది?"

"అడిగానమ్మా...ప్చ్...ఇదివరకే బాబుగారు వందరూపాయల అప్పు పుచ్చుకున్నారట. ఇహ ఒక్క రాగిపైసాయైనా ఇవ్వనంటున్నాడు."



మోటబావిలో....

★ సుడిగుండాలు ★

సుశీల గద్గదస్వరంతో "సుబ్బరామయ్యా! నువ్వు తప్ప నాకీ సమయంలో సహాయం చేయగలవారు మరెవ్వరూ లేరు...నాకో చిన్న సాయం చేసిపెట్టాలి" అంది.

"ఎంత మాటమ్మా...చెప్పండి"

"ఉండు - వస్తా" అంటూ గదిలో కెళ్లి, తన తల్లి పెళ్లికి ముందు ఎప్పుడో చేయించిన ఒక జత గాజులను పెట్టెలోనించి తీసి వాటికేసి అలా చూసింది. ఆవిడ నయనాల నించి అశ్రువులు జలజలరాలాయ్. తర్వాత వాటిని తెచ్చి సుబ్బరామయ్య చేతికిస్తూ "వీటిని ఎక్కడైనా తాకట్టు పెట్టి ఓ మున్నై రూపాయలు తీసుకురాగలవా?" అంది.

సుబ్బరామయ్య చేతులు వొణక నారంభించాయ్. "ఇదేమిటమ్మా...ఇదేం పని" అన్నాడు బొంగురుపోయిన కంఠంతో.

"వేరే మార్గం లేదు సుబ్బరామయ్యా! వారికి త్వరగా నయమైతే వీటిని విడిపించుకోవడం కష్టమా—ఇలాటివి ఎన్నయినా చేయించి ఇవ్వగలరు...త్వరగా వెళ్లిరా... ఇంజెక్షన్లూ, మందులూ కొనాలి...డాక్టర్ గారి బిల్లు చెల్లించాలి...పో సుబ్బరామయ్యా!...ఊఁ...పో" అంటూ తొందర చేసింది. సుబ్బరామయ్య మరేమీ మాట్లాడక, మంచం మీద నిద్రావస్థలోనున్న శ్రీహరికేసి ఒక్క చూపు చూసి, మెల్లగా కాళ్ళీడ్చుకుంటూ నడకసాగించాడు.

* * *

ఇంజెక్షన్ ప్రభావంవల్లనో లేక సుశీల పరిచర్యలవల్లనో శ్రీహరికి జ్వరం తగ్గుముఖం పెట్టుతూ వచ్చింది. మెల్లగా లేచి కూర్చోగలుగుతున్నాడు...అప్పుడప్పుడూ తెలివిగా మాట్లాడుతున్నాడు. ఇహ సుశీల ఆనందానికి అంతులేదు.

"జావ సిద్ధంగా వుంది—తెచ్చివ్వనాండీ!" అంది భర్తకళ్ళల్లోకి దీనంగా చూస్తూ.

"ఊఁ" మూల్గాడు శ్రీహరి.

పరుగున వెళ్ళి జావ తెచ్చియిచ్చింది. జావ మెల్లిగా తాగుతూ, భార్య కళ్లల్లోకి జాలిగా ఒక్క చూపు చూశాడు శ్రీహరి. సుశీలకూడా అతని కళ్లల్లోకి చూసింది. ఆవిడ కళ్లు చెమ్మగిల్లాయ్. అంతే! చివాలున భర్తపాదాలమీద వాలి "నన్ను క్షమించరూ?" అంది వెక్కి వెక్కి ఏడుస్తూ.

"ఆఁ...?—ఎందుకూ?"

"నేను మీపట్ల చాలా అన్యాయం చేశాను. వీళ్లూ వాళ్లూ ఆడిన మాటలు విని లేనిపోని అపోహాలతో సంసారంలో తుఫాను రేపుకొన్నాను. నాకిప్పుడు తెలిసివచ్చింది... నేను పాపిని. మీరు క్షమిస్తానంటేగానీ లేవను - లేదా, ఇక్కడే, మీ పాదాలవద్దనే ప్రాణాలు వదుల్తాను..." అంటూ ఆవేశంతో సుశీల చెప్తుంటే, శ్రీహరి వొణికే చేతులతో ఆవిడ తలమీద మెల్లిగా దువ్వాడు. అతని కళ్లల్లోకూడా నీళ్లు ఉబికినా, లేని నవ్వు తెచ్చుకున్నాడు. "పిచ్చిదానా...ఏమిటిదంతా ...లే" అన్నాడు. అతనినోట అలాటి చల్లటిమాట విని ఎన్నో మాసాలయింది.

మరో మూడురోజులకు శ్రీహరి మామూలు మనిషైపోయాడు. ఆఫీసుకు వెళ్తున్నాడు. హోరున పెద్ద గాలివానవచ్చి వెలసిన తర్వాత ఎంతటి ప్రశాంతత ఆవరిస్తుందో - అంతటి నిర్మల వాతావరణం ఏర్పడిం దిప్పుడు వారి సంసారంలో. జరిగిపోయిన దుర్దినాలను ఆ దంపతులు పూర్తిగా మరచిపోయారు.

శ్రీహరి ఆఫీసు వదలగానే తిన్నగా ఇంటికి చేరుకుంటున్నాడు. భర్త ఇంటికి రాగానే సుశీల సకలోపచారాలు చేసి, తియ్యటి కబుర్లతో - సరససంభాషణలతో అతన్ని సంతోష పెట్టూంది.

ఆరాత్రి—

ఎనిమిదిగంటలు కావొస్తోంది. దంపతు లిద్దరూ భోజనాలు ముగించి, హాలులో కూర్చొని తమలపాకులు నెమరువేస్తూ రేడియో వింటున్నారు.

"ఏమండీ" పిలిచింది సుశీల మౌనాన్ని ఛేదిస్తూ.

"ఆఁ..."

"మనం వచ్చేనెలలో తిరుపతికి వెళ్లాలండీ"

"ఏం? - ఎందుకూ?"

"మ్రొక్కుకున్నానండీ - మీకు త్వరగా నయమైతే నిలువుదోసిళ్ళిస్తానని - "

"చంపావుపో ... అంత డబ్బు ఎక్కడ్నించి తేను?"

"ఛా...తప్పండీ...అలా అనకూడదు" అంటూ శ్రీహరి నోటికడ్డంగా చేతు లుంచింది సుశీల. అంతే ఉన్నట్లుండి స్పృహతప్పినట్లు పడిపోబోయింది. శ్రీహరి గాభరాతో "సుశీలా!" అని ఒక్క గావు కేకెట్టాడు. సుశీల తెప్పరిల్లి తాపీగానే "మరేమీ లేదు...గాభరా పడకండి...ఇలా దగ్గరకు రాండీ" అంటూ అతని చెవిలో ఏదో చెప్పింది.

ఆమాట వినగానే శ్రీహరికి నిలుచున్న పళంగానే మూడు మొగ్గలు వేద్దామా అని పించి వుంటుంది ఆ ఆనందంలో. "దొంగా! ఇన్నాళ్ళుగా చెప్పావు కావేం...ఎన్నో మాసం?" అన్నాడు భార్యను దగ్గరికి తీసుకుంటూ. ఇంతలో వీధితలుపు తట్టిన చప్పుడైంది.

"ఎవరూ?" అన్నాడు శ్రీహరి.

"నేనే...తలుపు తియ్యండి" అని జవాబు వచ్చింది. సుశీల ఆ గొంతును ఆన వాలు పట్టటానికి ఎంతోసేపు పట్టలేదు. తిన్నగా తలుపుదగ్గరికి వెళ్ళి, గొళ్లెం తియ్య కుండానే "ఏం!...ఎందుకూ?" అంది.

"తలుపు తియ్యవే అమ్మాయ్!- ఇప్పుడే ఊర్నించి వస్తున్నా...అల్లుడుగారు ఖులాసాగా వున్నారా?"


సుశీల వేళాకోళంగా "ఆఁ...ఖులాసాగానే వున్నారు. పాపం, ఎంత అపేక్ష - ఏమి కథ!...అంతేనా నీకు కావాల్సిన జవాబు. ఇహ దయచేయ్...వచ్చే ఫస్టుకు మీరు ఇల్లు ఖాళీచేసి వెళ్లండి, మేమూ వేరే ఇంటికి వెళ్లిపోతున్నాం."

"అదేఁవిటే సుశీలా ! - అలా మాట్లాడు తున్నావ్ ! ... తలుపు తియ్యి" అన్నాడు శ్రీహరి.

"ఎందుకు తియ్యాలండీ—?"

"పాపం - ఇప్పుడే ఊర్నించి వచ్చా నంటూంది."

"ఎప్పుడైనా రానివ్వండి...ఆవిడకు మనతో ఏం పనీ?...ఇటుపైన ఆవిడ నాకు తల్లీ కాదు, నేను ఆవిడకు కూతుర్నీ కాను... మీకు జ్వరంగా వున్నప్పుడు, తోడుగా ఓ రెండురోజులు వుండమంటే - ససేమిరా వుండనని, అక్కడేదో కొంప మునిగిపోయి నట్లు పల్లెకు ఏకాఏకిన ప్రయాణమై వెళ్ళింది.



....ఈదులాట ఫొటో: వి. అంకిరెడ్డి—కడప.

"ఇంత జరిగినా నీ కింకా కష్టసుఖాలు తెలియలేదు సుశీలా!" అన్నాడు శ్రీహరి.

"—అక్కయ్యా! తలుపు తీస్తావా - తియ్యవా?" అన్నాడు నారాయణ.

"తియ్యను పోరా - ఏమిటో మహా బెదిరిస్తావ్!...మీ బావగారు జ్వరంతో పడుకొనివుంటే, వారి కెలా వుందో—ఒక్క రోజయినా మా ఇంటిలో తొంగిచూసి పోయావుట్రా?"

అంతే - తర్వాత వాళ్లగొంతులు విన పళ్లేదు.

భార్యవంక దిగ్భ్రమతో చూస్తూ వుండి పోయాడు శ్రీహరి! ★

వనితాలోకం

రేడియో కార్యక్రమాలు ★

అక్టోబరు నెల మొదటి తేదీనుండి మాసాంతమువరకు రేడియోవారు ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటుచేసి ఉత్సవము జరుపుతున్నారు. ఈ కార్యక్రమాలను శ్రోతలు విని ఆనందించాలని, ఇంటింటా ఒక రేడియో అమరాలనీ, ప్రజలకు రేడియో కార్యక్రమాలపై అభిరుచి కలగాలనీ, కళావేత్తలు రచయితలు అధికసంఖ్యలో పాల్గొనాలనీ, దీనిద్వారా సర్వతోముఖమైన రజాతీయాభివృద్ధి కలగాలన్న శుభాకాంక్షలతో ప్రత్యేక కార్యక్రమాలు ప్రారంభింపబడ్డాయి.

వీటిలో స్త్రీలు పురుషులు, బాలలు సంగీత కార్యక్రమాలలో - నాటక రంగాలలో-సాహిత్యగోష్ఠులలో కవి సమ్మేళనాలలో నృత్యరంగాలలో యథాశక్తితో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమములో స్త్రీలకు సంబంధించినవాటిలో ముఖ్యమైనవి 1వ అక్టోబరు శుక్రవారము ఉదయము 7-15 లకు శ్రీమతులు చెరువు సుందరమ్మ, టి. సులోచనగార్ల 'త్రివేణి' సంగీత నీరాంజనముతో హైదరాబాదునుండి రేడియోమాసపు కార్యక్రమము ప్రారంభమయింది.

అక్టోబరు 7వ తేదీన మదరాసునుండిమధ్యాహ్నము ఒంటిగంటకు మహిళామండలినుండి విజయదశమి వేడుకలు ప్రసారమయ్యాయి. 9వ తేదీన కవయిత్రీ సమ్మేళనము జరిగింది. 14వ తేదీన గాజుల బెహారీ నృత్య నాటిక శ్రీమతులు సీతా అనసూయా దేవులచేత నిర్వహింపబడ్డది.

ఇల్లిందల సరస్వతీదేవి

అక్టోబరు 5వ తేదీన హైదరాబాదునుండి మహిళామండలి కార్యక్రమములో కవయిత్రీ సమ్మేళనము జగిరింది. దీనిలో శ్రీమతులు నాయని కృష్ణకుమారి, నేమాని భారతీ రత్నాకరాంబ, యల్లాప్రగడ సీతాకుమారి, తెల్లంకొండ కనకమ్మగారలు పాల్గొన్నారు. ఆ కార్యక్రమములో శ్రీమతి యల్లాప్రగడ సీతాకుమారిగారు భారతనారిమీద చదివిన పద్యాలు చక్కగా ఉన్నాయి. అక్టోబరు 15.వ తేదీ రాత్రి 9-30 గంటలకు లలిత సంగీత కార్యక్రమములో శ్రీమతులు యన్. జయలక్ష్మి, డి. సుశీలగార్లు పాల్గొన్నారు.

సుప్రసిద్ధ గాయకురాండ్రు డి. కె. పట్టమ్మాళ్ యం. యస్. సుబ్బలక్ష్మి, టి. బృంద, టి. ముక్త మొదలైనవారందరూ ఈ కార్యక్రమాలలో పాల్గొన్నారు. వారి కథా కార్యక్రమాలను కొందరు స్త్రీలు నిర్వహించారు. కుట్రాల కురవంజి 'కళాక్షేత్ర' బృందము యొక్క నిర్వహణ శ్రీమతి రుక్మిణీదేవిది. నాటకరంగాలలో సినెమా నటీనటులు తదితరులు పాల్గొన్నారు.

గడిచిన పదిహేను పదహారు సంవత్సరాల మన రేడియో చరిత్రలో స్త్రీలు కూడా యథాశక్తితో తమ పాత్రలను నిర్వహించుతూ వచ్చారు. రేడియో కార్యక్రమాలలో పాల్గొనే స్త్రీల సంఖ్య క్రమముగా వృద్ధిచెందుతున్న మాట వాస్తవము.

"మీ అమ్మాయికి సంగీతము చెప్పిస్తున్నారా?" అని ప్రశ్నిస్తే, "చెప్పిస్తున్నాము. రేడియోలో కూడా పాడుతున్నదే! మీరు వినలేదూ?" అన్న సమాధానము సామాన్యమయిపోయింది. సంగీతము వచ్చు ననటానికి రేడియో ఒక కొలతబద్ద అయింది. సంగీత కార్యక్రమాలలో ప్రవీణులతోపాటు ఒకటి రెండు పాటలు గాని, లేక ఆ కార్యక్రమములో పాడదలచిన పాటలను నిర్దుష్టముగా ఉపాధ్యాయులపద్ద స్వరకల్పనతోకూడా నేర్చుకొని గాని పాడేవారు ఉన్నారు. రేడియోలో గీతావళి కార్యక్రమమే లలిత సంగీత కార్యక్రమమయింది. ఫిల్మ్ రికార్డుల స్థానము లలిత సంగీతము ఆక్రమించాలని బ్రాడ్ కాస్టింగు సమాచారశాఖల మంత్రి శ్రీ కేస్కరుగారి ఉద్దేశ్యము. దీని

కొంతకు కొంతమంది గాయకులకు ప్రతి కేంద్రము శిక్షణ యిస్తున్నది. లలిత సంగీతానికి జానపదగేయాలకు తాళ రాగాల మోతాదు ఎక్కువై వాటికున్న సహజమైన ఆకర్షణ నశించిపోతున్నది. కొన్ని పాటలు గేయాలు ఆయా రాగచ్ఛాయలలో ఎక్కువ ప్రక్క వాయిద్యాలు లేకుండా పాడితే విన సొంపుగా ఉంటాయి. హైదరాబాదు కేంద్రమునుండి ఈ మాసపు ప్రత్యేక కార్యక్రమములో ఏర్పాటయిన లలిత సంగీతము సాధారణ కార్యక్రమాల కంటె ఏ విషయములోను మించలేదు.

స్త్రీల కార్యక్రమాలలో ఈ ప్రత్యేకమైన దానిలో నే కాకుండా మామూలు కార్యక్రమాలలో కూడా జీవము చాలా తక్కువగా కనబడుతుంది. మదరాసు మహిళామండలి రేడియో వదినకు దీర్ఘాలు ఎక్కువ. అతి దీర్ఘాలవల్ల భావగాంభీర్యము తగ్గిపోతుంది. ప్రసంగాలలో భావగాంభీర్యము విషయ వైశద్యము తక్కువ. మదరాసు రేడియో మహిళామండలి కార్యక్రమాలలో పురుషుల రచనలు కూడా అధికమే - ముఖ్యముగా నాటికలు.

స్త్రీలకొరకు ప్రత్యేకముగా కార్యక్రమాలను ఏర్పాటుచేసినది స్త్రీలు దానిని వినియోగించుకోవాలనే. ఇతర రంగాలతో పాటు సాహితీ రంగములో కూడా తాము ప్రవేశించి విజయము సాధించాలన్న కుతూహలము, పట్టుదల స్త్రీలకు కలగాలి. స్త్రీ విద్య క్రమముగా అభివృద్ధి చెందుతునే ఉన్నది. అనేకమంది పట్టభద్రులను ప్రతి యేటా విశ్వవిద్యాలయాలు ఉత్పత్తి చేస్తునే ఉన్నాయి. కాని సాహిత్య వీధులలో నిరాఘాటముగా విహరించగలిగినవారు బహు కొద్దిమంది. ఈ కారణము చేత రేడియో కార్యక్రమాలలో విద్యావతులయిన స్త్రీలు 'బలవంతపు బ్రాహ్మణార్థము'గా ప్రసంగాలను యిచ్చిపోతూ ఉంటారు. దీనివల్ల స్త్రీల కెక్కువ ఆ కార్యక్రమాలవల్ల ప్రయోజనము కలగటము లేదు.

స్త్రీలకు సంబంధించిన ఏ విషయాన్ని కదలించినా 'స్త్రీలకు ప్రస్తుతము సమాజములో ఉన్న స్థానమేమిటి?' అన్న ప్రశ్న ఎదురవుతుంది. 'స్త్రీలను పురుషులు గౌరవించాలి' అని గద్దెమీద ఉపన్యాసాలు యిస్తే ఏమి ప్రయోజనము? స్త్రీలను భోగ్యపదార్థములుగా - వ్యక్తిత్వము లేని జీవులుగా సాహిత్యముద్వారా పరిచయము చేసి వాళ్లపై హేయమైన భావములను కలిగించి, మరొకప్రక్క గౌరవించమంటే అది సాధ్యమా? కథలూ కావ్యాలూ చిత్రించిన కృత్రిమ స్త్రీమూర్తిని పఠితల హృదయాలలోనుండి తరిమివేయటము ఒక నాటితో అవుతుందా? దీనికి కొంతకాలము పాటు కృషి జరగాలి. స్త్రీ అంటే ఎవరు? ఆమెకుకూడా మెదడు, హృదయము ఉన్నాయా? ఉంటే - అవి పనిచేస్తున్నాయా? సమాజములో ఆమె ఏపాత్ర ధరిస్తే లోకకళ్యాణము సిద్ధించుతుంది? ఈ ప్రశ్నలకన్నింటికీ సమాధానముగా ఒకటే ఉపాయము. సాహిత్యములో మెదడు హృదయమూ గల సజీవమైన స్త్రీపాత్రలు సృష్టింపబడాలి. వాస్తవికచిత్రణవల్ల స్త్రీలకేవిధమైన అప్రతిష్ఠ రాదు. ఏవైనా లోపాలుంటే దిద్దుకొంటారు. స్త్రీని తల్లిగా, భార్యగా, సోదరిగా, మిత్రురాలిగా, సంబంధవ్యాలపరముగా, ఇరుగు పొరుగు యిల్లాండ్రుగా అనేక రూపాలలో స్త్రీపాత్ర చిత్రణలో వైవిధ్యము కనబడాలి. వాస్తవికచిత్రణతో పఠితలకు పరిచయము జరగాలి. రవీంద్రుడు శరచ్చంద్రుడు చిత్రించిన నారీలోకము ఆంధ్రదేశములో జన్మించలేదా? వంగ సాహిత్యములో స్త్రీ విశ్వజనని - శాంతి ప్రియ - సంఘ నిర్మాత నేత. మన తెలుగువారి స్త్రీ మాత్రము మనసు మెదడు లేని బొమ్మ!

స్త్రీ రచయితలలో ఈనాడు కథలూ గల్పికలూ నాటికలూ వ్రాయగలవారు కొందరున్నారు కాని స్త్రీపాత్రచిత్రణలో క్రొత్తదనము గాని వైవిధ్యము గాని లేదు. పది సెన్సు కథలను చదివి తామొక కథానికను యథాతథంగా వ్రాసేవారు కూడా ఉన్నారంటే ఆశ్చర్యము లేదు. ముద్దుపళని వ్రాసిన రాధికాసాంత్వనములోని క్రొత్త పోకడలను అతి ఘనముగా చెప్పుకొనే వారికి నేడుకూడా కొన్ని దృష్టాంతాలు దొరుకుతాయి. 'స్త్రీలకు మాత్రము రొమాన్సు వద్దా - అన్నీ ముసలమ్మ కథలేనా' అన్న ప్రశ్న రావచ్చు. స్త్రీలు రొమాన్సును కంటితో చూసి వ్రాయండి. కాని ఇతరులు వ్రాసినదానిని గ్రుడ్డిగా అనుకరించితే అది కళారాధన కాదు సరికదా - దానివల్ల జాతికి తీరని అవమానము కూడా కలుగుతుంది. కొన్ని గ్రంథాలు స్త్రీల పేరుతో అచ్చయినవి చాలా జుగుప్సాకరముగా ఉన్నాయి. అవి నిజముగా స్త్రీలు వ్రాసినవే అయితే స్త్రీలోకానికి సేవ ప్రత్యేకముగా మనవి చేయగలిగిందేమీ లేదు.

నారీలోకము ఈ దృష్టితో సాహిత్య సమీక్ష చేసి చూడటము చాలా ముఖ్యం. కంటితో చూసినట్లుగా, హృదయముతో అనుభవించినట్లుగా కలముతో వ్రాయాలి. మన జాతి సంస్కృతి విజ్ఞానము నాగరికత చరిత్రలో వ్రాయబడినందువల్లనే కదా మనము ఉదయము లేచినది మొదలు దానిని మననము చేసుకుంటున్నాము! దాని నాధారము చేసుకొనేకదా అందరిలో గౌరవము సంపాదించాలని ప్రాకులాడుతున్నాము! మన చరిత్రలు అస్తవ్యస్తముగా వ్రాయబడి ఉన్నట్లయితే మనకు చెప్పుకోవటానికి ఆధారము ఏదైనా ఉన్నదా? అదేవిధముగా పౌరాణిక గాథలూ పతివ్రతల కథలు విడిచి, ఈ మధ్యకాలములో స్త్రీల వాస్తవిక చిత్రణ సాహిత్య చరిత్రలో లేకపోతే స్త్రీ స్వరూపము, లోకానికి ఎట్లా తెలుస్తుంది? స్త్రీలపట్ల గౌరవము ఎట్లా కలుగుతుంది?

ఈ విషయాలన్నీ ప్రతి స్త్రీ శ్రద్ధగా ఆలోచించాలి. తగిన కృషి చేయాలి. తమకు కలిగిన అవకాశాలను సద్వినియోగము చేసుకోవాలి. స్త్రీ లోకానికి నా విజ్ఞప్తి ఒకటే—'గౌరవము సంపాదించుకోవాలి గాని యాచించ నవసరము లేదు.'

★

పగులగొట్టుచున్న తలనొప్పియా?



సారిడన్‌ను పుచ్చుకోండి

ఇప్పుడు క్రొత్త, ఆరోగ్య రక్షకమైన అభ్రకపు కాగిత ప్యాకింగులో దొరకును
ఒక బిళ్ల 2 అణాలు.
నొప్పిని పోగొట్టును. విశ్రాంతి నిచ్చును
సహోత్సాహము చేకూర్చును.

వనితాలోకం:

అందని ఆదర్శాలు

"ఆడవాళ్ళలో కనబడే ముఖ్య లక్షణాలు పిరికితనం, శరీర దౌర్బల్యం, అసూయ, కుతూహలం మొదలైనవి. వారి మనసులు మెత్తగా ఉండాలి. నడకలో నెమ్మదితనం వుండాలి. మాట సరిగ్గా వినపడకూడదు. తెలివితేటలు, వ్యక్తిత్వం అసలు వుండకూడదు. ఆడవాళ్లు బ్రతికే వాతావరణం ఆ విషయాలని ప్రతిక్షణం జ్ఞాపకం చేస్తూ వుంటుంది. వాళ్లు మారటానికి ప్రయత్నిస్తే ఈ ప్రపంచంలో నెగ్గుకు రాలేరు. చాలా చిక్కులు ఎదురవుతాయి..." ఇంకా ఆ ధోరణిలోనే చెప్పుకుపోతోంది అన్నపూర్ణ. కొందరు ఆ మాటలకి విరగబడి నవ్వుతారు. కొందరు 'అబ్బబ్బ! వటి సెనిలిటీ! ఇటువంటి ముసలాళ్ల కబుర్లు వినటం ఎప్పటికి తప్పుతుందో' అనుకుంటారు. కొత్త చదువుకున్న యువతులు కోపంతో ముఖాలు పక్కకి తిప్పుకుంటారు. వారిని చూసి అన్నపూర్ణ తనలో తను నవ్వుకుంటుంది.

* * *

అన్నపూర్ణ ఒక సామాన్యకుటుంబంలో పుట్టింది. ఒక్కడే తమ్ముడు. చెప్పుకోతగ్గ ఐశ్వర్యం గానీ, అదృష్టం గానీ ఆమె చవి చూడలేదు. దురదృష్టం అంతకన్నా లేదు. అన్నపూర్ణ మామూలుగా జీవించివుంటే ఏ చిక్కూ వుండేది కాదు. ఏ థర్డుఫారంవరకో చదివి ఓ అబ్బాయిని పెళ్ళాడి వుండేది. కానీ ఆమెకి 'ఎడ్వెంచర్' అంటె యిష్టం. కుటుంబ పరిస్థితులు కూడా అందుకు కలిసివచ్చాయి. అందరి అమ్మాయిల్లాగా కాకుండా చిన్నప్పుడు అన్నపూర్ణ చాలా సరదాగా వుండేది. బుద్ధిపూర్వకంగా ఎవరినీ నొప్పించి ఎరగదు. మనిషిలో ప్రత్యేకమైన అందం వుండేది కాదు; కానీ జీవితపు సుడిగుండాలలో అడుగు పెట్టని అమాయకత్వము, ఉత్సాహము ఆ ముఖంలో ఆకర్షణ తెచ్చేవి. జీవితంలో ఏదో సాధించాలనే దీక్షని ఆమె కళ్లు దాచలేక పోయేవి.

అటువంటి ఆదర్శమే ఆమెను విచిత్రమైన అనుభూతులకి గురిచేసిందని చెప్పవచ్చు. ఎందుచేతనంటే చేతులార అన్నపూర్ణ జీవితంలో కొన్ని ముప్పులు తెచ్చుకుంది. సంఘర్షణలకీ ఒడిదుడుకులకీ తావు ఏర్పరుచుకొంది. కొందరు స్త్రీలు అచ్చుపోసినట్లు ఒకరకమైన ప్రవర్తననీ, మాటలపొందికనీ, భావాలనీ అలవరచుకుంటారు. వాళ్ల జీవితాలు ఒక ధోరణిలో నడుస్తాయి. ఒకవిధంగా పరిపూర్ణమైపోతాయి. వానికి మంచి అనీ చెడు అనీ పేర్లు పెడతాము. కానీ అన్నపూర్ణని అలా అనటానికి భయపడేవారందరూ. ఆమె జీవితాదర్శమే వేరు. దానిని సాధించబూనిన మార్గమే వేరు.

కొమ్మూరి ఉషారాణి

అన్నపూర్ణ స్కూలుఫైనలు చదవటానికి చాలా తంటాలు పడవలసి వచ్చింది. ఆ తర్వాత పై చదువులకి మద్రాసు వెళతానంది. రెండురోజులు అన్నం మానేసి పడుకుని ఏడ్చింది. గోల చేసింది. 'దీనికి చదువెందుకు? రేపు పెళ్ళయిందంటే చాకలి పద్దులు చూచుకోవటానికేగా. స్కూలుఫైనలు చాలులే' అన్నాడు తమ్ముడు వెటకారంగా. ఇంట్లో ముసలమ్మలూ, తల్లీ, మేనమామలు అన్నపూర్ణకి అడ్డు తగిలారు. 'ఆరోగ్యం చెడిపోతుందమ్మా! రెస్టు తీసుకో. వచ్చేయేడు చూద్దాంలే' అని తండ్రి బుజ్జగించాడు. ఆ సమయంలో యింట్లోవారంతా పరమశత్రువుల్లాగా కనిపించారు అన్నపూర్ణకి. కానీ చివరకి తండ్రి మెత్తబడ్డాడు. మద్రాసుకి రైలెక్కుతూ తన ఆదర్శమేదో సగం ఫలించినట్లే మురిసిపోయింది అన్నపూర్ణ. పైకి నవ్వుతున్నా తమ్ముడి ముఖంలో జెలసీ, బంధువుల ముఖంలో ఉక్రోషం, తల్లిముఖంలో దిగులు, తండ్రికళ్లలో కూతురు సుఖపడాలనే కాంక్ష అన్నపూర్ణ మనసుని కలచివేశాయి.

అన్నపూర్ణ జీవితంలోని మొదటి అధ్యాయం హాస్టలు, కాలేజీతో ప్రారంభమయిందని చెప్పవచ్చు. తోటి విద్యార్థి బృందం, లెక్చరర్లూ ఆమె అంటే చాలా యిష్టపడేవారు. కాలేజీ వార్షికోత్సవాలలో గ్లోపాడేది ప్రార్థనగీతాలుపాడేది. కొందరు విద్యార్థినులతో మటుకు అంతగా కలవలేకపోయేది. విద్యార్థులను గురించి వారు రహస్యాలు మాట్లాడుకున్నా, క్లాసులు ఎగసి షికార్లు కొట్టినా ఆమెకి నవ్వొచ్చేది. ఇద్దరు పురుషులు కలసినప్పుడు స్త్రీలను గురించి చనువుగా మాట్లాడుకుంటారా? ఎంతో గంభీరంగా వుంటారు. కానీ ఆడవాళ్ళకుండే బలహీనతే అది. ప్రేమ, ప్రేమంటూ చప్పున కన్నీళ్ళు పెట్టుకుంటారు; అనుకునేది.

తోటి విద్యార్థులతో కలసి ఎక్స్కర్షన్లకి వెళ్లేది. అందరితో కలసిపోయి చక్కటి స్నేహాలు ఏర్పరుచుకునేది. కానీ విద్యార్థినులు స్వేచ్ఛగా తిరిగినంత మాత్రాన కొందరు చులకనగా చూడటం, క్లాసు జరుగుతున్నంతసేపూ అమ్మాయిలను గురించి ఏవో వేదాంతాలు అనే కొందరు లెక్చరర్ల తాపత్రయం ఆమెని కలవరపెట్టేవి. ఎందుకో ఆమె ఆశించిన మాధుర్యం కనపడలేదు ఆ విద్యార్థి జీవితంలో.


బి. ఏ. పూర్తవగానే ఉద్యోగం చెయ్యాలని సంకల్పించింది. తలితండ్రులని మద్రాసు రప్పించుకుంది. 'ఉద్యోగమెందుకు? పెళ్లి చేసేసుకో' అన్నారు చాలామంది. 'ఆ అమ్మాయికేం తెలుస్తుంది. మీరు చూసి చెయ్యండి' అని కొందరు అన్నపూర్ణ తండ్రిని మందలించారు. ఆ మాటలు వింటుంటే అన్నపూర్ణకి నవ్వు వచ్చింది. తనకి పెళ్లి ఒకరు చెయ్యటమేమిటి? తనకు పతి కావాలనుకుంటే దానిని మరొకరు వెతకడమేమిటి? ఆమాత్రం తనకున్న తెలివితేటలూ అవకాశాలూ తనకి లేవా అనుకుంది.

పెళ్లి అంటే జీవితంలో ఒక కెరియర్ గా పరిగణించే స్త్రీజాతి వరాన్వేషణవిషయంలో జాగ్రత్తగా ప్రవర్తించటమే శ్రేయస్కరమనీ, 'ఎడ్వెంచర్' మొదలెడితే అపాయానికి గురి అవగలరనీ అన్నపూర్ణకి స్ఫురించలేదు. స్త్రీల వైవాహిక జీవితాన్ని గురించీ, వ్యక్తి వికాసాన్ని గురించీ ఏవో ఆశయాలు నిర్మించుకుంటూ అన్నపూర్ణ జీవితంలో రెండో అధ్యాయంలోకి ప్రవేశించింది.

ఒక ఆఫీసులో ఉద్యోగం దొరికింది. 'నీకు తండ్రి లేడా? బాల వితంతువువా?

మీ కుటుంబం చాలా ఫార్వర్డుగా వుంటుందా?' అని కొందరు ప్రశ్నలవర్షం కురిపించారు. తన కుటుంబంలోని పెద్దలకు ఉన్నతాశయాలు, ఆదర్శాలు వున్నాయనీ అందుకే తనకి అటువంటి అవకాశాలు లభించాయనీ గర్వంగా చెప్పుకునేది. ఆ విషయాలు ఆమె అంతరాంతరాల్లో గర్వ కారణంగానే వున్నా, ఎందుకో విసుగు, రోషము, వాతావరణంతో సమన్వయించుకోలేని నిస్సహాయత ఆమెని బాధించేవి.

ఇంట్లో ఒకపూట ఆలస్యంగా లేస్తే 'అది ఎక్కడ వుద్యోగం చేస్తోంది' అనేది అమ్మమ్మ. 'ఎందుకే అలా చిక్కిపోతున్నావు? ఏమండీ! దీనికేమైనా టానిక్కు యిప్పిద్దురూ! మరీ బలహీనం అయిపో



★ అందని ఆదర్శాలు ★


తోంది. అమ్మాయి! ఆరోగ్యం విషయం చూచుకో రేపు పెళ్ళి......' అని దీర్ఘాలు తీసేది తల్లి. ఆ అలంకరించుకోవటం అలంకరణ అనే మాటలు వింటుంటే అన్నపూర్ణకి తలగొట్టేసినట్లనిపించేది. "ప్రపంచంలో స్త్రీలు తమ పాత్రలను సక్రమంగా నిర్వహించాలంటే పురుషులని సంతుష్టపరచడం కోసం అలంకరణ అనేదిమాని వేయాలి. నేనే గనుక ఒక స్త్రీగా జన్మిస్తే, స్త్రీ కేవలం పురుషుడి ఆనందంకోసం సృష్టింపబడిందన్న భావాన్ని ఎన్నటికీ అంగీకరించను" అన్న బాపూజీ వాక్యాలు జ్ఞప్తికి వచ్చేవి.

ఇంట్లో ఆమె కోసం స్నేహితులు అతిథులు వచ్చినప్పుడు తమ్ముడు విసుక్కునేవాడు. తండ్రి అదోలా చూచేవాడు. అమ్మలక్కలు విచిత్రంగా చూసి దూరంగా జరిగేవారు. ఆ చిన్న చిన్న సంఘటనలు అన్నపూర్ణ మనసుని కలతపెట్టేవి కావని చెప్పవచ్చు. కానీ అందరిలాగా లేకుండా కొత్తగా జీవించాలనే తన ఆదర్శానికీ పరిస్థితులకీ సమన్వయం కుదరకపోతే, దానిని ఎదుర్కొనే మనోనిబ్బరం లేక గిలగిల్లాడేది. ఆ ఆరాటాన్ని అర్థం చేసుకునేందుకు యింట్లో ఒక్క అక్కగానీ చెల్లాయిగానీ వుంటే బాగుండుననిపించేది. 'మరి అక్కడే వుంది స్త్రీ పురుషులకి తేడా!' అనేది అంతరాత్మ.


ఆ సంఘర్షణలమధ్య నలిగిపోతూ, విచిత్రంగా కనపడే అన్నపూర్ణ తత్వం చాలా మందికి అంతు చిక్కలేదు. ఆమెకు పరిచయమైనవ్యక్తులలో కొందరు ఆమెను గౌరవించేవారు. పైకి తియ్యగా మాట్లాడినా కొందరు 'అదోరకం మనిషి' అనుకునేవారు. ఆ భావాలు చూచాయగా బహిర్గతమయేవి. అవి అర్థం చేసుకోలేనంత అమాయకురాలు కాదు అన్నపూర్ణ. కానీ ఏదో మొండితనంతో అవన్నీ పట్టించుకోకుండా తిరిగేది. ఆడవాళ్ళు వట్టి పిరికివారనీ, కొన్ని పనులకి తగరనీ హేమ్మతగ్గులతో మాట్లాడితే భరించలేకపోయేది. ఆ చిల్లరభావాలని పోగొట్టాలనీ స్త్రీలు పురుషులతో సమాన ప్రతిపత్తిని కోరాలనీ వాదించేది. కొందరు మైత్రిని వదిలిపెట్టారు. కొందరు తప్పించుకు తిరిగేవారు. అలా అన్నపూర్ణ జీవితం ఒక ఎడారిలా తయారయింది.

ఒక రోజు బజారు వెళ్ళి తిరిగి వస్తుంటే ఎరుగున్న వ్యక్తి కనిపించాడు. చీకటిపడుతోంది. బస్సుదాకా దిగబెడతానని కూడా అన్నాడు. అన్నపూర్ణకి అలాటి 'గార్డియన్సు' ను చూస్తే చెడ్డ చిరాకు... కానీ అతను 'సంరక్షిస్తాను' అనికూడా నడుస్తుంటే సంతోషం కలిగింది. కాస్సేపైన తరువాత బీచికి పిలిచాడు. అన్నపూర్ణ సరే నంది. నిరాకరించటానికి ఆమెను ఆత్మాభిమానం వెనక్కి లాగింది. రావనటము కేవలం తనమీద తనకే నమ్మకం లేదని నిరూపించటమే అనుకుంది. దొంగసాకులు చెప్పి సిగ్గుభీరువయిద్దామనిగానీ నాలుగు చివాట్లు పెడదామనిగానీ ఆ క్షణంలో ఆమెకు అనిపించలేదు. తన 'సంస్కారానికి' అనుగుణంగా ప్రవర్తించాను కదా అనుకుంటూ అతన్ని అనుసరించింది. కానీ తెలిసినవాళ్ళు కనిపించగానే అతను దాక్కోవటానికి ప్రయత్నించటము, ఏదో భయంగా మాట్లాడటం ఆమె గమనించక పోలేదు. అతని మాటల్లో, నవ్వులో ఏదో అసహజభావం కనిపించింది. అతని ప్రవర్తనలో పెద్ద లోపం లేకపోయినా, అన్నపూర్ణ ఒక స్త్రీ అని మరచిపోయి మసలలేకపోయాడు. ఆరాత్రి అన్నపూర్ణకి నిద్రపట్టలేదు. తన ఆదర్శాలన్నీ ఏమయిపోతాయో, ముందు తన పరిస్థితిలో మార్పు వస్తుందో రాదో అనే అనుమానం కలిగింది.

అన్నపూర్ణకి తండ్రి సంబంధాలు వెతకాలని సంకల్పించాడు. ఆమె అడ్డు చెప్పలేదు.



ఆమెలోని ఉత్సాహం అప్పటికి సగం అంతరించిపోయింది. కానీ ఆ వచ్చిన వాళ్ళు వేసే ప్రశ్నలూ, ఉద్యోగం మానె య్యాలనే పరతూ ఆమెని చికాకు పరిచాయి. తనకు నచ్చిన వరుణ్ని తానే వెతుక్కోవాలనుకుంది. ఆమెలో అలాటి భావం కలిగించిన వ్యక్తిని యింటికి తీసుకు వెళ్ళింది. అందరికీ పరిచయం చేస్తుంది. తండ్రి పెద్దగా సంతోషం కనబరచక పోయినా నిరుత్సాహపడలేదు. రెండుమూడు సార్లు మాట్లాడి స్నేహంగా మసలినంతలో అన్నపూర్ణకి అతని తత్వం బోధ పడదు. అతని అభిప్రాయాలు, అభిరుచులు తెలియకపోతే తన దాంపత్య జీవితమంతా దుఃఖమయంగా తయారవవచ్చు



ఆనందముగానున్న కుటుంబముయొక్క చిత్రము!


ప్రతి చిరునవ్వులో ఒక గాథ వుంది. ప్రత్యేకం, నా కుటుంబం ముఖాలందుగల ప్రకాశమాన చిరునవ్వులలో. అయితే, ఇవ్వాళ నేను ఫోటో తీస్తున్నప్పటిలాగ ఆరోగ్యముగానున్న కుటుంబం కాదు లోగడ. కొద్ది మాసాల క్రితం నా భర్త తరచుగా జబ్బు పడుతుండేవారు. అందుచేత రాబడి తగ్గింది. దాన్నిమించి నా ముగ్గురు బిడ్డలూ చిక్కిపోతుండేవారు, కులాసాగా లేరు. వాళ్ల టీచరుతో అకస్మాత్తుగా జరిగిన సంభాషణవల్ల ఈ యవస్థ అంతటికీగల కిటుకు తెలిసింది. నా మనోబాధంతా చెప్పాక ఆమె ఈలా అన్నది: 'నా స్వంత ఊహకు క్షమించాలి. మీరు వాడే వంట క్రొవ్వుతో సంబంధించి యుండేమో ఈ సమస్య?'

చాల ఖరీదైన విడిగా అమ్మే శ్రేష్టమైన క్రొవ్వుపదార్థములను కొంటున్నాను అని చెప్పాను; సందేహం పోగొట్టే సమాధానం అని అనుకొన్నాను. ఆమె తక్షణం ఇలా జవాబిచ్చింది: 'విడి క్రొవ్వుపదార్థాలు ఎంత మంచివైనా మురికి చేతులు, ఈగలచేత ఎల్లప్పుడూ తాకబడుతాయి. అంటే అవి అపరిశుద్ధమై జబ్బును తీసుకొనివస్తుంది.'

వెంటనే డాల్డా వనస్పతిని కొనమని ఆమె సలహా ఇచ్చింది. ఎందుకంటే, ముందు, ముఖ్యంగా, డాల్డా ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఏ పురుగులూ సీలుచేయబడ్డ డబ్బాలో చొర బడలేవు, డాల్డా వనస్పతిని తయారుచేయువారు శ్రేష్టస్థితి కలిగేవరకూ డబ్బాను బైటకు పోనీయరు.

ఆమె చెప్పింది నిజం అని నాకు నమ్మకమైంది. వెంటనే మా కుటుంబం డాల్డాతో వండిన పదార్థములంటే ఇష్టపడుటకు మొదలుపెట్టారు. ఆహారమునుండి డాల్డా తీసుకొనివచ్చు సహజ రుచులంటే వారికి మిక్కిలి ఇష్టము. గాలి చొరకుండా సీలుచేయబడ్డ డబ్బాలలో డాల్డా వనస్పతిని కొనుటవల్ల అది ఎల్లప్పుడూ పరిశుద్ధమైనది, తాజాది, ఆరోగ్యకరమైనది, అని నమ్మొచ్చు. డాల్డా వనస్పతి నా కుటుంబాన్ని రోజంతా, సుఖంగా, ఆరోగ్యంగా, సంతుష్టిగా, యుంచుతున్నదని ప్రత్యక్ష నిదర్శనంగా ఈ ఛాయా చిత్రాన్ని భద్రపరుస్తాను. నా ఛాయా చిత్రంలాంటిది మీకు కావాలంటే మీ ఆహారాన్నంతా డాల్డా వనస్పతితో వండండి. ఇవ్వాళే ఒక డబ్బాను తీసుకొనండి. 10 పౌన్లు, 5 పౌన్లు, 2 పౌన్లు, 1 పౌను మరియు ½ పౌను డబ్బాలలో అమ్మబడు చున్నది. డాల్డాలో ఇప్పుడు విటమినులు ఎ,డి యున్నవి.

మంచి వంట క్రొవ్వును
యెన్నుకొనుట ఎలాగ?
ఉచిత సలహాకు ఇవ్వాళే క్రింది
అడ్రసుకు వ్రాయండి:
ది డాల్డా అడ్వైసరీ సర్వీస్
పోస్ట్ బాక్స్ నంబరు 353, బొంబాయి 1



చెట్టుతోనున్న
డబ్బాకై చూడండి


డాల్డా వనస్పతి

వంటకు దివ్యమైనది—ఖర్చు తక్కువ

HVM. 220-X52 TL



గోదారి తల్లికి చెంగల్వపూదండ.



—ఫొటో : జి. రామమూర్తి, మద్రాసు.


★ అందని ఆదర్శాలు ★

అందుకని ఏ నిశ్చయానికీ రాలేక జాగారం చేస్తుంది. నాలుగు నెలలు గడచిపోతాయి. అన్నపూర్ణకి అతని తత్వం అప్పుడప్పుడే కొంచెంగా బోధపడుతుంది. వదిలించుకోవటానికి తంటాలు పడుతుంది. అతనితో పరిచయం, ఒకరి భావాలొకరు తెలుసుకోవాలని పడిన తాపత్రయం అన్నపూర్ణ మనసులో ఒకరకంగా హత్తుకుపోయాయి. ఆ 'పర్యవసానాన్ని' వెంటనే దిగమింగుకోలేకపోతుంది. ప్రపంచాన్ని దులుపుకు తిరగలేకపోతుంది. 'అతనికేం మొగాడు! ఆడవాళ్లయిన తరువాత సర్దుకుపోవాలి గాని ఈ ఆశయాలేమిటి? అభిరుచులేమిటి? అయినా అలా మనుష్యులని కనిపెడదామని ఎన్నాళ్లని తిరుగుతావు? మా కాలంలో యివన్నీ వుండేవా?' అంటారు పెద్దవాళ్లు. అతను మట్టుకు స్నేహితులతో హుషారుగా కబుర్లు చెబుతూ 'పాపం! ఆ అమ్మాయి హృదయం నాకోసం తపించిపోతోంది. పెళ్ళి చేసుకుందామనే అనుకున్నాను. కానీ మా అమ్మ వట్టి చాదస్తపు మనిషి. పెళ్ళికి ససేమిరా ఒప్పుకోనంది' అన్నాడు. అలాటప్పుడు సంబంధం తప్పిపోవటమే మంచిదని స్నేహితులు అభినందించారు. అన్నపూర్ణకి మటుకు పురుషులతో అలా పరిచయం చేసుకుని స్నేహంగా మసలటం, కొన్నాళ్ల తరువాత వివాహం చేసుకో సంకల్పించటం ఆచరణయోగ్యం కాదని ఆప్తులు కొందరు మందలించారు.

తనకు న్యాయంగా సత్యంగా తోచిన భావాలని అన్నపూర్ణ ఎప్పుడూ విశ్వసించేది. కాని వాటిని తుదంటా ఆచరించే మనోనిగ్రహాన్ని కోల్పోయింది. తోటికుటుంబాలలోని అమ్మాయిల్లాగా ఆమె జీవితం ఒక ఒరవడిలో నడవలేదని తల్లి కళ్ళనీళ్ళు పెట్టుకున్నప్పుడు, బాహ్యప్రపంచంతో తన జీవితం అతకక సుడిగుండాలు ఏర్పడినందుకు అన్నపూర్ణ చాలా విచారించేది. ఆమె జీవితంలో ఎగుడుదిగుళ్లు వుండకూడదని ఎప్పుడూ ఆశించలేదు. వాటిని ఉత్సాహంతో దాటుకుపోయి మిగతా వారికి దారి చూపాలని కోరుకుంది. కానీ అంతకంతకూ పరిస్థితులు విషమించి అవరోధాలు ఏర్పడుతూనే నీరసించింది. తన చుట్టూ ఎవరో కొన్ని తీగెలని అల్లారనీ వాటిని ఛేదించితేగానీ మంచి రోజులు రావనీ అనుకుంది.

ఆ తర్వాత అన్నపూర్ణకి మామూలుగా పెళ్ళయింది. వివాహంముందు భర్తని ప్రేమించటానికీ, అర్థం చేసుకోవటానికీ, 'ఆశయాలలో సమన్వయం' కుదర్చటానికి ఆమె శ్రమపడలేదు. సంపాదించే మొగుడు, ఒక యిల్లూ వుంటే శాంతి దానంతటదే కలుగుతుందనుకుంది. కానీ 'నీకేం తెలీదులే, ఎంత చదువుకున్నా ఆడదానివేగా!' అని భర్త జాలించినప్పుడు ఆమె హృదయంలో అగ్నిజ్వాలలు ప్రజ్వరిల్లేవి. అతనికి కావలసినట్లు ఆమె అలవాట్లనీ, అభిరుచులనే గాకుండా భావాలని కూడా మార్చుకోవలసి వచ్చింది. ఆ సమయాలలో అన్నపూర్ణ తీవ్రమైన మానసిక ఆందోళనకి గురి అయేది. అంతేకాదు, అతన్ని సంతోషపరచటానికి అణకువ అభినయించవలసి వచ్చినా, తేలతనం నిరూపించవలసి వచ్చినా చచ్చేంత సిగ్గుతో కుంగిపోయేది. ఇంతకీ అన్నపూర్ణ ఒక సామాన్య స్త్రీగా మారిపోయింది. ఉత్సాహం తొణికిసలాడే యువతుల్ని చూస్తే తన చరిత్ర జ్ఞప్తికివచ్చి నవ్వుకుంటుంది.

అన్నపూర్ణ జీవితాన్ని కొందరు విషాదాంతమంటే అనవచ్చు. ఆమెలోని సహజశక్తులు ఉత్సాహము నశించటానికి కొంతవరకు సామాజిక పరిస్థితులు వాతావరణం మాట నిజమే. కానీ ఆ అపజయానికి ఆమె దౌర్బల్యంకూడా కొంత కారణమే. అన్నపూర్ణ జీవితంలో కొన్ని ఆదర్శాలని నిర్మించుకుంది. కానీ వాటికనుగుణంగా జీవించలేకపోయింది. సమాజంలో కొన్ని ఆశయాలు ఫలించి మార్పు రావాలంటే వ్యక్తులమధ్య పరస్పర సహకార సమన్వయాలుండాలనీ, ఆసాధన కొరకు ఎన్నో కష్టాలని ఎదుర్కోక తప్పదనీ ఆమె గ్రహించలేకపోయింది. అంతే కాదు, అవి కార్యరూపం దాల్చటానికి కొంతకాలం పడుతుందని ఊహించలేక



వనితాలోకం

పలుబడి

(పెద్దకథ)

జి. పార్వతి

1

శర్మగారింట్లో యిల్లాలు పోవటంతో సంసారంలో కొంత మార్పు వచ్చింది. అదంతా మానవకల్పితం కాకపోయినా అలా జరిగి తీరాల్సివుంది కూడా. ఈ మార్పుతో పెద్దకోడలు అండాళమ్మకి కొంత బాధ్యత, గౌరవం తోడుగా ఏర్పడ్డాయి. మామగారు తన ప్లీడరీ పట్టా చేతిలోపడ్డ తరువాత ఆ యిల్లు, అందులో ముఖ్యగదివిడిచి ఎప్పుడూ కదలలేదు. యిప్పుడలా కాకుండా పన్నెండో రోజునే తన పుస్తకాల బీరువా, దస్తావేజులతోసహా మేడమెట్ల గది పక్కగదిలోకి మార్చేశారు. పెద్దకోడలు ఈ మార్పుకు కాదనలేకపోయింది. పైగా తనే యింటిని నడపాలంటే ఆమాత్రం స్థానం కావాలిగా...! అత్తగారు అంత త్వరలో చనిపోతుందని తెలిస్తే తన ప్రేమరాసి అయిన లలితనిగురించి ఏం చెప్పివుండేదో కాని, అదంతా అనుకోకుండా జరిగిపోయింది. లలితకి యిదంతా అర్థంకాక పోయినా "అమ్మ" అని ఒక్కసారి ఎవ రైనా పిలవనిస్తే తనివితీరా పిలవా లనిపించింది.

"అమ్మా! చిట్టితల్లీ, పెద్ద ఒదిన ఎలా చెప్తే అలా వినమ్మా, మారాం చేయకు, అమ్మ మాట తలపెట్టకు తల్లీ..." అని విలపించాడు తండ్రి.

పెద్దన్నగారు లలిత తల నిమురుతూ "బుజ్జిగాడితో ఆడుకుంటూ ఖులాసాగావుండాలి చెల్లీ. మరి బడికి వాడ్ని తీసుకుపోతూండు" అన్నాడు, యింక పోయిన తల్లిమాట దిగ మింగుతూ. ఇంతమందీ వూరడిస్తున్నా ఆవేళకిమటుకు లలితకి అన్నం, నీళ్ళు ఎక్కలేదు. రాత్రి పలవరింతలన్నీ అమ్మమీదే... అండాళు ఖంగారుపడి లలితని తన ఒళ్ళో పడుకోబెట్టుకుంది. ఆ రాత్రి ఎలా గడిచిందో ఆ భగవానుడికే ఎరుక...

తల్లిపోయినమర్నాడు పెద్దమరిది చిన్న మరిది మెడ్రాసునుంచి, గుంటూరునుంచి దిగారు. వాళ్ళు వచ్చి చేయగల్గింది లేదుకాని ఏదో తృప్తికోసంమాత్రమే వచ్చిన చుట్టాలతోసహా పదిరోజులదాకా అండాళు ఎడా తెరిపి లేకుండా నడుంకట్టి పనిచేసింది. వచ్చినవాళ్లు వెళ్ళింతరువాత విశ్రాంతిగా నాల్గురోజులు గదిలో మంచంమీదనుంచి లేవలేదు. వంటచేసేమనిషి పనిమనిషివున్నా కూడా మరోకుర్రాణ్ణి బుజ్జిగాడికోసం కావాలని నూకాలుతో చెప్పింది. చెప్పిందే తడవుగా సాయంత్రం నూకాలు కుర్రాడ్ని చెయ్యట్టుకుని ఎదట నిలబెట్టింది. కుర్రాడ్ని ఓమారు ఎగాదిగా చూసి "పేరేమిట్రా కుర్రాడా?..." అని అడిగింది. బెదురుగా చూస్తూ "భీముడంటారండి" అన్నాడు. "భీ...ము...డా!...సరిపోయింది. పేరైతే బాగుందికాని, చంటిపిల్లాడ్ని జాగ్రత్తగా ఆడించి కాస్తంత బజారు పని చేయుగలవురా" అని అడిగింది వ్యంగ్యంగా. కుర్రాడు బొటకనవేలు నేలకు రాస్తూ ఏం చెప్పాలో తెలియక తల గోక్కున్నాడు. నూకాలు నవ్వాపుకుంటూ "ఏటోనండమ్మా, సిన్నోడు గట్టిగా ఏటేనా అంటారేమోని బయపడుతున్నాడండి. అయినా అంతా మీసిత్తం. డబ్బులయి ఆలమ్మ తిమితంగా అమ్మగోరితో మాటాడతానని సెప్పమన్నదండి" అంది. తరవాత కుర్రాడ్ని గదమాయిస్తూ "అరేయి, మీ అమ్మా నువ్వూ ఆలోచించుకొని రేపట్నుంచి పనిలోకి రారా" అని తన పనిలో నిమగ్నమయింది. కుర్రాడు ఓసారి యిల్లంతా కలయచూసి భయంగా "యెల్తానండి" అని వెనక్కి తిరిగి వెళ్ళిపోయాడు. అండాళు అతన్ని పరిశీలనగా చూసి మనసులో ఏదో నిశ్చయించుకుంది.

మర్నాడు తెల్లవారింది తడవుగా నూకాలు నెత్తిన పత్తిగిన్నె తీసి అంట్లగట్టు మీద పెట్టి కుర్రాడ్ని నూతిలో నీళ్లుతోడి బిందె నింపమని ఆజ్ఞ యిచ్చింది. అండాళు బుజ్జిగాడ్ని చంక నేసుకుని "ఓ భీముడూ, నువ్వు నూకాలుకు ఎసిస్టెంటుగా కుదరలేదు తెలుసా!..."అని కుర్రాడ్ని భీముడికి వప్పచెప్పి కాఫీలదగ్గర కెళ్లింది. నూకాలు తిక్కన సహంనీళ్ళు తోడిపోసుకుంటూ "ఏటో యీపనంతా ఎప్పటికి కాను ఏయేలకి యింటి కెల్లను" అని కష్టంగా గొణుక్కుంది.

2

అండాళు యింటినంతనీ తన అధీనంలోకి తెచ్చుకుందుకు ఆట్టే కాలం పట్టలేదు. ఇంటి యాజమాన్యం అంతా స్వహస్తాలతో నడుపుతూండటంచేత యిదివరకున్న బద్ధకం శరీరానికున్నా ఆలోచనలో మాత్రం వుండటానికి వీలులేకపోయింది. తెల్లారినదగ్గర్నుంచి రాత్రి పదిగంటలదాకా, అంటే వంటావిడ వంటింటి తాళం అప్పగించేదాకా తనకి విడుపులేదు.

ఆవేళ వంటావిడ తలపట్టుకునే పనిలోకి వచ్చింది. అండాళు "ఎందుకండీ అలా వున్నారు?" అని తీక్షణంగానే ప్రశ్నించింది. ఆ ప్రశ్నలో అధికారం, కోపం కన్పిస్తున్నాయి. కాఫీ కుంపటిదగ్గర చతికిల బడుతూ "నా దరిద్రం అలావుండగా ఈ శరీరస్వాస్థ్యంకూడా సరిలేదు తల్లీ, కాఫీతాగుదామని డబ్బా ఎత్తేసరికి అందులో పొడుం ఎలా అయిపోయిందో

పోయింది. అందుకే కొన్ని ప్రమాదాలని ఎదుర్కొనే ఆత్మబలాన్ని కోల్పోయి జీవితాన్ని విషాదాంతం చేసుకుంది. ఉత్సాహవంతులైన ఆదర్శవాదులని చూసి నవ్వుతుంది. అన్నపూర్ణలాటి స్త్రీలంతా స్వశక్తితో వారి జీవితాలను సుఖవంతం చేసుకోగలరనటం సాహసమే కావచ్చు. కానీ కాలక్రమేణా చిక్కులు తొలగిపోయి అన్నపూర్ణవంటి స్త్రీల జీవితాలు శుభప్రదం కాగలవని ఆశించవచ్చు.

★

ఈ ప్రసిద్ధిగాంచిన క్రీములు మీ చర్మమునకు సరిగా అనువైనవి

మీ పరిసరాల శీతోష్ణస్థితికీ తగినవి।

అద్భుతమైన యీ రెండు పాండ్స్ సౌందర్య సాధనలు వాడండి. అవి మీ చర్మమునకు సరిగా అనువైనవి. ఈ రెండూ శీతోష్ణస్థితుల బాధల నుండి మీ ముఖమునకు రక్షణ నిచ్చి, మీ చర్మమును నిర్మలముగ మరియు మృదువుగ ఉంచును.



పొడిగాలిగల శీతోష్ణస్థితి మీ ముఖ కాంతిని పాడుచేయునపుడు — పాండ్స్ కోల్డ్ క్రీమ్ మీకు అవసరము. దానిలో నున్న విశేష నూనెలు చర్మమునకు ఉపశమనము నిచ్చి తీక్షణమైన ఎండ, వడగాడ్పులతో అది వాడిపోకుండా కాపాడును.



మీ చర్మము సహజముగ జిడ్డుగాయుంటే లేక వేడి చెమ్మగల గాలిలో జిడ్డుగా అవుతూ ఉంటే — పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్ వాడండి. ఎంతో తేలికగా మరియు మంచువలె నున్న ఈ క్రీమ్ రోమరంధ్రాలను అడ్డిన జిగటను. నిర్జీవమైన రక్త కణములను అడ్డము తీసి. మీ ముఖమునకు సౌమ్య రక్షణ నిచ్చును.

పాండ్స్ క్రీమును ప్రతిదినము తప్పక వాడండి. కొన్ని రోజులలో మీ చర్మము ఎంతో మనోహరముగ, నవనవలాడేలా ఉండుట మీరు చూడగలరు — అనుభవించగలరు కూడ।



ప్రపంచములో సౌందర్యరాణులు వాడే క్రీములు



పాండ్స్

కోల్డ్ క్రీమ్

వ్యానిషింగ్ క్రీమ్


9947


★ ఏలుబడి ★

తెలీదు. ఆ ముండ అది నా కోడలు ఎలా అయిందో నాకే తెలీదు. ఎంత విడ్డూరం కాకపోతే డబ్బాడు పొడుం నాలుగురోజులలో సరి అనిపిస్తుందిటండీ!" — అని కాఫీ గిన్నె కేసి ఓరగా చూసింది. అండాళు నవ్వుతూ "అవన్నీ చెప్పకండి యిలాటివి, విడ్డూరాలు కాకపోయినా అనుభవించి తీరాల్సిందే" అని బుజ్జిగాడి పాలగ్లాసుతో కొలిచి వేరే అట్టే పెట్టింది. ఆ గ్లాసులో కాఫీ తనకే నని గ్రహించటానికి అట్టేసేపు పట్టలేదు వంటావిడకి. ఇంక యీ కాఫీ తంతు సమంగానే నడిచిందని లేవబోతూండగా మామగారు కాఫీగ్లాసుతో ప్రత్యక్షమయారు. "ఏమిటి" అన్నట్టు చూసింది కోడలు. "అమ్మాయి! రేపట్నుంచి యీ కాఫీలో పాలు, పంచదార కొంచెం హెచ్చించి డికాక్షన్ తగ్గించమ్మా, ఏమిటో...యీ కాఫీ మానాలని అనుకున్నా మానలేను" అని గ్లాసు క్రింద పెట్టాడు. వంటావిడ గబగబా అయ్యగారి గ్లాసులో కాఫీ ఆయన కోరికప్రకారం పాలు పంచదార వేసి అందించింది.

మధ్యాహ్నం భోజనాలదగ్గిర బుజ్జిగాడి ఏడ్పు, లలిత పెంకితనం అండాళుకి భరించ శక్యం కుండా ఉంది. కోపంతో మొహం కందగడ్డవుతోంది. "అమ్మ లలితా!... నువ్వు కొంచెం పెంకితనం మానాలి కానీ చారులో కొత్తిమీరి ఎందుకు వేయలేదని అంత మురాంచేస్తే ఎలాగమ్మా..." అని మాత్రం అనగల్గింది. వంటావిడ ఒకసారి ముక్కు ఎగబీల్చి "యింతకీ ఆ కరివేపాకు అమ్మేది రాకపోతే ఏం చేస్తుందమ్మ ఒదిన? రేపు యివాల్టిది కూడా కలిపి పెద్దకట్ట పుడికించి అట్టే పెడతా" అని సముదాయించింది. లలిత కంచం ముందుకు తోసేసి వెళ్లి గదిలో మంచం మీద బోర్లపడి వెక్కి వెక్కి ఏడ్పు ప్రారంభించింది. అండాళ్లు నిర్ఘాంతపోయి లలిత వెళ్ళినవైపు చూస్తూవుండిపోయింది. "ఇలాటివన్నీ ఆ తల్లే భరించాలి కాని, యీ పైన కొట్టినా, మందలించినా ఒదినగారి మాయాం అంటా"రని వంటావిడ చారు గిన్నె తీసికెళ్ళింది.

అండాళు బుజ్జిగాడ్ని కూడా మర్చిపోయి అలానే ఆలోచిస్తూ కూర్చుండిపోయింది. గదిలో తన భర్త మాటలు, లలిత గొంతు అస్పష్టంగా వినబడ్డాయి. ఇంతలోనూ రంగారావు ప్లీడరు దుస్తులతో లేవచ్చి "ఏయి, కాస్త దాన్ని సముదాయించి ఏదో నచ్చచెప్పరూ" అని అండాళు మొహంలోకి చూశాడు. అండాళు బుజ్జిని చంక వేసుకుని "ఆ చెప్పేదేదో మీరే చెప్పి చూడండి, నే వేగా పైదాన్ని" అంటూ నీళ్ళతో పిల్లాడి చెయ్యి కడగటానికి వెళ్ళింది. లలిత చెయ్యి బలవంతంగా పట్టుకుని తల నిమురుతూ "ఒదిన ఏదైనా అన్నా





వామనగుంటలు ఫోటో: ఎస్. రామకృష్ణ.


★ ఏలుబడి ★

నాతో చెప్పాలి గాని, నువ్వు కోపగించుకుంటే ఎలాగ" అన్నాడు. వంటావిడ వంటింట్లోంచి యివతలకొచ్చి "బాబుగారూ!......నన్నడగండి చెపుతాను, యిందులో ఎవరి తప్పూ లేదు. చారులో కొత్తిమిరి వేయకపోవటం నా తప్పు. లేకపోవటం ఆ అమ్మి తప్పు" అని లలిత కేసి ఈర్ష్యగా చూసింది - అదంతా తనమీద పెట్టుకుని కోడలుతో మంచిగా ఉందామన్న భావనతో.

లలిత వెక్కుతూ "లేదు అన్నాయి! అమ్మ నాకిష్టమని రోజూ చారులో కొత్తిమిరి అట్టే పెట్టేదికదా...అమ్మ లేకుండా చూసి ఈ ముసలావిడ, ఒదిన నన్ను ఎందుకు ఏడిపించాలి? అమ్మ వుంటే......" అని ఏడుపు అందుకుంది.

నిజంగా అన్నగారి గొంతులో ఏదో అడ్డుకుని మాట పెగలనీయలేదు. ఒక్కసారి పదేళ్ల పిల్లని బుజాన వేసుకుని వీపు తట్టుతూ "లల్లీ!...యింకెప్పుడూ అలాటి లోటు రానీదు ఒదిన. నువ్వు అమ్మని గురించి ఏమీ అనబోకమ్మా...వినలేను" అంటూ లలితని నిద్రపుచ్చాడు. తరవాత కోడ్డుకు పోతూ "ఒసేయి, నేను చెప్పే విషయం కాకపోయినా చెప్పవలసివచ్చింది. చూడు దానికి ఏవిధమైన అన్యాయం జరగకూడదని చెప్తున్నా..." అని యింక గుటకతోనే పూర్తి చేయగల్గాడు. ఆండాళు బాగా అతని కేసి చూసి "నావల్ల యిక ముందు రాదని దృఢంగా నమ్మండి, నేను ఈ యింట్లో ఏ ప్రాణీ కష్టం లేకుండా వుండాలనే ప్రయత్నిస్తా..." అని ఆపేసింది... [ఇంకా ఉంది]

★



సంగీతం: ఉత్తరహిందూస్తానీ పద్ధతులు

వంగల వాణీబాయి

హిందుస్తానీ సంగీతం విన్నవారు, "ధృపద్" లనీ, "ధమారు" లనీ, "తరానా" లనీ, "హోరీ" లనీ, "ఖ్యాల్" లనీ, ఇన్నిరకాల ఫక్కీలు వినే ఉంటారు. అన్నీ రాగధోరణిలో పాడే పాటలే గదా, ఈ వేరు వేరు పేర్లేమిటో, ఎందుకట్లా పిలువబడుతున్నాయో, తెలుసుకొన్నారా?

మన కర్ణాటక సంగీతంలోనూ, కృతులనీ, కీర్తనలనీ, వర్ణములనీ, గీతములనీ, జావళులనీ, ఎన్నో ఉన్నాయే, అట్లాగే ఇవీ అనుకోండి. కాని ఏ పద్ధతి పాటని ఏమంటారో, ఎందుకట్లా అంటారో తెల్సుకొందాము.

1. ధృపద్:—ధృపద్ లనే పాటలు అక్బర్ చక్రవర్తి కాలంలో, గ్వాలియర్ సంస్థానంలోని రాజామాన్‌సింగ్ అనే, ఆయన ద్వారా ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఇది అతి నిదానంగా విలంబిత కాలంలో, గంభీరమైన కంఠముతో పాడేవారట. ఈ పాటలో నాలుగు భాగాలుంటాయి. వాటిని స్థాయి, అంత్రా, సంచారి, అభోగ్, లని అంటారు.

ఇప్పటికిన్నీ ఇవి పాడుతూనే ఉంటారు.

2. "హోరీ":—హోరీ లేక హోలీ అనే ఈరకం పాట సాధారణంగా హోలీ పండుగకే (అనగా ఉత్తర హిందుస్థానములో వసంతాలు, రంగులు జల్లుకునే ఒక పెద్ద పండుగ ఇది మార్చి నెలలో వస్తుంది). వేళాకోళాలు చేసుకుంటూ, రంగులు జల్లుకుంటూ పాడే రకం పాట. కాని ఇప్పుడు ఈ పాటలను కూడా అవే అర్థభావాలతోనే, శాస్త్రీయ సంగీతం పాడేవాళ్లుకూడా, చక్కని రాగ, తాళాలతో పాడుతున్నారు. ఇది ఎక్కువగా, ధమార్ తాళంలోనే, అనగా 14 మాత్రలు గల తాళంలోనే, మంచి కట్టుదిట్టాలతో పాడుతూఉంటారు.

దీని ముఖ్యరీతి (*Feature*) ఏమంటే, పాడినదాన్నే మళ్లీ త్రిప్పి త్రిప్పి పాడుతూ, అనేక కాలాలలో, వేర్వేరు కళలు సంగతులు చూపిస్తూ అందుకోవడమే.

3. ఖ్యాల్:—ఇది ఉర్దూభాషలోని శబ్దము. ఖ్యాల్ రెండురకాలుగా పాడ్తారు. "బడాఖ్యాల్" లనీ, "ఛోటాఖ్యాల్" లనీ. ఉత్తర హిందుస్తానీ సంగీతంలో ఇప్పుడు ఎక్కువగా ప్రచారంలో ఉన్నవి ముఖ్యంగా ఇవే.

దీని *Style* తమాషాగా ఉంటుంది. అందుకే ఇట్లాంటి పేరు వచ్చిందేమో!

ఈ రకంపాటల ఉత్పత్తి, వాటి ప్రారంభదశయొక్క సమయములవిషయంలో కొంచెం భేదాభిప్రాయాలున్నాయి. అయినా, ప్రస్తుతం మనకు దొరకిన గ్రంథాల ననుసరించి తెలుస్తున్నదేమంటే, మొఘల్ సామ్రాజ్యంలో షెర్‌షా రాజాయొక్క కాలంలో, వారిసంస్థాన గాయకులుగా ఉన్న సదారంగ, అదారంగ, అనే గాయకులు వీటిని మొట్టమొదట ప్రారంభం చేశారనీ, అప్పటి నుండీ వాడుకలోనే ఉన్నవనీ, తెలుస్తున్నది. మరికొందరు విద్వాంసులు ఇది హామీర్ ఖుస్రూ అనే ఆయన ప్రారంభం చేసినాడనీ వాదన చేస్తారు.

ఏది ఎట్లాఉన్నా, ఇప్పుడు హిందూస్తానీ సంగీతంలో, ముఖ్యంగా శాస్త్రీయ సంగీతానికి ప్రమాణంగా ఉన్నట్లు అంగీకరింపబడినది ఈ "ఖ్యాల్"లే.

బడాఖ్యాల్ అంటే అతి నిదానంగా "విలంబిత" లయలో పాడేది. 'ఛోటా ఖ్యాల్' అంటే, కొంచెం తొందరలో ధృత్ లయలో పాడేది.

వీటిని సాధారణంగా మొదటిచరణం కొంత పాడి, ఇదే మొదటిముక్కను అందుకొంటూ రాగాలాపన చేస్తూ, అనేక కళలను చూపుతూ, త్రిప్పి త్రిప్పి పాడుతారు.

మన కృతుల్లో పల్లవి, స్వరాలు వేస్తున్నట్లు వీరు రాగాన్నే, అకారరూపములోనే విస్తారము చేస్తూ పాడతారు. మంచి శాస్త్రయుక్తంగా పాడేవారు వారి కళలను చూపుతూంటే, ఆనందంగా ఉంటుంది. "తాన్"లు వెయ్యడమే వీటిలోని ప్రత్యేకత లేదా విశిష్టత. వీటిని సాధారణంగా, తిల్‌వాడా, చేతాళ్, ఏకతాళ్, ఆధాచేతాళ్, అనే తాళాలలోనూ, త్రితాళ్ లోనూ ఎక్కువగా పాడుతూ ఉంటారు.

4. టప్పా:—టప్పా అనే రకంపాటలు శృంగార రసానికి సంబంధించినవిగానే ఉంటాయి. వీటిని మొదట్లో పంజాబులోని ఎడార్లలో ఒంటెలను నడిపేవారు సరదాగా పాడుకునేవారని తెలుస్తోంది. వాళ్లు చాలా మోట సరసంగా పాడేవారట! వాటినే, లక్నోకు చెందిన షోరీ, వాజీద్ అలీషా కాలంలో కొందరు వాటిని కొంచెం నాజూకు (*refine*) చేసి ప్రచారంలోకి తీసుకువచ్చినట్లు తెలుస్తున్నది.

5. ఠుమ్రీ:—ఇవి కూడా 'టప్పా'ల వలెనే శృంగారరస భావాన్ని కనబరుస్తూనే ఉంటాయి. కాని వీటిని పూర్తిగా టప్పా ఫక్కీలో గాక, కొంచెం మార్పు చేసి "ఖ్యాల్" ఫక్కీలో పాడేటట్లు అయోధ్య నవాబు వాజీద్ అలీషాయే ప్రారంభించి ఆవిధంగా పేరుమార్చి ప్రచారంలో పెట్టినాడని తెలుస్తున్నది.

టప్పాలు, ఠుమ్రీలు, ఘజల్‌లు, ఇవన్నీ కూడా ఇంచుమించు ఒక జాతికి చెందినవే అని చెప్పవచ్చును. ఇవి ముఖ్యంగా లక్నో, బెనారసుల్లో ఎక్కువ వాడుకలో ఉన్నాయి.

6. తరానాలు:—ఇది మన ప్రక్కల పాడే తిల్లానాలవలెనే ఉంటాయి. వీటిలో మాటలు, భావాలు, అర్థము ఏమీ లేకుండానే, త, న, రి, న, తోంత, ద్రితోం, నాద్రి, అనే శబ్దాలతో నిండిఉంటాయి. ఇవి సరియైన పద్ధతిలో పాడటానికి మంచి సంగీత జ్ఞానం కావాలి. అసలు మొట్టమొదట్లో ఇవి ఎందుకు, ఏ కారణంచేత ప్రచారంలోకి వచ్చాయి, అంటే, అమీర్ ఖుస్రూ అనే అతను మనదేశానికి వచ్చినప్పుడు మన సంగీతంమీద ఎంతో అభిలాషగలవాడై, మన గాయకులు పాటల్లో వాడే పెద్ద పెద్ద సంస్కృత పదాలను ఉచ్చరించడం అతనికి కష్టసాధ్యమై, తానే స్వయముగా శబ్దాలను అర్థరహితముగా వదిలేసి, త, న, రి, న, అనే శబ్దాలతో పాడ నారంభించినాడనీ, అప్పటి నుండీ ఇది 'తరానా' అనే పేరుతోనే ప్రచారానికి వచ్చిందనీ చెప్తారు.

7. భజనలు:—ఇవి భక్తిరసమైన, మధురమైన పాటలు. మీరాబాయి, తులసీదాస్, సూర్‌దాస్, కబీర్‌దాస్, భజనలనీ, ఇంకా ఎన్నో మీరంతా వినేఉంటారు. వీటిలో భక్తిరసంతో నిండిన భావాలే ముఖ్యం. రాగానికి అంతగా ప్రాధాన్యత ఇవ్వనక్కరలేదు. ఇవి ఇంటింటా ప్రతివారూ నిత్యం పాడుకుంటూనే ఉంటారు. ఇవి వింటూంటే రాగజ్ఞానం లేనివారినికూడా, ముగ్ధులను చేసి, ఆకర్షింప చేస్తాయనటానికి సందేహం లేదు.

వేర్వేరు రాగాలకు — వేర్వేరు సమయాల ప్రకారం పాడవలసినదిగాకూడా సిద్ధాంతీకరించబడింది. మన ప్రక్కల అంతగా సమయాన్ని పాటించకనే పాడుతూఉంటారు. ఇక్కడ అట్లాకాక, ఉదయము పాడే రాగాలను మధ్యాహ్నముగాని, సాయంత్రముగాని పాడరు.

వేర్వేరుగా వాటివాటికి నియమించబడ్డ సమయాల్లోనే పాడుతూ ఉంటారు. ఇవిగాక కొన్నిటిని "సంధిప్రకాశ" రాగములు అనికూడా అంటారు. అనగా సూర్యోదయ సమయము, సూర్యాస్తమయ సమయాల్లో పాడే రాగాలు. సమయానుసారం నియమించబడ్డ ప్రకారం పాడితే, రక్తిగట్టి, యింపుగా ఉంటుందని నమ్మకం. ★

చెల్లాయి

కవిరావు

అమ్మా! మన చెల్లాయి
అల్లరి పిల్లేమె
వివరమెరుగదు పట్టి
వెఱ్ఱి బాగులదేమె?
    అమ్మా! మన చెల్లాయి...

మట్టిబెడ్డలు పోసి
చిట్టి పిడతలలోన
పట్టొట్టి అన్నాలు
వండి వడ్డించితే,
  మేమంత అల్లాగె
  మెదలకను కూర్చుంటె
  'అన్న' మని గబగబా
  మన్ను తింటుందేమె?
    అమ్మా! మన చెల్లాయి...

'అ, ఆ' అని రెండు
అక్షరాలను రాసి
దిద్దుకొమ్మంటేను
దిక్కులను చూస్తుంది,
  తలక్రిందుగా త్రిప్పి
  పలకపై బలపముతో
  పిచ్చిగీతలు గీసి
  పాడుచేస్తుందమ్మ!
    అమ్మా! మన చెల్లాయి...

ఆటలో మే మేదో
'అమ్మ, అమ్మ'నుకొంటె
నిజముగా నమ్మింది
నీవు వచ్చావంచు,
  అందరకు తెలుసు అది
  అమ్మ కాదని, కాని
  'అమ్మేది?' అని చెల్లి
  అటు నిటూ చూస్తుంది
    అమ్మా! మన చెల్లాయి...

చందజామున పిల్ల
లందరము పందుకొని
'చందమామా! రావె
జాబిల్లి ర'మ్మంటె,
  అది చూచి చెల్లాయి
  'దిగిరాదేఁ?' అంటుంది
  అందుకోవచ్చునని
  అనుకొంది కాబోలు
    అమ్మా! మన చెల్లాయి...

వీధిలో దీపికల
వినువీధి తారకల
తారతమ్యము కూడ
తనకు తెలియదు, పైగ
  'పగలు చుక్కలు యెందు
  కగుపించ' వని, యిట్లె
  వింత ప్రశ్నలు వేసి
  విసిగించి వేస్తుంది
    అమ్మా! మన చెల్లాయి...

'రాము' అంటే మేము
'లాము' అంటుందమ్మ
ఎంత చెప్పిన వినదు
పంత మేమో కాని
  కసరుకొనినే నపుడు
  కనులెఱ్ఱ చేసితే
  పరిహాసమని పైగ
  'పకపకా' నవ్వింది
    అమ్మా! మన చెల్లాయి...

[ఆధారం: టాగోర్]

పెద్దకథ:

★ వాసు చదువు ★

(గతసంచిక తరువాయి)

8

పట్నంలో స్నేహితులంటేనే భయపడేవాడు. అందుకే మొదటి సంవత్సరం వింతవ్యక్తిలా అందరికీ దూరంగా తిరిగేవాడు. కాని సెకెండుఫారంకి వచ్చిం తరువాత తప్పించుకోలేకపోయాడు. తెలివైన వాడన్న ప్రతీతి రావటం వల్ల యెంతో మంది వాసుతో స్నేహం చెయ్యాలని వుబలాట పడుతుండేవారు. కాని అందరికీ అది సాధ్యం కాలేదు. వకీలుకొడుకు రాజు, డాక్టరు మేనల్లుడు సీతారాం, మాత్రం వాసుతో స్నేహంచెయ్యటంలో విజయం పొందారు. వారే రానురాను విడవని స్నేహితులయ్యారు కూడా. కాని—

వాళ్ళతో కల్సి పోతున్నందుకు అప్పుడప్పుడు వాసు సిగ్గుపడుతుండేవాడు. ఎందుకూ అంటే, వాళ్ళదుస్తులతో తన దుస్తులు సరిపోల్చుకున్నాడంటే వాసుకే అసహ్యమేస్తుంది. వాళ్ళు రెండురోజులకే దుస్తులు విడుస్తుండేవారు. కాని వాసు వారం రోజులకి కాని దుస్తులుమార్చేవాడు కాదు. ఏంచేస్తాడు? వాళ్లలా యెలా మార్చగలడు? మార్చే తాహతులేదు ... వాళ్ళంటే శ్రీమంతుల బిడ్డలుఅని తనలో తనే సమాధానపడేవాడు. మొదట్లో యీ విషయమై మానసికంగా బాధ పడినా, తరవాత అలవాటు పడి పోయాడు.

రాజు, సీతారాంలకి వాసు నిజ పరిస్థితి తెలుసు. ఆర్థికంగా వాసు తమ తాహతుకి సరిపోడని తెలుసు. అయినా వారి హృదయాలు నిష్కల్మషమైనవి. ధనికుల హృదయాలు కావు. హృదయం మంచిదవుతే బాహ్యవేషం యెలావుంటే నేం? అనేవారు.

వాసు ధనిక వర్గంతో స్నేహం చెయ్యటం కామేశానికి కన్నుకుట్టినట్టయింది. తల్లి సీతాలక్ష్మితో వున్నవీ, లేనివీ కొన్ని చాడీలు వాసుపై చెప్పాడు... తనతో తిరిగేందుకు వాసుకి చిన్నతనమనీ, తన మొహం చూస్తే పెడమొహం పెడతాడనీ, ధనవంతులతో స్నేహం చేశానని గర్వపడుతుంటాడనీ, యింకేమేమో చెప్పాడు. కొడుకుచెప్పిన వన్నీ అక్షరాలా నిజమనుకుంది సీతాలక్ష్మి. ఆమెలో అగ్నిపై ఆజ్యం పోసినట్టుగా మరింత అసూయ ప్రజ్వరిల్లింది వాసుపై.

ఓనాడు వాసు, రాజు, సీతారాం కలిసి నదిఒడ్డుకి పోయారు. ఆ నిర్జన ప్రదేశంలో కూర్చున్నారు ముగ్గురూ. వాసు పాడతాడని రాజుకి తెలుసు. ఒక పాట పాడమన్నా రిద్దరు స్నేహితులూను. బలవంత పర్చారు. పాడక తప్పింది కాదు. ఓ చిన్న పాట శ్రావ్యంగా పాడాడు వాసు. రాజు, సీతారాంలు ఆశ్చర్యపోయారు వాసు అంత బాగా పాడినందుకు. తిరిగి వచ్చేస్తున్నప్పుడు సినిమాహాలు ప్రక్కనుండి రావటం తటస్థించింది. అప్పుడు ఆడుతున్న 'సంసారం' సినీమా చూడాలన్న వాంఛ కలిగింది రాజుకి. తన అభిప్రాయాన్ని సీతారాంకి తెలియజేశాడు రాజు. ఇద్దరూ పోదామంటే పోదా మను కున్నారు. కాని వాసుమాత్రం నిరసన చూపాడు.

"ఏమిటి వాసూ! ఎప్పుడూ యింతేనా? సినీమా చూడకుండా యెలా వుంటున్నావో అర్థం కాకుండా వుంది" అన్నాడు రాజు. వాసు నవ్వాడు.

"ఇది ఓ నిషాలాంటిది. చవి చూస్తున్నకొద్దీ ఆసక్తి యెక్కువౌతుంది ... చూడాలని వుంటే వీలుండొద్దూ?" అన్నాడు వాసు మంచి కుర్రాడిలా.

"నువ్వలా గంటావని నాకు తెలుసు వాసూ! కాని యేంచేయను నువ్వన్నట్టు యిది ఓ నిషాయే... ఈ ఒక్కసారికి నీకు నిషా అయి పోదుగా" అన్నాడు నవ్వుతూ సీతారాం.

"నిషా మాటకేంగాని, నేనింట్లో చెప్పలేదు సీతారాం" తను భయ

★ వాసు చదువు ★

పడుతున్న విషయాన్ని స్పష్టంగా చెప్పేశాడు.

"చెప్పకపోతేనేం...మళ్లీ 9 గంటలకి తిరిగి పోతాంగా"

"అదికాదు సీతారాం...నేనున్నది పరాయివాళ్ల. యిల్లు స్వంత యిల్లయితే ఫరవాలేదు. ఇప్పటికే మొన్నో అంటుంటారు. వాళ్ల నడక్కుండా సినీమాకిపోతే వూరుకుంటారూ?" అన్నాడు వాసు.

"అదేమిటి వాసూ! యిలా జడిసి తిరిగితే మరీ నెత్తినెక్కుతారు." అన్నాడు రాజు కాస్త వుద్రేకంగా.

"నీకు తెలీదు రాజూ..." అంతే అనగలిగాడు వాసు. ఏదో చెప్పాలనుకున్నాడు కాని, అభిమానం అడ్డొచ్చింది.

"ఈ ఒక్క రోజూ రావోయ్- ఒకసారి నిశ్చయించుకున్న తరవాత మళ్లీ మనసు మార్చుకుంటే చికాగ్గా వుంటుంది. మాష్టారుగారింటికి వెళ్లానని చెప్ప కూడదూ?" అన్నాడు సీతారాం వుపాయం చెప్తూ.

వాసుకి అబద్ధం చెప్పటం అంటే మహాభయం. వీలయినంతవరకూ నిజం చెప్పటానికే ప్రయత్నిస్తుంటాడు. "అసలు విషయమే చెప్పేద్దాం - అబద్ధమాడ్డం ఎందుకు గాని..." అని మధ్య సంశయార్థంగా ఆపేశాడు వాసు. కాని అన్న పదానికి అర్థం దొరకలేదు తక్కిన యిద్దరికీ. బహుశా డబ్బులు లేకేమో, సంశయిస్తున్నాడనుకున్నాడు రాజు.

"కాని యేమిటి వాసూ! డబ్బులు తేలేదా?" అన్నాడు. నిజానికి వాసుదగ్గర డబ్బులు కూడా లేవు. అయినా ఆ 'కానీ' అన్న మాట అందుకనలేదు. ఇంకా భయం వుండనే వుంది సీతాలక్ష్మి యేమంటుందోనని.

"ఫరవాలేదులేవోయ్ — మేం వున్నాంగా." అన్నాడు సీతారాం.

"నాకోసం మీరు టిక్కెట్ కట్టడం నాకిష్టంలేదు సీతారాం" అన్నాడు వాసు.

"అలాగంటే మన స్నేహానికర్థమేముంది వాసూ" అన్నాడు రాజు. వాసు మరి మాట్లాడలేకపోయాడు.

* * *

వాళ్లిద్దర్లో యెవరో ఒహరు వాసుకోసం టిక్కెట్టు కొన్నారు. అదీ రూపాయి పావలా టిక్కెట్. వాసుకిదేం నచ్చలేదు సరిగదా, బాధ కల్గించింది. సినీమా చూడకపోతే పోయెగాని పరాయివాళ్ల పైసాతో చూచియేం లాభం? అన్న అభిమానం అతని ఆలోచనకి తట్టింది. కాని యేం చేస్తాడు? వాళ్లంతగా పట్టుపట్టి రమ్మంటే—

వాసు సినీమా చూస్తున్నాడేగాని, మనసులో సీతాలక్ష్మి యేమంటుందోనన్న భయం పీక్కుతింటోంది. ఉత్సాహం అన్నది అతనిలో లేకపోయింది. ఏవో సన్నివేశాల్లో అందరూ నవ్వుతూ వుంటే వాసు కూడా నవ్వేసేవాడు బాధగా. ఇంటర్వల్ అయింది. వాసుని యిద్దరు స్నేహితులు చెరో చేయి పట్టుకుని కాఫీహోటలికి నడిపారు. మొదటే బాధపడుతున్న వాసుకిది మరింత నొప్పి కలిగించినట్టయ్యింది. తనేదో వాళ్లకి బాకీ పడ్డట్టుగా భావించి బాధపడ్డాడు.

సినీమా పూర్తయింది. ముగ్గురు బయటికి వచ్చారు. రాజు, సీతారాం ఒహారివెనుక ఒహరు వాసుని ప్రశ్నలడుగుతున్నారు. 'ఎలావుంది సినీమా?' 'బావుందా?' 'పాటలెలా ఉన్నయ్?' 'హీరోయిన్ బావుంది కదూ?' యిలాంటి వెన్నో కాని వాసు తన మనసులో వున్న అభిప్రాయాలు అప్పుడు వెల్లడి చేయలేకపోయాడు. 'ఎప్పుడు యిల్లు చేరుకుంటానా, యింట్లో పరిస్థితులు యెలా వుంటాయో' అన్న వే అతని మెదడులో పనిచేస్తున్నయ్. సినీమా బాగానే వుందన్న జవాబు మాత్రం యివ్వగలిగాడు. వాళ్లిద్దరు కూడా అట్టే ఒత్తిడిచెయ్యలేదు. తరువాత యెవరి యింటికి వాళ్లు త్రోవతీశారు.

వాసు యిల్లు చేరుకునే సరికి తొమ్మిదిన్నరయింది. భయంతో కాళ్లు వణుకుతున్నయ్. మెల్లగా అడుగులు వేసుకుని యింట్లోకి పోయాడు. కామేశం గదిలో కుర్చీపై చదువుతున్నట్టు పుస్తకం చేతులో వుంచుకుని నిద్రపోతున్నాడు. సీతాలక్ష్మి మధ్యగదిలో పడుకునుంది. ఇంకా నిద్ర పట్టలేదుగామోసు యిటూ, అటూ ఒత్తిగిలుతూంది. విశ్వం అరుగుమీద చదువుకుంటున్నాడు కునుకు పాట్లతో. ఏంచేయాలో తోచలేదు వాసుకి. ఆ సమయానికి మేనత్తలు వూళ్లో లేకపోయినందుకు యెంతో చింతిం

చాడు. చదువుతున్న విశ్వం దగ్గరికొచ్చి కూర్చున్నాడు.

"వంటగదిలో వడ్డించాం - తిన మనరా విశ్వం..." అంది సీతాలక్ష్మి విసురుగా మంచంమీది నుంచే. విశ్వం చెప్పకుండానే అర్థం చేసుకున్నాడు వాసు. ఆమె మాటల్లోయెంత కరకుదనం వుందో వాసుకి తెలీక పోలేదు. మెల్లగా వంటగదికి పోయి చప్పుడు కాకుండా తినిలేచాడు. ఏదో అర్థం కాని ఆవేదన వాసుమనసులో నొప్పి కలిగిస్తూంది. ఒంటరిగా కూర్చుని ఆలోచిస్తున్నాడు.

సీతాలక్ష్మి వంటగది చక్క బెట్టుకుందుకు చరచరా వచ్చింది. ఆమె కోపంగా వుందని వూహించ గలిగాడు వాసు.

"రాత్రి పదిగంటలవరకూ యీ యింట్లో భోజనాలు పూర్తికావు... ఏ జన్మలో ఋణపడివున్నామో గాని యిప్పుడు అనుభవిస్తున్నాం" అంది గట్టిగా. తరువాత యింకేమో లోలోన గొణుక్కుంది గాని వాసు కవి వినిపించ లేదు.

ఆమెమాటలు వాసు హృదయంలో అంకుశాల్లా నాటుకు పోయాయ్. ఆత్మాభిమానం లేని చచ్చులా నోరుమూసుకున్నాడు. ఏం చేస్తాడు? తనలో తప్పుంది. ఆమె యెన్నన్నా, యెన్ని తిట్టినా, పడాల్సిందే!


"ఇంత రాత్రివరకేం చేస్తున్నావ్ వాసూ?" చివరకు అడక్కుండా వుండలేకపోయింది, సీతాలక్ష్మి. వాసు ఆమె కేకకి త్రుళ్లి పడ్డాడు.

"సినీమాకి వెళ్లేనక్కయ్యా" చెప్పలేక చెప్పాడు వాసు.

"ఔనుమరి...నాకు తెలుసు. నీకిప్పుడు స్నేహితులు, సినీమాలు, యెక్కువయ్యాయ్. ఎందుక్కావూ? అడిగే మనిషి, అడ్డుపెట్టేవాళ్లు యెవరైనా వుంటే కదూ!" అంది కోపంగా.

వాసు కివి అగుపించని అంకుశాల్లా గుచ్చుకున్నయ్. మాట దురుసు లేకపోబట్టి సరిపోయింది. లేకపోతే యేమనేవాడో! ఎదురించి మాట్లాడ్డానికి ధైర్యం లేకపోయింది. తన తప్పిదాన్ని ఒప్పుకోక తప్పింది కాదు.

"నేను వద్దంటే, నన్ను బలవంతంగా స్నేహితులు తీసికెళ్లారక్కా. నీకు చెప్పిపోయేందుకూడా సమయం లేకపోయింది. మరెప్పుడూ ఇలా వెళ్లనక్కా..." అని ప్రాధేయపడుతూ చెప్పాడు వాసు.



ఫొటో కోసం పోజు
—డి. రామలింగేశ్వరరావు.

★ వాసు చదువు ★

"మాటలు నేర్చావు...ఏ పెద్ద వాళ్లయినా మాటలకి నీ దగ్గర పనికిరారు. నిన్ను నా నెత్తిమీదికి తెచ్చిపెట్టారు ... ఎవళ్ల దేం పోయింది? అనుభవిస్తున్నది నేను కదూ!" అంది కాస్త పెద్దకంఠంతో. అంతవరకు నిద్రలోవున్న కామేశం లేచి గదినుండి వచ్చాడు.

"సినీమా కేనా అమ్మా వెళ్లాడూ?" అడిగేడు, అక్కడికి తనే మహా బుద్ధిమంతుడిలా.

"కానురా...అదే అడుగుతున్నా...కనీసం చెప్పిపోతే యేం పోయిందీ, అని" అంది సీతాలక్ష్మి కొడుకువేపు తిరిగి.

"అబ్బే! ఆయనెందుకు చెప్తాడు? చెప్తే చిన్నతనం కదూ! పెద్దపెద్ద స్నేహితులు దొరగ్గా మనం యెందుకు పనికొస్తాం" అన్నాడు కామేశం తన కసితీరేట్టుగా.

వాసు చిన్నబుచ్చుకున్నాడు. ఇంక వాదించి లాభం లేదనుకొని నోటికి తాళం వేశాడు. తన తప్పి దాన్ని మౌనంగా ఒప్పుకొన్నాడు. ఆరోజు యెంతోసేపు లోలోన కుమిలిపోయాడు.

9

మరుచటి రోజు వాసు క్లాసుకి పోయాడేగాని అదోలా వుండటం గ్రహించాడు రాజు. అతని హృదయంలో యేదో తుఫాను చెలరేగిందనుకొన్నారు. సాధారణంగా పిల్లల హృదయపు లోతులు పిల్లలే కనుక్కోగలుగుతారు.

"ఏం వాసూ! అదోలా వున్నావ్? మీ అక్కయ్య యేమన్నా అన్నదా?" అడిగేడు రాజు.

"అనివుంటుంది. లేకపోతే యెప్పుడూ కలకల్లాడే ముఖం యెందుకిలా వుంటుంది?" అని తాళం వేశాడు సీతారాం.

తన కష్టసుఖాలు తెలుసుకొనే ఆప్తులు పట్నంలో వీళ్లిద్దరే నేమో ననుకున్నాడు వాసు అప్పట్లో; అతని కళ్లు నీళ్ల పర్యంతమయ్యాయ్.


"నేను మొదటే చెప్పానుకదూ రాజూ! మా అక్కయ్య నడిగిరాలేదని. ఎన్నో చీవాట్లు పెట్టింది. చీవాట్లతో సరిపోయిందా, మనసుని బాధపెట్టే మాటలెన్నో అంది. పోనీ పెద్దవాళ్లన్నందుకు అట్టే బాధపడలేదు కాని, కామేశం కూడా మరికొన్ని వెటకారపు మాటలాడి తల్లి శౌర్యాన్ని రెట్టించాడు." అన్నాడు వాసు బొంగురుపోయిన కంఠంతో. అంతవరకూ యిల్లాంటి విషయాలెవ్వరితోనూ చెప్పలేదు వాసు. ఇప్పుడు చెప్పక తప్పిందికాదు.

"మేం మొదట అనుకొన్నదే.. అయితే నువ్వేమన్నావ్?" అన్నాడు సీతారాం.

"ఏమంటాను? నోరు మూసుక్కూర్చున్నా. వాళ్లెన్నన్నా జవాబివ్వలేదు." బాధగా చెప్పాడు వాసు.

"నువ్వు మరీ ఊరకపోయావు వాసూ! నీ జాగాలో నేనున్నాను కాదు... ఏం చేసేవాణ్ణో...!" అన్నాడు రాజు తన ఆధిక్యత కనబరుస్తూ. "నాలాంటి పరిస్థితుల్లో వుండి నువ్వా ఆ జాగాలో వుంటే నాకంటె అధికం నువ్వేం చెయ్యలేవు రాజూ! నీ పరిస్థితిలో, నే నుంటే, పరాయివాళ్ల యింట్లో చదువుకు నేందు కొందుకుంటాను చెప్పు?" యేదో పరమరహస్యాన్ని విప్పి విపులంగా చెప్పినట్టు చెప్పాడు వాసు.

అర్థం చేసుకొన్న రాజు, సీతారాం, ఒకారి ముఖం ఒకారు



చూసుకొన్నారు. ఒక్క నిట్టూర్పు విడిచారు.

"నిజమే వాసూ! ఇప్పుడంతా అర్థమయ్యింది. మరేం బాధపడకు. భగవంతుడే వున్నాడు" అన్నాడు రాజు ధైర్యం చెబుతూ. అంతకంటే యెవరు మాత్రం యేం చేయగలరు?

ఇంతలో మాష్టరు వచ్చారు. మళ్లీ యధావిధిగా చదువు ప్రారంభమయింది. టైం అయిపోయింతరువాత స్కూలు విడిచిపెట్టారు. అందరూ ఒహార్నాహారు పెట్టుకుంటూ పోతున్నారు. వాసు రాజు, సీతారాంలమధ్య నడుస్తున్నాడు. వాళ్ల పక్కనుండే కామేశం ఒంటరిగా తొందరగా అడుగులు వేసుకొంటూ పోతున్నాడు.

"ఏమిటోయ్ కామేశం యింత తొందరగా పోతున్నావ్? ఇంకేమైనా చాడీలు చెప్పటానికి మిగిలిపోయాయేమిటి?" అన్నాడు రాజు నవ్వుకుంటూ. వాసువద్దని మధ్యలో మొఱపెట్టుకొన్నా వినిపించుకోలేదు. సీతారాం ఫక్కున నవ్వాడు. కామేశం కాలుకాలినపిల్లిలా మరింత జోరుగా నడుస్తూ గుడ్లు పెద్దవిచేసి వాసువేపు క్రోధంగా చూశాడు. వాసు బిక్కచచ్చిపోయాడు అప్పటికే. అంతా అరువు బ్రతుకతనిది.

వాసు యిల్లుచేరుకునేసరికి, కామేశం తల్లితో యేమిటో వాదిస్తున్నాడు. తనగురించే గామోననుకుని మెల్లగా అడుగులు వేసుకొంటూ లోపలికి పోయాడు. వాసు రావటం తల్లీ, కొడుకుల్లో యెవ్వరూ గమనించలేదు. విశ్వం, గదిలో కూర్చుని పత్రిక చదువుతున్నాడు. వాసు రావటంతో పత్రిక మూసేసి:

"ఏమయిందోయ్ వాసూ! మా అన్నయ్య నీమీద పెద్దవుపన్యాసం యిస్తున్నాడు...నీ స్నేహితులచే అవమాన పరిపించావుటకదూ!" అన్నాడు. వాసు అంతకుముందే యీ కల్పన జరుగుతుందనుకొన్నాడు. అందుకే ఆశ్చర్య పడలేదు.

"నే నేమైనా అనిపిస్తానంటే నువ్వు నమ్ముతావా విశ్వం? అసలు నే నతన్ని అవమానపర్చడానికెందుకు ప్రయత్నిస్తాను చెప్పు? రాజు లేడూ...వాడనేశాడు. నే నప్పటికీ వారిస్తూనే వున్నాను...వినిపించుకుంటే కదూ!" అని నిస్సహాయతనీ, నిర్దోషిత్వాన్నీ తెలియబర్చుకున్నాడు వాసు. వాసు సంగతి తెలిసిన విశ్వం యిది నమ్మదగ్గదే అనుకొన్నాడు. కాని తనుమాత్రం యేంచేస్తాడు? వాసుని వెనకేసుకొస్తాడా! అలాగవుతే పేచీ పెట్టుతుందని తెలుసు విశ్వంకి. ఊరుకున్నాడు. ఇంతలో కామేశం రుసరుసలాడుతూ వచ్చాడు గదిలోకి. ఎవ్వరితోనూ మాట్లాడకండా పుస్తకం పట్టుకొన్నాడు. వాసుగది నుండి బయటికి జారుకున్నాడు.

వాసు మనసు స్థిమితంగా లేదు. చీటికీ మాటికీ కామేశం యెందుకట్లా చీదరించుకుంటాడో అర్థం కాలేదతనికి. మనసిచ్చి మాట్లాడని కపటవ్యక్తుల సామీప్యంలో తిరుగుతూండటం కష్టంగానే తోచింది. కాని యేంచేస్తాడు? తనభవిష్యత్తు కోసం చదువుకోవాలి! యెన్ని బాధ లనుభవించినా చదువుకోవాలి!!

మరుచటిరోజే సీతాలక్ష్మి కలకత్తాలో వున్న భర్తకి, మర్దులకి వుత్తరం రాసింది; వాసు ప్రవర్తన యేం బావుండలేదని, రోజుకిరోజు మితిమీరిపోతున్నాడని. ఉన్నవి, లేనివి మరికొన్ని, కల్పించి రాసింది. ఆ సంగతి పాపం వాసుకి తెలీదు. ఓ ఆటబొమ్మలా వాళ్ళేం చెప్తే అది చెయ్యటం, తన చదువు చదువుకోవటం. అంతే! సినిమాలు కూడా మానేశాడు.

వాసు ముందుగానే జాగ్రత్త పడితే బాగుంటుం దనుకున్నాడు. రాజు అన్నమాటలు యెంతవరకు దారితీశాయో, రాజుతో నే చెప్పాడు. కామేశం యింత చుగిలీకోరని, ప్రతిమాట యింట్లో చెప్తాడని యెప్పుడూ అనుకోలేదు రాజు. వాసు బాధపడుతున్నందుకు సానుభూతి చూపుతూ తన దురుసుతనానికి నొచ్చుకుని క్షమాపణ కోరుకున్నాడు. వాసు వాళ్లతో తిరగటం అంతగా లేకపోయినా, రాజు, సీతారాం, మాత్రం వాసు చెలిమిని కోరుతూ అతన్ని విడువలేకపోయారు.

వరహాలు, రత్నాలు, హైపూరు నుండి తిరిగివచ్చారు. సీతాలక్ష్మి అత్తతో వాసుపై తను కలకత్తా రాసిన వుత్తరంలోని సంగతులన్నీ విడమర్చి చెప్పింది. వరహాలు నివ్వెరపోయింది. వాసు ఒహర్ని అవమానపర్చాలని ప్రయత్నిస్తాడంటే ఆమె నమ్మలేకపోయింది. కాని కాస్తయినా నిజం లేకపోతే కోడలు చెప్పదనుకుంది. వాసుని నాలుగు చీవాట్లు పెట్టింది. అంతే కాదు; యిక ముందిలాంటి వేం విన్నా చదువు యెత్తివేయవల్సి

★ వాసు చదువు ★

వస్తుందని భయపెట్టింది. చదువు మాన్పిస్తా మనటంతో వాసు మరీ కంపించిపోయాడు. తను యింత దూరం తలిదండ్రుల్ని విడిచి రావటం యెందుకు! అన్న ఆలోచన తట్టిందతనికి. అప్పట్నుంచి స్నేహితులతో తిరగటం అరుదయ్యింది. తీరికసమయాల్లో యెప్పుడూ యింట్లోనే వుండేవాడు.

10

క్లాసుల్లో పాఠాలు మొదలు పెట్టి నెలరోజులయింది. వాసు ధర్మారావు వస్తాడేమోనని చూస్తూనే వున్నాడు. వస్తే కన్పించడూ మరి...ఏమో, మళ్లీ యేం అవాంతరం వచ్చిందోనని విచారించాడు.

ఓరోజు వుదయం రెండో పీరియడ్లో వాసు, రాజు, సీతారాంతో కలిసి బయటికి వచ్చారు. అప్పటి కింకా మాష్టరు క్లాసుకి రాలేదు. మళ్ళీ వెంటనే తిరిగిపోవచ్చనుకున్నారు. గేటుదాటి బయటకి వస్తూంటే యెదురుగా ధర్మారావు వస్తుండటం చూశాడు వాసు. వాసు ఆనందానికి అంతులేకపోయింది. ఇద్దరూ తృప్తిగా నవ్వుకున్నారు.

"ఏం ధర్మా! యిప్పుడు రావటం?" అన్నాడు వాసు.

"మూడురోజులయింది వాసూ! నీకోసం చూశాను నువ్వు కన్పించలేదు" అన్నాడు ధర్మారావు.

"నువ్వొస్తావని ప్రతిరోజు యెదురుచూస్తున్నా తెలుసా! అం అవుతే యీ సంవత్సరం జాయిన్ అవుతున్నావా?"

"అప్పుడే జాయిన్ అయిపోయాను వాసూ"

"ఏ క్లాసులో...?"

"ఫస్టుఫారంలో"

"అనవసరంగా ఓ సంవత్సరం వ్యర్థమయ్యింది ధర్మా" అన్నాడు వాసు నిట్టూరుస్తూ.

"మరేం చేస్తాంలే..." నవ్వూ ధాన పర్చుకున్నాడు ధర్మారావు.

"ఏం వాసూ! ఒక సంవత్సరం యెందుకు వ్యర్థమయ్యింది?" ప్రశ్నించాడు సీతారాం.


"మా యిద్దరం ఒకే సంవత్సరంలో అయిదో క్లాసు పాసయ్యాం సీతారాం. నేను వెంటనే యిక్కడికొచ్చి జాయినయ్యాను. వీడికి వీల్లేక, యీ సంవత్సరం వచ్చాడు" చెప్పాడు వాసు.

---

101 మందికి మా పోటి నెం. 26 లో బహుమతులు యివ్వబడినవి. *I* వ బహుమతి: (1) సి పాపా నాయక్, చితాల్ద్రుగ్; (2) ఎస్. జి. సింగ్ దత్తా, జమ్మూ; (3) కిశోరి లాల్ శారద, ఫిరోజ్ పూరు; (4) ఎమ్. సిద్ధరామప్ప, బెల్లారి; (5) ఓమ్ప్రకాష్ శర్మ, జలందరు సిటి మరియు 18 మంది; *II* వ బహుమతి 3 రు; *III* వ బహుమతి 71 మంది; మరియు *IV* వ బహుమతి 5 మంది. పూర్తి వివరాలు కోరువారు 4 అణాల తపాలా బిళ్ళలు పంపవలసినది.

గెలవండి **25,000** గెలవండి


రిజిష్టర్డు నెం. 628. పోటి నెం. 28.



సీలు వేసియున్న మా అఫిషియల్ కీ సొల్యూషన్ మెసర్సు. ప్రీమియర్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, మద్రాసు వారివద్ద డిపాజిట్టు చేయబడియున్నది. వారి అధికారముతో అది ప్రకటించబడును ప్రథమ బహుమతి ఆల్ కరెక్టు రు. 12,500. రెండవబహుమతి, మొదటి రెండు లైనులు కరెక్టు రు. 6,500. మూడవ బహుమతి, మొదటి ఒక లైన్ కరెక్టు రు. 3,500. నాలుగవ బహుమతి మొదటి రెండు నెంబర్లు కరెక్టు రు. 2,500 మా కీ సొల్యూషన్ ప్రకారం నిలువుగా, అడ్డంగా యెటైనా వుండవచ్చును.

484

ఆఖరు తేది 27-11-54 ఫలితములు 13-12-54



ప్రవేశ రుసుము ఒక ఎంట్రీకి రు. 1/-; 6 ఎంట్రీలకు రు. 5/-; 14 ఎంట్రీలకు రు. 10/-

సాల్వ్ చేయవలసిన విధానము :– ఈ చదరములో 101 నుండి 116 వరకు గల అంకెలు నిలువునా అయిమూలలా అడ్డముగా ఎటు కూడినా 434 వచ్చేట్లు వేయాలి. ఒక అంకె ఒకమారే వాడాలి. రూల్సు :– సాదా కాగితము మీద ఎన్ని ఎంట్రీలైనా నిర్ణయించిన సొమ్ముతో పంపిన అంగీకరింపబడును. ప్రతి ఎంట్రీకింద, పోటీ పంపువారు తన పేరు అడ్రసు స్పష్టంగా పెద్ద అక్షరాలతోను, అంకెలతోను ఇంగ్లీషులో వ్రాయాలి. సొమ్ము క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డర్లుగాగాని, మనియార్డర్లుగాగాని పంపవచ్చును. మనియార్డరులైనచో మనియార్డరు రశీదులు పోటీ యెంట్రీల వెంట పంపవలెను. ప్రతి మనియార్డరు ఫారములోని కూపనులో సొమ్ము పంపువారు తన పేరు, అడ్రసు ఇంగ్లీషులో వ్రాయవలెను "వసూలునుబట్టి బహుమతుల సొమ్ము మారుచుండును." ఈ పోటీలో మేనేజరు తీర్మానము ఆఖరు చట్టబద్ధమైనది. 0.4.0 స్టాంపులు పంపిన పోస్టులో ఫలితముల లిస్టు పంపబడును. మా ప్రత్యేక రూల్సు, షరతులు బాగా తెలిసినవారే పోటీలో పాల్గొనవలెను.

THE RAISING COMPETITIONS No. 28, 28 (3), Thandavaraya Gramani St., MADRAS-21.

"అయినా యేంపోయిందిలే! పునాది దిట్టంగా వుంటుంది" అన్నాడు రాజు చిన్నగా నవ్వుతూ.

"ఎలాగో సమాధాన పడాలి మరి" నవ్వుతూనే అన్నాడు వాసు.

"వస్తాను వాసూ" బయలుదేరాడు ధర్మారావు.

"సరే...గాని సాయంకాలం స్కూలు విడిచాక గేటుదగ్గరుండు. మా యింటి కొద్దువుగాని..." అన్నాడు వాసు. అలాగే నన్నట్టుగా తలూపుతూ పోయాడు ధర్మారావు.

"చిన్నతనం నుండి అరమరల్లేకండా మెలగుతూ వచ్చాం మా యిద్దం — చాల మంచి కుర్రాడు. అసూయలేదు — నిష్కల్మషమైన మనసు" అన్నాడు వాసు యిద్దరు స్నేహితులవేపు చూస్తూ.

"మనిషిమాటల్లోనే కన్పిస్తుంది" అన్నాడు రాజు.

"ఇప్పు డెక్కడికి పోతాం — చాలసేపయింది, తిరిగి క్లాసుకిపోతే కావుంటుంది" అన్నాడు వాసు. సరేనన్నారు తక్కిన యిద్దరూ. ముగ్గురూ తిరుగుముఖంపట్టి క్లాసులోకి పోయేసరికి మాష్టరు భయంకర సింహంలా కుర్చీలో కూర్చున్నాడు.

"ఎక్కడికిపోయారోయ్, త్రిమూర్తులు?" అన్నాడు మాష్టరు భీకరంగా. వాసుకాళ్లు వణికినయ్. రాజు, సీతారాం వాసు మొహం చూశారు.

"స్నేహితుడు కలిశాడండీ! అతనితో మాట్లాడుతూ ఆలస్యమయిందండీ?" అన్నాడు వాసు వినయంగా.

"మీ రిద్దరేంచేస్తున్నార్రా?" గద్దించాడు మాష్టరు, రాజు, సీతారాంవేపు చూస్తూ. మూగవాళ్లలా యిద్దరూ వూరుకున్నారు. ఎందుకూరుకున్నారో వాసుకి అర్థంకాలా.

"వాడివెంట తిరుగుతున్నారు కదూ! కావుంది - త్రిమూర్తిస్వరూపాలు; మీరిలాపోతే నాకేంగావాలిగాని, వాసు రోజురోజుకి చెడిపోతున్నాడు. చదు వెగ్గొట్టుతున్నాడు కూడా" అన్నాడు మాష్టరు. తనపై మాష్టరుకి దురభిప్రాయం యేర్పడినందుకు స్తంభించిపోయాడు వాసు. ఎదురిచ్చి మాట్లాడలేక పోయాడు. మళ్ళీ మాష్టరే అన్నాడు.

"కృష్ణారావుగారితో చెప్పాలి వాసు విషయం...కూర్చోండోయ్...యెందుకలా గుడ్లు మిటకరిస్తూ నిల్చుంటారు" అన్నాడు మాష్టరు. ముగ్గురూ యెవరిజాగాలో వారు కూర్చున్నారు. వాసుకిప్పుడు భయం పట్టుకుంది - కృష్ణారావుగారితో చెప్తానన్నారు. ఒకవేళ చెప్తే యితనికి తనపైవున్న ఆ కాస్త అభిమానం పోతుందనుకున్నాడు. అనుకున్నాడేగాని యేం చేస్తాడు? తన రోజులు బాగులేవనుకుని సమాధానపడ్డాడు. లేకపోతే యింట్లోనూ, స్కూల్లోనూ ఒత్తిడి యెందు కధికమౌతుంది?

మధ్యాహ్నం సరిగ్గా అన్నం తినబుద్ధి పుట్టింది కాదు. వదిలేస్తే యేమనుకుంటారోనని బలవంతంగా తిన్నాడు. మధ్యాహ్నం స్కూలు విడిచిపెట్టగానే ధర్మారావుకి చెప్పిన విధంగా గేటుదగ్గర చూశాడు.

టీచరు: ఏరా గోపీ! పుస్తకం చదివావురా?

గోపీ: ఆ! చదివానండి.

టీచరు: మరి ప్రశ్నలకు జవాబు చెప్పవేం?

గోపీ: నేను రాత్రిచదివిన నవలలో మీరడిగే ప్రశ్నకు జవాబు లేదండి.

—చింతా రాఘవరెడ్డి, తాడేపల్లిగూడెం.


ధర్మారావు కాచుకూర్చున్నాడు. అతన్ని యింటికి తీసుకవెళ్ళాడు. ధర్మారావుకి కాస్త అనుమానంగానే వుంది వాసు మొదటంత ఉత్సాహంగా యెందుకు లేడని. కాని అడిగేపాటి ధైర్యం కలుగలే దెందుకో!

"యీ అబ్బాయెవరు?" అంది సీతాలక్ష్మి ధర్మారావునుచూస్తూ.

మావూళ్లో, "మాయింటి కెదురుగా వున్నారుకదూ! వాళ్లబ్బాయక్కయ్యా. చిన్నప్పట్నించీ మా యిద్దరికీ స్నేహం" ఉత్సాహంగా అన్నాడువాసు. ఉత్సాహంకాదూ మరి అత నెప్పుడూ ఊహించలేదు సీతాలక్ష్మి యింటికివచ్చిన వ్యక్తిని అలా శాంతంగా ప్రశ్నిస్తుందని. అందుకు చాలసంతోషించాడు వాసు

శ్రీమదాంధ్ర
మహాభారతము
ఉద్యోగపర్వము
వెల రూ. 1-0-0

విచిత్రవ్యక్తి
వెల రూ. 1-8-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు-1.



గొడ్డకాడ బుడ్డోడు

ఫొటో: ఎస్. ధర్మారావు, మద్రాసు.

★ వాసు చదువు ★

ధర్మారావు చిరునవ్వునవ్వుతూ కూర్చున్నాడు. తరువాత కాస్సేపు వరహాలు, రత్నాలు, ధర్మారావుతో అవీ, యివీ మాట్లాడారు ... కాస్సేపుపోయాక ధర్మారావు బయలుదేరాడు. వాసు అతడివెంట నడిచాడు.

"మనం కూర్చున్నప్పుడొచ్చాడే, ఆ అబ్బాయెవరు వాసూ?" అన్నాడు ధర్మారావు.

"మా బావకొడుకు కామేశం", అన్నాడు వాసు.

"గొప్ప గర్వంలా వుందే!" అప్పుడే పసికట్టాడు ధర్మారావు.

"ఏం అలా అంటున్నావ్?"

"ఇంకేవిఁటీ? కనీసం కొత్త వ్యక్తిని చూసినప్పుడెవరని అడగాలా మరి" అన్నాడు ధర్మారావు. వాసు కిప్పుడర్థమయ్యింది.

"అదో తరహా మనిషిలే అతను ...పోనిద్దూ! అవన్నీ మన కెందుకు?" అన్నాడు వాసు సమర్థిస్తూ.

"ఆ సంగతి నాకు తెలుసులే వాసూ! ఒహాకు చెడ్డని యెప్పుడు మాత్రం అన్నావ్ - సరేగాని, మా యింటికి రేపు రావూ?"

"ఇక రోజూ కల్సుకుందాంలే ధర్మా...నాకూ సరైన స్నేహితుల్లేక చస్తున్నా. ఉదయం చూశావే, వా ళ్ళిద్దర్నీ...యెవరనుకుంటున్నావ్? లక్షాధికారుల బిడ్డలంటే నమ్ము. అలాంటివారితో నాలాంటి వాడికి స్నేహం యేవిఁటి చెప్పు?"

"మరి విడిచిపెట్టేయలేకపోయావూ?"

"నేను విడిచినా, వాళ్లు వదిల్తేగా!"

దానికి నువ్వేం చేస్తావులే..."

"నే నుంటాను మరి" అన్నాడు వాసు వెనక్కి తగ్గుతూ.

"సరే...మళ్ళీ రేపు కల్సుకుందాం" అంటూ ముందుకి పోయాడు ధర్మారావు.

(ఇంకా వుంది)

డాక్టరు భీమశంకరంగారి పరిశోధన

మధురాంతకం రాజారాం

డాక్టర్ భీమశంకరంగారు తమ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నలుగురు మిత్రుల్ని విందుకు ఆహ్వానించారు. ఆ నలుగురిలో ముగ్గురు పురుషులు. నాలుగో వ్యక్తిమాత్రం స్త్రీ. అక్కడ సమావేశమైన మగవాళ్లు నలుగురూ గడ్డాలు నెరసిన ముసలి వగ్గులు. అందులో డాక్టరుగారికి తప్ప మిగతా ముగ్గురికీ జీవితంపైన మమకారం ఎప్పుడో నశించిపోయింది. ఏ ఇరవై, ముప్ఫైఏళ్ళకు ముందో వాళ్లు మృత్యుదేవత అనుగ్రహానికి పాత్రులు కాకపోవడముందే, అది భగవంతుడు వాళ్లకు విధించిన పెద్ద శిక్ష !

వాలుకుర్చీమీద, పిప్పళ్లబస్తాలా కూలబడి చుట్ట కాల్చుకుంటున్న వృద్ధుడిపేరు నీలాద్రి. యౌవనంలో అతడు విదేశాలతో పొగాకువ్యాపారంచేసి లక్షలు సంపాదించాడు. కానీ శ్రీదేవి చపల అని అతడికి తెలియదు. తెలియకపోవడంచేతనే అతడు గిండీ గుఱ్ఱపుపందాల్లో పాలొన్నాడు. అక్కడ మూదేవి అతడిని మనస్ఫూర్తిగా వలచింది. ఒక్కసారిగా అతడు బికారై పోయాడు. మీదైనంత అధ్వాన్నంగా కాలం వెళ్లబుచ్చాడు. తొండ ముదిరి ఊసరవెల్లైనట్లు కడకు గజదొంగగా తయారై కారాగారాన్ని సందర్శించాడు. ఆఖరుకు వేదాంతిగా మారి కృష్ణా, రామా అనుకుంటూ బంధువుల పంచలో జీవితం గడపసాగేడు.

నీలాద్రిప్రక్కన కుర్చీలో ఉపవిష్టుడై దినపత్రిక తిరగేస్తున్న వృద్ధుడిపేరు సింహాచలం. అతడు,

"టామ్‌సాయర్ ప్రపంచయాత్ర"

వారపత్రికలో త్వరలో ప్రారంభమవుతుంది.

టామ్‌సాయర్, హాకల్‌బెరీఫిన్, రాజూ పేద, విచిత్రవ్యక్తి నవలలతో ఆంధ్రపాఠకలోకానికి మార్క్‌ట్వేన్‌ను పరిచయంచేసిన ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక మరొక మార్క్‌ట్వేన్ నవలను తెలుగులోకి అనువదించి అర్పిస్తున్నది. ఈకథ టామ్‌సాయర్, హాకల్‌బెరీఫిన్ నవలలకు తరువాయి కథ. టామ్, హాక్, నీగ్రోజిమ్ ముగ్గురూ ఈసారి ప్రపంచయాత్రకు బయల్దేరుతారు. వేలకొలది మైళ్ళు అవలీలగా ప్రయాణంచేసి, ఎన్నో వింతలు విశేషాలుచూసి, ఎన్నో అద్భుతాలు చేస్తారు. అడుగడుగునా వారు ఎన్నోప్రమాదా లెదుర్కొంటారు. ప్రతిప్రమాదమూ చివరికి హాస్యంగా మారి నవ్విస్తుంది. ఈ హాస్యం ద్వారా అమెరికన్ గ్రామీణ మనస్తత్వాన్ని చిత్రించి వేళాకోళం చేయడం మార్క్‌ట్వేన్ ఆశయం.

"టామ్‌సాయర్ ప్రపంచయాత్ర" ప్రతివారూ చదివి ఆనందించదగిన సీరియల్.

★ డాక్టరు భీమశంకరంగారి పరిశోధన ★

తను బొబ్బిలి వెలమవంశంలో పుట్టినట్టు చెప్పుకుంటాడు. అందుకు తోడూ, ప్రథమ ప్రపంచ సంగ్రామంలో ఒక సైనికదళానికి కమాండరుగా పనిచేసినట్టు, అప్పట్లో తన సాహసకృత్యాలకు ప్రపంచం దిగ్భ్రమ చెందినట్టు కర్ణపేయంగా ఉపన్యసిస్తాడు. కానీ అతడు అబద్ధాలకోరని, అతని తండ్రి ఒకవకీలు గుమాస్తాఅనీ, నిజానికతడు సోల్జరుగా పనిచేసినపాపాన పోలేదని ఊళ్లో చాలామందికి తెలుసు. ఐనా సింహాచలం డబ్బున్న మనిషి. తన అబద్ధాలను నమ్మినట్టు నటించగల వ్యక్తికి అతడెంతైనా సహాయం చేస్తాడు. అందుచేత అందరూ అతడు కనపడగానే చేతులు జోడిస్తారు. ఇంటికివస్తే ఆసనంచూపించి, గౌరవంగా ఆతిథ్యమిస్తారు.

మూడో అతిథి గుండూరావు వక్కాకు నములుతూ అటూ,ఇటూ పచారు చేస్తున్నాడు. అతడు పూర్వాశ్రమంలో పక్కా దేశనాయకుడుగా పనిచేశాడు. స్వార్థం ఏకోశానాలేని మహాత్యాగమూర్తిగా సభల్లో ప్రశంసింపబడ్డాడు. కానీ ప్రపంచంలో అతనిపైనకూడా అపోహాలున్నాయి. దమ్మిడీ చేతలేకుండా జీవితాన్ని ప్రారంభించి, దేశసేవకు నడుంకట్టుకున్నట్టు లెక్చర్లు దంచి కడకు మేడలు మిద్దెలు కట్టుకున్న ఏ వ్యక్తినైనా లోకం అనుమానించడం సహజమే! కానీ గుండూరావు లోకుల్ని కాకులంటాడు. వాళ్ళ మాటలకు విలువయివ్వడు.

ఆ హాల్లో ఒక మూలగావున్న బెంచీపైన కూచుని పరధ్యానంగా పైకప్పును చూచుకుంటున్న ముసలావిడ పేరు హనుమాయమ్మ. ఆమె రిటయిరయి విశ్రాంతి తీసుకుంటున్న పంతులమ్మ. డాక్టరుగారి పిల్లలకు చిరకాలంనుంచీ ట్యూషన్ చెబుతున్నందువలన ఆమె ఆకుటుంబానికి చాలా దగ్గరమనిషైపోయింది. ఆమెను డాక్టరుగారు చెల్లీ అని పిలుస్తారు. ఆమె అతణ్ణి 'అన్నయ్యా' అంటుంది. అందుచేత ఆమెదగ్గర చదువుకుంటున్న పిల్లలుకూడా ఆమెని 'అత్తయ్యా' అని ఆప్యాయంగా సంబోధిస్తారు.

విందైపోయిన తర్వాత, అతిథులు భుక్తాయాసాన్ని తీర్చుకుంటూ, మత్తుగా మౌనంగా కూచునివుండగా, డాక్టరుగారు కుర్చీనుంచి పైకిలేచి హాల్లో నెలకొనివున్న ప్రశాంతతని భగ్నపరిచారు. "ఈరోజు మిమ్మల్ని ఇక్కడికి ఆహ్వానించింది కేవలం విందుకోసమే కాదు. ఇంకొక ముఖ్య కారణంకూడా వుంది. అది చాలా ఆశ్చర్యకరమైన విషయం. అద్భుతంకూడా" అన్నాడాయన!

"ఏమిటీ, ఏమిటీ" అన్నారు అతిథులు నలుగురూ!

డాక్టరుగారు బీరువాలోనుంచీ ఒక పెద్ద గ్రంథాన్ని బయటికి తీశారు. ఆ గ్రంథంలో డాక్టరుగారి అద్భుత పరిశోధనలన్నీ ఉటంకింపబడి వుంటాయన్న విషయం అతిథులకు తెలియందికాదు. వాళ్లు దాన్ని చూడగానే నివ్వెరపోయి "ఈ రోజు ఇక్కడేదో ప్రమాదం జరగడం తథ్యం" అనుకున్నారు.

డాక్టరు భీమశంకరంగారు ఆ గ్రంథంపైని బూజు దులిపి, అట్టపైకితీసి రెండు పుటలమధ్య నలిగి పడివుండిన గులాబీ పూవునొకదాన్ని పైకితీశారు. వాడి వట్టి ధూళిగా మారిపోవడానికి సిద్ధంగా వున్న ఆ పువ్వుని ఒక్కొక్కరికీ చూపిస్తూ "ఇదేమిటో మీకు తెలుసుననుకుంటాను" అన్నారు.

"తెలియకేమండీ! అది రోజా పువ్వు గదా" అన్నది హనుమాయమ్మ.

"అవును. ఒకప్పుడిది దివ్య సౌరభం వెదజిమ్మిన గులాబీ పుష్పమే. కానీ అదెప్పటి మాట! ఏభైవళ్లక్రితం ఈ పువ్వు మా తోటలో పూచింది. చనిపోయి స్వర్గలోకంలో వుంది మా ఆవిడ! నా ఇరవైఅయిదో జన్మదినోత్సవంనాడు ఆమె నాకు దీన్ని బహూకరించింది. ఇప్పుడు నాకు డెబ్భై అయిదేళ్లు. మీరందరూ ఒకసారి ఆలోచించండి. శుష్కించీ, శుష్కించీ చిక్కిపోయిన ఈ పువ్వు, ఇప్పుడే చెట్టులోనుంచి త్రుంపబడిన కొత్తపువ్వులా, తన పూర్వస్థితిని పొందడానికి అవకాశం లేదా?" అన్నారు డాక్టరుగారు.

అతిథులు ఒకరిముఖం మరొకరు చూచుకున్నారు. కొంపదీసి డాక్టరుగారేదైనా ఇంద్రజాలంద్వారా దాన్ని మళ్ళీ కొత్త పువ్వుగా మార్చేయగలరేమో నని సంశయించారు. కడకు పెదవివిరచి అందరూ ఒక్కుమ్మడిగా "అబ్బే, అదెలా సాధ్యమౌతుందండీ!" అన్నారు.

డాక్టరుగారొక్కసారి ఇంటి

కళ్ళ పైకెగిరిపోయేట్లు బిగ్గరగా నవ్వి "ప్రపంచంలో మానవుడికి సాధ్యంకానిదేదీ లేదు. మీరు కళ్లు తెరచుకుని చూస్తూవుండండి" అంటూ టేబిల్ పైన వున్న ఒక గాజు పాత్రలో పువ్వుని పడవేశారు. తరువాత గదిలోపలికి వెళ్ళి ఒక కూజాతో నీళ్లు తెచ్చి గ్లాసుపాత్రలో పోశారు. మొదట పువ్వు నీళ్లపైన తేలిపోయింది. వివర్ణమైపోయివుండిన రేకులు, క్రమక్రమంగా వికసించ సాగినాయ్. కాడ పచ్చగా మారిపోయింది. అయిదునిమిషాల్లో ఒక క్రొత్త గులాబీపువ్వు నీళ్లపైన తేల సాగింది.

"అద్భుతం, అద్భుతం" అంటూ నీలాద్రి లేచి నిలుచున్నాడు. సింహాచలం వాలుకుర్చీలో నిటారుగా కూచుని "డాక్టరుగారూ! మీరింతటి మహత్కార్యాన్ని చేయగలరని నేను కలలోకూడా అనుకోలేదు" అన్నాడు. గుండూరావు నోట మాటరాక స్తబ్ధుడై వుండిపోయాడు.

కానీ విచిత్రమేమిటంటే హనుమాయమ్మ ముఖంలోమాత్రం ఇంచుక ఆశ్చర్యంకూడా ద్యోతకం కాలేదు. ఆమె ఒక మందహాసంతో బెంచీమీదినుంచి లేచివచ్చి గులాబీ పువ్వుని పరిశీలిస్తూ "మీరు మరేమీ అనుకోకూడదన్నయ్యా! గారడీవాడింతకన్నా అద్భుతాలు చేయడం నేనెన్నోసార్లు చూచాను" అన్నది.

"కానీ ఇది ఇంద్రజాలం కాదమ్మా" అన్నారు డాక్టరుగారు.

"ఏమో! ఇది ఇంద్రజాలం కాదని మాకు పూచీ ఏమిటి?" అన్నాడు నీలాద్రి.

"కాదని నేనిప్పుడే నిరూపిస్తానుగా!" అంటూ డాక్టరుగారు గదిలోపలికి వెళ్ళి నీళ్లకూజాతో తిరిగి వచ్చారు.

"ఇంకేం చేయబోతారేమిటి?" అన్నాడు సింహాచలం.

డాక్టరుగారు బదులు చెప్పకుండా కూజాలోని నీళ్లను నాలుగు గ్లాసులలో పోసి "వీటిలో మీరు తలా ఒక దాన్ని తీసుకోండి" అన్నారు.

అతిథులు నలుగురూ గ్లాసుల్ని చేతికి తీసుకుని, నీళ్లను గడగడా త్రాగేశారు. డాక్టరుగారు తృప్తిగా నిట్టూరుస్తూ కుర్చీలో కూచున్నారు.

"పోనీ, ఇది ఇంద్రజాలం కాదన్నారు. ఐతే ఈ కార్యం ఎలా సాధ్యమైందో చెబుతారా?" అన్నాడు గుండూరావు.

డాక్టరుగారు ఆ ప్రశ్నకోసమే ఎదురుచూస్తున్నారు. అందువల్ల కుర్చీని అతిథులకు దగ్గరగా లాక్కుని "యౌవనాన్ని ప్రసాదించే అమృతం ఒకటి ఈ ప్రపంచంలో వుందని మీకు తెలియదేమో? ఒక స్పెయిన్ దేశస్థుడు ఆ అమృతం కోసం ఆఫ్రికా కీకారణ్యాల్లోనూ, బర్మా ఘోరారణ్యాల్లోనూ వెదకి, వెదకి వేసారిపోయాడు." అన్నారు.

"ఆఖరుకు అతడా అమృతం ఎక్కడుందో కనిపెట్టాడా?" అన్నాడు సింహాచలం.

"లేదు. అతడు మన్యపు జ్వరంతో చనిపోయాడు. కానీ, ఇప్పుడా అమృతానికి జన్మస్థానమేదో నాకు తెలిసిపోయింది. మొరాకోసరస్సుకు దగ్గరగా వున్న ఫ్లోరిడా ద్వీపకల్పంలోని కొండల్లో ఈ అమృతపు బుగ్గలున్నాయి వాటిని వికృతరూపులైన ఆటవికులు కావలి కాస్తుంటారు. ఆ మహా దౌషధాన్ని సంపాదించడానికి బ్రహ్మప్రయత్నం కావాలి. కొన్ని వేలరూపాయలు ఖర్చుపెట్టి నేనీ అమృతాన్ని తెప్పించాను." అన్నారు డాక్టరుగారు.

"ఏదీ, దాన్ని మాకు చూపించలేదే!" అన్నది హనుమాయమ్మ.

"అదేమిటమ్మా, వాడి వత్తయిపోయిన పువ్వును అప్పుడే వికసించిన పువ్వులా మార్చివేసింది ఆ అమృతమే గదా! అంతెందుకూ! మీరిప్పుడు మంచినీళ్ళనుకొని త్రాగిందికూడా అదే" అన్నారు డాక్టరుగారు.

ఆ సంగతివిని అతిథులు ఆశ్చర్యపడకముందే, అక్కడ మరొక అద్భుత పరిణామం ప్రారంభమైంది. నెరసిపోయిన నీలాద్రి మీసాలు నలుపెక్క సాగినాయ్. హనుమాయమ్మ శిరోజాలు తుమ్మెద రెక్కల్లా నిగనిగ మెరిసి పోసాగినాయ్. ఊడిపోవడానికి సిద్ధమైవున్న సింహాచలం పళ్లు బిర బిగుసుకున్నాయ్. గుండూరావుగారి చత్వారం మటుమాయమై పోయింది.

అతిథులు నలుగురూ నవయౌవనులైపోయారు!!

"ఇప్పుడు మనం పసివాళ్ళం! ఇప్పుడు మనం నవయౌవనులం!" అంటూ వాళ్లు పైకిలేచారు. పక్షవాతంచేత స్వాధీనం తప్పివుండిన చేతిని సింహాచలం మాటిమాటికీ ఊపసాగాడు. కొప్పులో సరిగ్గా ఇమడక చెదరిపోతున్న ముంగు

★ డాక్టరు భీమశంకరంగారి పరిశోధన ★

ఉల్ని సరిచేసుకుంటూ, హనుమాయమ్మ జడవేసుకోసాగింది. కాళ్లు వణుకులు వారడంచేత అడుగెత్తి పెట్టడానికికూడా అశక్తుడుగా వుండిన గుండూరావు మహావీరుడిలా గంభీరమైన పోజుతో పచారు చేయసాగాడు.

సరిగ్గా ఆ శుభసమయంలో డాక్టరుగారు ఒక చిక్కు తెచ్చిపెట్టారు. ఆయన నవయౌవనుల ఉత్సాహోద్వేగాల్ని చూచి సంతసించినతరువాత "మంగళకరమైన ఈ శుభసమయాన నా దొకమనవి వుంది" అన్నారు.

"ఏమిటీ?" అన్నాడు గుండూరావు!

"మన నీలాద్రి ఇంతవరకూ బ్రహ్మచారిగా వుండిపోయాడు. పాపం, అతడినిచూస్తే నాకు జాలివేసేది. అతడు నామనవినిమన్నించి ఇప్పటినుంచైనా తన బ్రహ్మచర్యాన్ని చాలించుకోవాలని కోరుతున్నాను. వధువు హనుమాయమ్మ" అన్నారుడాక్టరుగారు.

నీలాద్రి ఎగిరి గంతు వేశాడు. కొబ్బరికాయ దొరికినప్పుడు కోతి అలాగే గంతువేస్తుందేమొ!

కానీ సింహాచలం ముఖం ముడుచుకపోయింది. అతడొక వికటహాసాన్ని వెళ్ళగక్కి "హాఁ, హనుమాయమ్మలాటి గొప్పింటిబిడ్డ జులాయిగా తిరిగే నీలాద్రిని పెళ్లాడ్డమా! అందుకు నేనొప్పుకోను." అన్నాడు.

ఇంతలో గుండూరావు తటాలున ముందుకువచ్చి డాక్టరుగారి చేయిపట్టుకుని "డియర్ భీమశంకరం! నాసంగతి ఏమి తెలుసు. శాస్త్రనోర్రు కలిగినవాణ్ణి నేను. ఏ పార్టీలో చేరినా మరునటి ఎన్నికల్లో నాకు విజయం తథ్యం. నువ్వు కన్యాదాతవి! నేను వరుణ్ణి!! ఏమంటావ్" అన్నాడు.

"చాల్లేవయ్యా, నీకేం ఒకనీతా, నియమమా? మొదటిభార్యని కొట్టి తరిమేశావు. రెండోభార్య ఆత్మహత్య చేసుకు నేదాకా నిద్రపోయావుకావు! మళ్లీ తగుదునమ్మా అని ముచ్చటగా మూడో పెళ్లికి తయారవుతున్నావా? నీకు సిగ్గులేదూ!" అంటూ సింహాచలం గుండూరావు బ్రతుకు బండారాన్ని కాస్తా బయటపెట్టాడు

"అవునవును సింహాచలం! నువ్వు నిజం చెబుతున్నావ్. కానీ అంతకంటే నిజం ఒకటుంది. గుండూరావెంతటి నీతిలేనివాడైనా నీఅంతటి అబద్ధాల కోరుమాత్రం కాదు" అన్నాడు నీలాద్రి.

"ఏమన్నావు రాస్కెల్! ఇక నోరు తెరిచావంటే డొక్కచించి డోలు కట్టించేస్తాను. జాగ్రత్త!" అంటూ పండ్లుపటపటకొరికాడుసింహాచలం.

"ఏడ్చావులే! నోర్ముయ్" అని ఉరిమాడు నీలాద్రి.

అచిరకాలంలో అక్కడొక చిన్న యుద్ధమే ప్రారంభమైపోయింది. ఎలాగైనా ఆయుద్ధవీరుల నడుమ శాంతి కుదర్చడానికి తన శాయశక్తులాపాటుబడిన డాక్టరు భీమశంకరంగారు, అడపాదడపా నాలుగైదు పిడిగుద్దులు తమకు కూడా ప్రసాదింప బడినందువలన నోరుమూసుకుని ఊరుకున్నారు.

ఇంతలో మరొక విచిత్రం జరిగింది!

నీలాద్రి మీసాలు మళ్ళీ నెరసిపోసాగినై. హనుమాయమ్మ శిరోజాలు తెల్లగా మారిపోయినై. సింహాచలం పళ్లు మళ్లీ కదలసాగినాయ్. గుండూరావు కళ్లు సరిగ్గా కనబడక పోవడంచేత ఎదుటవున్న టేబిల్‌పైన పడిపోబోయాడు.

విచిత్రాతి విచిత్రంగా అక్కడున్న అతిథులు నలుగురూ మళ్లీ వృద్ధులుగా మారిపోయారు!

"అయ్యయ్యో, ఇదేమిటి! మళ్లీ మాకు ముసలితనం వచ్చేసిందే" అన్నారు వాళ్లు.

"మీరు మరికొంతసేపు యువకులుగా వుండివుంటే ఇక్కడొక ఖూనీ జరిగివుండేది! వినా ఈ దివ్య పానీయాన్ని విడవకుండా రెండు మండలాలు సేవిస్తేగానీ యౌవనం పూర్తిగా సిద్ధించదట" అన్నారు డాక్టరుగారు.

"ఆమాట మీా రెందు కప్పుడే చెప్పలేదు?" అని కోపించుకున్నాడు సింహాచలం.

"మీా నిజస్వరూపాన్ని తెలుసుకోవాలనే ఈ చిన్న పరిశోధన జరిపాను. తెలుసుకున్నాను. లోపల ఎక్కడో అణగారి పోయివున్న దుర్గుణాల్ని మళ్ళీ ఒకసారి ప్రకోపింపజేయడమే ఈ పానీయంయొక్క ముఖ్యలక్షణ మని ఋజువైంది. ఒకవేళ ఆ ఫ్లోరిడా ద్వీపకల్పంలోని ఈ దివ్యామృతం పొంగి పొరలి నా ఇంటిముంగిటకు వచ్చినా, నేను దాన్ని త్రాగడానికి సాహసించను" అన్నారు డాక్టరుగారు.

కానీ నీలాద్రి, సింహాచలమూ, గుండూరావు ఆరోజు సాయంత్రమే ఫ్లోరిడా ద్వీపకల్పానికి ప్రయాణమయ్యారు. ★

కాలక్షేపం ★

(5-వ పేజీ తరువాయి)

"హర! హర! మహదేవ్!" అని యిస్తారు గాని "పూజారికీ జై!" అని యివ్వరు.

ఈ రోజున ఒక విధమైన విశ్వాసం ప్రభుత్వవర్గం యెడల ఉన్నదంటే, ఆ ప్రభుత్వవర్గం ఒకపార్టీ రథంమీద కూర్చున్నదన్న కారణంచేతనేగాని, మరొక కారణంవల్ల కాదు. అయితే, ఆపార్టీఅనేది ఒక ధర్మమునకు కట్టుబడి ఉండాలి. ఆ ధర్మమే ఆ రథాన్ని లాగుతుంది. అదే దానికి పెట్రోలు. అటువంటిస్థితిలో ప్రభుత్వవర్గంలో విశ్వాసం మనకు ఉన్నదంటే, అర్థమేమిటి? ఆ ప్రభుత్వవర్గము కూర్చున్నటువంటి కారులో పెట్రోల్ సమృద్ధిగా ఉండాలి. ఆ పెట్రోలు బలంతో అది నడవాలి. ప్రభుత్వానికి ఎలెక్టరల్ రోల్ బలం ఉంటే అదే వారి కారును ఉండవలసిన పెట్రోల్ బలం. ప్రభుత్వరథం సాగదు అనే అపనమ్మకము ఎప్పుడు కలుగుతుందో అదే అవిశ్వాసం. ఎలెక్టరలు రోల్ బలం ఎంత ఉన్నదో పరీక్షించాలి. ఆంధ్రరాష్ట్ర ప్రభుత్వపు శకటం కర్నూలులో నడవడంలేదు. కందెన నోలులో (కర్నూలులో) బండికి కందెన పెట్టి చూచినా నడవలేదు. కారణం ఒక్కటే. పాతకాలపు కర్నూలు నవాబుల ప్రభుత్వకాలం కాదు ఇది. ప్రజాస్వామ్య ప్రభుత్వకాలం ఇది. ప్రభుత్వ రథాన్ని పురుష పుంగవులు యీడ్చే కాలం కాదిది. ఇది ఎద్దులు (పుంగవములు) యీడ్చే కాలం కాదు. ప్రజాబలంతో ఎలెక్టరలు రోల్ అనే పెట్రోల్ బలంతో నడిచే మోటారు కారువంటిది యీనాటి ప్రభుత్వ శకటం.

అందుకనే ఆంధ్ర ప్రభుత్వవర్గం రాజీనామా యివ్వవలసివచ్చింది. పెట్రోల్ లేని కారువలె, విశ్వాసం లేని మంత్రివర్గం అయింది. అయితేనేం? పెట్రోల్ ఎక్కించాలి. ప్రజల ఎలెక్టరలురోలు బలంతో మరొక మంత్రివర్గం ఏర్పడితే, తిరిగి యీ శకటం చకచకా నడుస్తుంది.

మొత్తంమీద, కాంగ్రెసుపార్టీవారి బలం కట్టుదిట్టం కావాలి. కాంగ్రెసుపార్టీ వారందరూ గాంధీ ఉపాసన గట్టిగా చెయ్యాలి. ఆయన యతిరాజు. ఈ ప్రభుత్వాధిపత్యం నిలువవలెనని కోరే ప్రభుత్వాధికార కాములందరూ ఆ యతిరాజును, ఆ గాంధి మహర్షిని ఉపాసన చెయ్యాలి. యతిని నృపతి తిరస్కరించితే, అతని ప్రభుత్వ శకట చక్రం నడవదు.

రాజుకు ఉండే ప్రభావం అంతా యతిరాజుల ఆశీర్వచన ప్రభావం అని గ్రహించాలి. మహాత్ములను తిరస్కరిస్తే, మహారాజులు మహామాత్యులు, "హుష్! మహాకాళి!" అన్నట్లుగా అంతర్ధానమవుతారు. మహాత్ములతో మనకు పనిలేదనే యెడల, వారి అనుగ్రహం మనమీద ఉండదు. వారి అనుగ్రహం మనకు లేకపోవడమే మనకు నిగ్రహం. మహాత్ముని మనం లెక్కచేయకపోతే, మనకు దిక్కులేకుండా పోతుంది.

"యనురాగము మాకును లేదు నీయెడన్"

అని వోట్లు ఇచ్చే ప్రజలుకూడా ధిక్కరిస్తారు.

గాంధీమహాత్మకీ జై! ★

సుగుణ

(11వ పేజీతరువాయి)

సుగుణ. తమ్ముడు చదువుకొంటున్నాడు. పక్కింట్లో గడియారం పన్నెండుకొట్టింది.

"సుధా! ఇంక పండుకోరాదూ?" అన్నది సుగుణ.

"రేపటినుంచీ పరీక్షలక్కయ్యా."

"అయితే అయిందిలేవోయ్. పన్నెండు గంటలయినా ఇంకా ఏం చదువు? సంవత్సరమంతా చదివింది చాలదూ?" అన్నది సుగుణ.

లేచమ్మ ఖస్సుమంటూ లేచింది. "అఘోరించావులే నోరుమూసుకో. వాడు చదువుకుంటూవుంటే నీదేం పోయింది?" అని కసిరికొట్టింది. సుగుణ నోరువిప్పక గట్టిగా కళ్ళు మూసుకొని పడుకొంది.

సుగుణ ఎక్కడికో పోతూఉంది. ఎటు చూచినా చీకటి. ఎవ్వరూ కనిపించలేదు. ఎవరో మనిషి, చేతిలో లాంతరుపట్టుకొని వచ్చాడు. సుగుణ ఆశతో ఆ మనిషిని చూచింది.

ఇంకెవరు? మామయ్యే! చంద్రం మామయ్యే!!

"సుగుణా, ఈ చీకట్లో ఇంత దూరం నాకోసం వచ్చావా?" అంటూ వచ్చి, భుజంమీద చేయివేసి దగ్గరికి తీసుకొన్నాడు.

"ఏయ్ కుంటిపిల్లా, పలకవేం?" అని పెదవులు రెండూ పట్టుకొని కదిలించాడు.

"మీ అమ్మా నాన్నా బాగున్నారా? సుధాకరుడు బాగాచదువుకొంటున్నాడా" అని అడుగుతూనే చేతులు చుట్టూ చుట్టేశాడు. అమ్మో, మామయ్యకి ఎంత బలం ఉంది! "ఇన్నాళ్ళకి నామీద దయ కలిగిందా మామయ్యా!" అని అందామనుకుంది సుగుణ. కానీ పాడు సిగ్గు అడ్డుపడింది.

"సుగుణా, నేను చాలా మంత్రాలు నేర్చుకొచ్చాను. చూస్తూఉండు, నీ కుంటికాలు ఇప్పుడే బాగు చేసేస్తాను" అని కాళ్ళలో చక్కిలిగింతలు పెట్టి నవ్వించాడు. ఎన్నడూ అనుభవించని ఆ ఆనందంలో సుగుణ తన కుంటికాలు సంగతే మరిచిపోయింది.

ఇంతలో ఎవరో యమకింకరుల్లా వచ్చారు. చేతుల్లో పెద్ద పెద్ద తుపాకులున్నాయి. వాళ్ళని చూడగానే మామయ్య లేచి నిల్చున్నాడు. వాళ్ళు తుపాకులు రెండూ చంద్రం గుండెకు గురిపెట్టారు.

"అయ్యా, మా మామయ్యను ఏమీ చెయ్యకండయ్యా, మీ పాదాలు పట్టుకొంటాను" అని సుగుణ గొల్లున ఏడుస్తూ వాళ్ళ కాళ్ళు పట్టుకొంది. కాని వాళ్ళు సుగుణను కాళ్ళతో తన్నేసి, రెండు తుపాకులూ వక్కసారి పేల్చారు. చంద్రంహృదయంలోనుంచి తుపాకిగుండ్లు దూసుకొనిపోయాయి. నేల కొరిగిపోయాడు చంద్రం.

"మామయ్యా" అంటూ సుగుణ దిక్కులు ప్రతిధ్వనించేలా కేకేసి, చంద్రం శవాన్ని కౌగలించుకొంది.

"ఏమిటమ్మా సుగుణా, ఏమిటమ్మా!" అంటూ అమ్మా నాన్నా, ఇద్దరూ గాభరాగా లేచివచ్చి సుగుణదగ్గర కూర్చున్నారు.

సుగుణ కళ్లుతెరిచి గజగజలాడుతూ, అమ్మనూ, నాన్ననూ, కొత్తగా చూచినట్లు చూచింది.

"ఎమిటి తల్లీ! ఎందుకమ్మా, అంత పెద్దగా కలవరించావెందుకమ్మా?" అని లేచమ్మ కన్నీరు కారుస్తూ గద్గదస్వరంతో అడిగింది.

"ఏమీలేదమ్మా. ఏదో పాడుకల వచ్చింది." అని సుగుణ ముసుగుపెట్టుకొని పడుకొంది. [ఇంకా ఉంది]

వీర్యస్తంభన రసాయనం : శుక్రనష్టము నాపి మంచి బలం వీర్యవృద్ధి కల్గించును. డబ్బీ రూ. 5/-

గర్భ నిరోధిని: యిటు మీదట గర్భం రాకుండా అపుటకు, లోపల్కి సేవించే అతి నమ్మకమైన మందు. రూ. 10/-


నపుంసక తైలం: చిన్నదైన అంగ నరములు, తిర్గి యథాప్రకారమై పూర్తి సౌఖ్యముకు రూ. 10/-

పై వాటిక్కి ఖర్చులు రూ. 1-0-0 లు అగును. కావలసినచో ముందుగాపం పేది.

డాక్టర్ రత్నం సన్స్, మెడికల్ హాల్, మలకపేట బిల్డింగ్స్, హైద్రాబాద్.



"కాళహస్తి మహాత్మ్యం" లో రాజసులోచన



విజయా వారి "మిస్సమ్మ" లో సావిత్రిని దొరస్వామి అనునయిస్తున్నాడు.

డాక్యుమెంటరీ చిత్రాల నిలుపుదలపై వాసన్ గారి ప్రకటన

ప్రభుత్వం తను తయారుచేసే వార్తా చిత్రాలను, డాక్యుమెంటరీలను మిగతా నిర్మాతల చిత్రాలవలెనే 'ఓపెన్ మార్కెట్'లో పెట్టాలని ఫిలిం ఫెడరేషన్ అధ్యక్షుడు ఎస్. ఎస్. వాసన్ గారు సూచించారు. ప్రభుత్వ చిత్రాలను దక్షిణ భారత దేశంలోని ఎగ్జిబిటర్లు బహిష్కరించినందున కొంతమంది ఆందోళన చెందుతున్నారనీ, అట్టి ఆందోళన అనవసరమనీ, ఆ చిత్రాలను ప్రదర్శించటం ఎగ్జిబిటర్ల కిష్టం లేదనే మాట అసత్యమనీ, అటువంటి చిత్రాలు ఇంకా ఎక్కువగా రావాలని ఫిలిం పరిశ్రమ కోరుతున్నదనీ వాసన్ గారు తమ ప్రకటనలో వివరించారు.

ఇంతవరకూ అమల్లో వున్న ఏర్పాట్లకు ఆయన చెప్పిన అభ్యంతరాలివి:

(1) అప్రూవ్డ్ చిత్రాల సరఫరా పూర్తిగా ప్రభుత్వాధికారంలోనే ఉంది.

(2) వాటి ప్రదర్శన నిర్బంధం చేయబడింది. థియేటరు లైసెన్సు షరతుల్లో ఆ నిర్బంధం కూడా చేర్చబడింది.


(3) ఆ చిత్రాల ప్రదర్శన కంట్రాక్టు ప్రభుత్వపు ఒత్తిడివల్ల రాసుకోబడుతోంది. వాటి అద్దెను కూడా ప్రభుత్వమే తన చిత్తం వచ్చినట్లు నిర్ణయిస్తోంది.

(4) ఎగ్జిబిటర్లకు ఈ సందర్భంలో చాలా ఇబ్బంది, అవమానం, నష్టం కలుగుతున్నాయి.

(5) సాధారణంగా ప్రేక్షకులు చూసిన వార్తా చిత్రాలను, డాక్యుమెంటరీలనే మళ్ళీమళ్ళీ చూడవలసివస్తోంది.

ఈ సమస్యలకు పరిష్కారంగా ప్రభుత్వం తన చిత్రాలను ఓపెన్ మార్కెట్‌లో పెట్టాలని వాసన్ గారు సూచించారు. డాక్యుమెంటరీలు చాలామటుకు బాగుంటున్నాయని వాసన్ గారు అంగీకరించారు. అందుచేత వాటిని తీసుకొని ప్రదర్శించడానికి ఎగ్జిబిటర్లే ముందుకువస్తారనీ అప్పుడు ఉభయ పక్షాలకు సమ్మతమైన ధరలలో అద్దెను నిర్ణయించవచ్చుననీ ఆయన అన్నారు. దీనివల్ల ప్రభుత్వానికి మొదట కొంత నష్టం కలిగినా, ఆ చిత్రాల ఉపయోగం దృష్ట్యా నష్టం భరించాలని ఆయన అన్నారు. ప్రైవేటు యూనిట్లకు ప్రోత్సాహమిస్తే డాక్యుమెంటరీ నిర్మాణంలో స్థాయి పెరగడం, వైవిధ్యం ఏర్పడడం జరుగుతుందని కూడా ఆయన సూచించారు.

* * *



ఇటీవల విడుదలైన "అమరసందేశం"లో పద్మినీ నృత్యభంగిమ.

★ డాక్యుమెంటరీ చిత్రాలు ★

వాసన్ గారి సూచన సముచితమైనదనడంలో సందేహంలేదు. వారు చెప్పిన అభ్యంతరాలు కూడా సబబైనవే. అయినప్పటికీ, సుప్రీం కోర్టువారి తీర్పు వచ్చే రాగానే ఎగ్జిబిటర్లు తీసుకున్న చర్య మరీ తీవ్రంగా ఉందని, కొంతకాలంపాటు ప్రభుత్వంవారితో సంప్రదింపులు జరిపి ఒక నిర్ణయానికి వస్తే బాగుండేదని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ చిత్రాలను ఆకస్మికంగా నిలిపి వేయడంవల్ల, వాటికి బాగా అలవాటుపడిన ప్రేక్షకులకు కొంత ఆశాభంగం సహజంగా కలిగింది. నిరక్షరులైన మన ప్రజలలో విజ్ఞాన వ్యాప్తికి, వార్తలవ్యాప్తికి కొంతకాకపోతే కొంతైనా తోడ్పడుతున్న ఆ చిత్రాలను పూర్తిగా నిలిపివేయడం సమర్థించ దగినది కాదు.


అసలు ఈ సమస్యఅంతటికీ మూల కారణం, మనదేశంలో కథాచిత్రాలు అభివృద్ధి అయినంతగా హ్రస్వచిత్రాలు అభివృద్ధి కాకపోవడమే. ప్రభుత్వం ఒక్కటే ఈ రంగంలో ఇంతవరకూ పనిచేస్తోంది. ఆ ప్రభుత్వంకూడా, వాసన్ గారన్నట్టు చాలమటుకు, ప్రభుత్వ కార్యకలాపాలకు ప్రాధాన్యం ఇస్తున్నంతగా ఇతరవిశేషాలకు ఆ చిత్రాల్లో ప్రాధాన్యం ఇవ్వడంలేదు. అందుచేత వాటిలో వైవిధ్యం కరువైంది. ఒక్క ప్రభుత్వం మాత్రమే వాటి నిర్మాణానికి పనిచేస్తున్నందున చిత్రాల సంఖ్య చాలా తక్కువగా ఉంటోంది. చూసినవాటినే ప్రజలు మళ్లీ చూడవలసి వస్తోంది. అలా కాకుండా ప్రైవేట్ నిర్మాతలుకూడా హ్రస్వచిత్ర నిర్మాణానికి పూనుకున్నట్లయితే, ఇంకా ఎక్కువ చిత్రాలు తయారవుతాయి. ప్రభుత్వ కార్యకలాపాలే కాకుండా ఇంకా అనేక విషయాలమీద చిత్రాలు తీయవచ్చు. పక్షుల, జంతువుల జీవితవిశేషాలు, దేశంలోని నైసర్గిక సంపద, విభిన్న శీతోష్ణస్థితులు, ఆదిమజాతుల జీవితవిధానాలు, ఇంకా ఎన్నో అనంతమైన వైజ్ఞానిక విశేషాలను తెరమీది కెక్కించవచ్చు. పాశ్చాత్య దేశాలన్నిటా డాక్యుమెంటరీల నిర్మాణం కథా చిత్రాల నిర్మాణంతో పాటుగా ముమ్మరంగా జరుగుతోంది. అందులో ప్రైవేటు కంపెనీలే ఎక్కువగా పాల్గొంటున్నాయి. ఈ పద్ధతి ఇంతవరకూ మనదేశంలో లేనేలేదంటే అది నిజంగా సిగ్గుపడవలసిన సంగతి. ప్రతి పెద్దనిర్మాణ సంస్థా ఈ విషయంలో ముందంజవెయ్యాలి. విశ్వవిద్యాలయాలుకూడా ఈ రంగంలో ఎంతైనా సాధించవచ్చు. వాసన్ గారు సూచించినట్లు ప్రభుత్వం ఇందుకు తగిన ప్రోత్సాహం, సౌకర్యాలు కలిగిస్తే డాక్యుమెంటరీల నిర్మాణం ఇప్పటికంటె బాగా జరగడానికి అవకాశం ఉంది. ప్రభుత్వం ఏటేటా ఇవ్వదలచిన బహుమతులలో మంచి డాక్యుమెంటరీకికూడా ఒక బహుమతి ఉంది. డాక్యుమెంటరీల నిర్మాణం అంతా ప్రభుత్వశాఖ చేతిలోనే ఉండగా, వాటికొక బహుమతి ఏర్పాటు చెయ్యడం తను తుమ్మి తనే శ్రీరామరక్ష అనుకున్నట్టుగా ఉంటుంది. అలా కాకుండా ఇతర నిర్మాతలుకూడా స్వచ్ఛందంగా డాక్యుమెంటరీ నిర్మాణానికి ఉపక్రమించినప్పుడు అటువంటి బహుమతుల ప్రయోజనం నెరవేరుతుంది.


ఈలోగా, యీ వున్న కొద్దిపాటి డాక్యుమెంటరీలను, వార్తా చిత్రాలను కూడా ఎగ్జిబిటర్లు బహిష్కరించడం వివేకవంతమైన పనికాదు.

* * *

గతవారం ప్రభుత్వపు ఫిలిమ్స్ డివిజన్ వారు కొన్ని హ్రస్వ చిత్రాలను మద్రాసులో పత్రికా ప్రతినిధులకు చూపించారు. ఇవి నిజంగా మెచ్చుకోదగిన శిల్పం కలిగి, ఫిలిమ్స్ డివిజన్ వారి కృషికి వన్నె తెచ్చేట్లు ఉన్నాయి. 'స్వరగంగ' అనే హ్రస్వచిత్రం రేడియోమాసం సందర్భంలో తీయబడినది. ఆలిండియా రేడియో వారు సంగీతం విషయంలోను, ఇతర వినోద, విజ్ఞాన కార్యక్రమాల విషయాల్లోనూ చేస్తున్న కృషి క్లుప్తంగా దినచర్యరూపంలో చూపించబడింది. 'మాజిక్ టచ్' అనే మరొక చిత్రంలో భారతదేశంలో అనాదిగా వస్తున్న చేతిపరిశ్రమలు సమీక్షించబడినవి. కుండలు తయారుచెయ్యడం దగ్గిర్నించీ వేలు ఖరీదుచేసే బంగారు, వెండి ఆభరణాల తయారీవరకూ, దేశంలో ఏ ప్రాంతం దేనికి ప్రసిద్ధిచెందినదీ, ఆయా శిల్పులు ఎలా పనిచేసేదీ అంతా చూపించబడింది. మరొక చిత్రం 'సింఫొనీ ఆఫ్ లైఫ్' లో భారతదేశం ఏ మార్గంలో పురోగమించవలసివుందీ చాల చక్కగా చూపబడింది. ఈ దేశానికి ప్రధాన జీవనోపాధి వ్యవసాయం. అతివృష్టి, అనావృష్టి, వరదలు దీనికి అడ్డంకులు. ఈ అడ్డంకులను తొలగించడానికి ప్రాజెక్టుల రూపంలో ప్రభుత్వం చేస్తున్న పని ఈ హ్రస్వ చిత్రంలో సమీక్షించ బడింది.

ఈ చిత్రాలు చూసినతర్వాత డాక్యుమెంటరీల నిర్మాణం, ప్రదర్శనం ఎంత ఆవశ్యకమో స్పష్టపడింది. ★





"కాళహస్తి మహాత్మ్యం" లో రాజకుమార్, మాలతి.

రష్యాలో ఫిలింటెక్నిక్ అభివృద్ధి

ఇటీవల రష్యాలో పర్యటించి స్వదేశానికి తిరిగివచ్చిన బొంబాయి ఫిలిం ప్రతినిధులందరూ ముక్తకంఠంతో రష్యన్ టెక్నికల్ అభివృద్ధిని ప్రశంసిస్తున్నారు. రష్యన్లు తమకూ, తమ చిత్రాలకు ఇచ్చిన స్వాగతానికి ఉబ్బి తబ్బిబ్బులైపోవడమే కాకుండా, అక్కడ ప్రతి శాఖలోనూ కనిపించే శక్తి సామర్థ్యాలనూ, టెక్నికల్ పురోభివృద్ధినీ చూసి వీరు ముగ్ధులైపోయారు.

ఈ రెండు దేశాల మధ్య ఫిలిం వ్యాపారాన్ని ప్రోత్సహించడానికి భారత ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనీ, దీనివలన భారతీయ నిర్మాతలకు తగినన్ని లాభాలు రావడమే కాక, భారతీయ చిత్రాలకు అంతర్జాతీయ మార్కెట్ కూడా లభించి వల్లవుతుందని "రైజా బ్రావా" నిర్మాత విజయభట్ అన్నాడు. "రష్యన్ ప్రభుత్వం ఫిలిం పరిశ్రమను బాగా ప్రోత్సహిస్తోంది. రష్యన్ చిత్రాల్లో ఎక్కువభాగం వారి సిద్ధాంతాలను ప్రచారం చేయడానికే ఉద్దేశింపబడినప్పటికీ, కళ, నీతి లేని చిత్రాలను అక్కడ ఎవరూ నిర్మించడం లేదని నా అభిప్రాయం. రష్యాలో ప్రతి ఫిలిం డైరెక్టరూ అయిదేళ్లపాటు సినిమాటోగ్రఫీకి సంబంధించిన స్క్రిప్టు రచన, ఎడిటింగ్, ఫొటోగ్రఫీ మొదలైన అన్ని శాఖల్లోనూ తర్ఫీదు పొందితీరాలి. ఆతరువాత అతడు ఒక చిన్న చిత్రం తయారుచేస్తాడు. ఆ చిత్రం నిపుణుల ఆమోదం పొందితే, అతనికి డిప్లొమా ఇవ్వబడుతుంది. అతడు స్వతంత్ర దర్శకుడవుతాడు.

ఇతర దేశాల్లో డైరెక్టర్లకీ, రష్యన్ డైరెక్టర్లకీ పెద్ద తేడా ఉంది. ప్రభుత్వమే ధనమూ, ఇతర సాంగులూ సప్లయి చేస్తుంది కనుక, అక్కడి డైరెక్టరు ఏ చీకూ చింతా లేకుండా తన చిత్రం స్థాయిని అభివృద్ధి చెయ్యడానికి ఎక్కువకాలం వినియోగించ వీలవుతుంది. ఇండియాలో అలా కాదు. డబ్బు విషయమై డైరెక్టరు ఎప్పుడూ బాధపడుతూనే ఉంటాడు. సమయానికి డబ్బు అందుతుందో లేదోనని అసమానమూ బాధపడే డైరెక్టరు నుంచి చిత్రాలు ఎలా తయారుచేయగలడు? రష్యాలోని చిత్రనిర్మాణపద్ధతి సరియైనదని నా అభిప్రాయం. ప్రభుత్వము ఫిలిం పరిశ్రమను కంట్రోలు చేస్తుంది. డైరెక్టర్లను, ఇతరులను ఉద్యోగంలోకి తీసుకుంటుంది. కథావస్తువులనుకూడా

★ రష్యాలో ఫిలిం టెక్నిక్ అభివృద్ధి ★

సాంస్కృతిక శాఖవారే నిర్ణయిస్తారు. ఒక కథావస్తువు నిర్ణయించబడినప్పుడు, దాని కయ్యే వ్యయాన్ని అంచనా వేస్తారు. ఆ బడ్జెట్ కంటె తక్కువలోనే చిత్రనిర్మాణం పూర్తయితే మిగిలిన ధనాన్ని అందులో పాల్గొన్న పనివారికే ముట్టచెబుతారు. ఇది గాక ఆర్డర్ ఆఫ్ లెనిన్, స్టాలిన్ ప్రైజ్ మొదలైన గౌరవ బహుమతులవల్ల ప్రతి డైరెక్టరుకూ ఉత్తమ చిత్రనిర్మాణానికి అవసరమైన ప్రోత్సాహం కలుగుతుంది. రష్యన్లకు సాధారణంగా 'గ్లామర్' చిత్రాలంటే ఇష్టంలేదు. కాని భారతీయ చిత్రాలు క్రొత్త కావడంమూలాన వారు వాటిని విశేషంగా అభిమానించారు. హిందీ చిత్రాలు రష్యన్ భాషలోకి డబ్ చేసిన విధానం అతి విస్పష్టంగా ఉండి, అవి అసలు హిందీ చిత్రాలా లేక రష్యన్ చిత్రాలా అని అనుమానం కలిగించాయి. హాలీవుడ్ చిత్రాలకు నిర్మాణవ్యయం చాలా ఎక్కువగా ఉంటుంది. అవి ఎక్కువగా బాక్సాఫీసు కోసమే తయారుచేయబడతాయి. రష్యన్ చిత్రాలకు ధనవ్యయం క్రమపద్ధతిలో ఉంటుంది. పైగా అవి కళయే ఆదర్శంగా కలిగిఉంటాయి."

విజయభట్ అక్కడ ఉన్నప్పుడు ఇన్స్టిట్యూట్ ఆఫ్ సినిమటోగ్రఫీని దర్శించాడు. అందులో 810 మంది విద్యార్థులు వివిధ శాఖల్లో తర్ఫీదు పొందుతున్నారు. ఆ ఇన్స్టిట్యూట్‌లో వివిధ దేశాల డాక్యుమెంటరీ చిత్రాల లైబ్రరీ ఒకటి ఉన్నదట. అక్కడ చిత్ర నిర్మాణంలో రిసెర్చి జరుగుతుందట.

రష్యా, ఇండియాల మధ్య ఫిలిం వ్యాపారం పెంపొందాలని, దీనికి ప్రభుత్వాల స్థాయిలో ఒడంబడికలు జరగవలసి ఉందనీ రాజ్ కపూర్ కూడా అన్నాడు. రష్యన్ నటులకు బాగా తర్ఫీదు ఇవ్వబడుతుందనీ, సిద్ధాంత విషయాల్లోకూడా వారు ఎంతో నేర్చుకునిగాని రంగంలోకి ప్రవేశించరనీ ఆయన అన్నాడు.

"దో బిఘా జమీన్" చిత్రం ఎడిటర్ హృషీకేశ్ ముఖర్జీ తన పర్యటనను గూర్చి చెబుతూ, మన ఫిలిం టెక్నీషియన్లు నిత్యమూ ఆర్థిక ఈతిబాధలకు లోనవుతూ ఉండగా రష్యాలో అటువంటిదేమీ కనిపించలేదనీ, వారికి పూర్తిగా ఆర్థిక భద్రత ఉన్నదనీ అన్నాడు. రష్యాలో చాలామంది డైరెక్టర్లు ఎడిటింగ్‌లో సంపూర్ణ శిక్షణ పొందిఉంటారని ఆయన అన్నాడు.

ఆర్. కె. ఫిలిమ్స్ వారి కామెరామాన్ రాధూ కర్మార్కర్, రష్యాలో 80% చిత్రాలు వర్ణచిత్రాలనీ, వారి ఆక్వాకలర్ టెక్నికలర్ అంత బాగుండకపోయినా చూడడానికి బాగుంటుందనీ అన్నాడు. ఫొటోగ్రఫీ విద్యార్థులు నాలుగేళ్ళపాటు తర్ఫీదు పొందుతారనీ, తరవాత ఒక ఏడు



"కాసనోవాస్ బిగ్ నైట్" అనే పారమౌంట్ చిత్రంలో బ్రహ్మాండమైన సెట్టు. వెనీస్ పట్టణపు కాలువదృశ్యం కావలసిరాగా స్టూడియోలోనే 400 అడుగుల పొడుగున, 80 అడుగుల వెడల్పున ఒక పెద్దకాలువ తయారుచేశారు.

అనుభవం సంపాదించి తరవాత నిర్మాణరంగంలోకి దిగుతారనీ, వారి టెక్నికల్ తర్ఫీదు చాలా ఉత్తమంగా ఉంటుందనీ కూడా ఆయన అన్నాడు.

రష్యన్లు, భారతీయులు కలిసి ఇండియాలో చారిత్రక చిత్రాలు, ఇతర చిత్రాలు నిర్మించే విషయం తాము రష్యన్ సాంస్కృతిక మంత్రితో చర్చించామని డైరెక్టరు బిమల్ రాయ్ చెప్పాడు. మన పరిశ్రమకంటె వారి పరిశ్రమ చాలా అభివృద్ధి పొందివుందనీ, ఇదివరకు రష్యాలో ఎక్కువగా ప్రచార చిత్రాలు తయారయ్యేవనీ, ఇప్పుడు వాటి అవసరం తీరిపోయింది కనుక వినోదాత్మక చిత్రాలు ఎక్కువగా తయారుచేస్తున్నారనీ ఆయన చెప్పాడు.

నటన విషయంలో రష్యన్లకు, మనకూ తేడాలేదనీ, కాని వారి చిత్రాల్లో టెక్నికల్ పరిణతి ఎక్కువగా వుంటుందనీ, నటుడు బల్రాజ్ సాహ్నీ చెప్పాడు. వారి స్టూడియోల్లో ఆధునిక పరికరాలు సమృద్ధిగా ఉంటాయనీ, వారి స్టూడియోలతో పోలిస్తే మన స్టూడియోలు చాలా బీదవిగా కనిపిస్తాయనీ కూడా ఆయన అన్నాడు.

సంపాదకునకు లేఖ :—

"శశిరేఖా పరిణయం"

ఆర్యా,

"విజయావారు "శశిరేఖా పరిణయము"ను తీయదలచిరని పత్రికాముఖంగా తెలిసినప్పటినుండి వారి కొక సలహా ఇయ్యవలయునని నా మనస్సువ్విళ్ళూరుచున్నది. కాన నాకు తోచిన సలహా ఇస్తున్నాను. శశిరేఖా పరిణయాన్ని గేవాకలర్ లో తీస్తే ఒక అదనపు ఆకర్షణ కలుగుతుంది. హిందీ చిత్రరంగంలో గేవాకలర్, టెక్నికలర్ చిత్రాలు విడుదలైనాయి, ఇంకా విడుదల కానున్నవి. ఇంతవరకు తెలుగులో ఒక కలర్ చిత్రంకూడా తయారవకుండా వుండటం ఆంధ్రులు వెనకబడిన జాతి అనడానికి నిదర్శనంగా ఉంది. గేవాకలర్ లో తీయుటకు శక్తిసామర్థ్యములు తెలుగు సినీరంగంలో విజయా వారి కున్నంతగా ఇంకెవరికీ లేవనుటలో అతిశయోక్తి లేదేమో!

విజయవారు శశిరేఖా పరిణయాన్ని గేవాకలర్ లో, క్రొంగ్రొత్త పోకడలతో భారతీయ నృత్యాలతో పౌరాణిక యుగం ప్రతిబింబించేలాగున తీయవలయునని నా సలహా..!

తప్పక గేవాకలర్ లో నిర్మిస్తే ఎంతో రాణిస్తుంది. ఆ కాలపువారికి ఈ కాలపు నటీనటులకు చాలా భేదమున్నది. ఆనాటి దొమ్మేటి యడవల్లులు ఈనాడు రావడం చాలా కష్టం. కాని, ఉన్నదానితోనే సర్దుకోవటం మంచిది. ఇప్పటి హీరోలే ఆ పౌరాణిక పాత్రలు వేస్తే అది యొక వింతగా నూత్న అభిరుచి కలిగిస్తుంది.

కె. వి. గారి చేతిలో రాయికూడ సానపట్టిన రత్నంవలె మెరుగొందగలదు కాన శశిరేఖా పరిణయాన్ని "గేవాకలర్" లో తీసి ప్రథమ తాంబూలం అందగలరని ఆశిస్తున్నా.

కనుపర్తి విఠల్ రావు
—నెల్లూరు.

మద్రాసులో "పెద్ద మనుషులు"

మద్రాసులోని ఆంధ్రులకు వాహినీవారి 'పెద్ద మనుషులు' చిత్రాన్ని చూసే అవకాశం ఇన్నాళ్ళకు లభించింది.

ప్రజాక్షేమం అనే బురఖా తగిలించుకొని తమ స్వార్థం కోసం ఎంతటి పనిచేయటానికీ వెనుదీయని "పెద్దమనుషులు" పాత్రలను మన నిత్యజీవితంలో సాధారణంగా చూస్తూంటాం.

నటన విషయంలో — పెద్దమనుషుల్లో ప్రముఖుడుగా, పెద్ద గూడుపుఠాణీలకు ముఖ్యసారధిగా చైర్మన్ ధర్మారావు పాత్ర ధరించిన గౌరీనాథశాస్త్రిగారు చూపిన నటనా విశేషం అమోఘం. హుందాతనంతోనూ, మాటల గాంభీర్యంతోనూ గౌరీనాథశాస్త్రిగారు ఆ పాత్రకు జీవంపోశారు. వారి తర్వాత చెప్పుకోవలసింది సిద్ధాంతి పాత్రధారియైన వంగర వెంకటసుబ్బయ్యగారు. ఆ సిద్ధాంతి పాత్ర వంగర కోసమే పుట్టిందో లేక వంగర ఆ పాత్ర కోసమే పుట్టాడో ఏమో కాని, కాకాపట్టి కార్యం సాధించుకునే చతురుడుగా ఆయన అత్యుత్తమంగా నటించారు. ఇక చింతపులుసు శేషావతారంగా సి. హెచ్. కుటుంబరావ్, కంట్రాక్టర్ నాగోజీగా ఎ. వి. సుబ్బారావ్ గార్లు కూడా బాగానే నటించారు. ఒకప్పుడు విలన్ పాత్రలు ధరించి పాలికేకలు పెట్టిన ఎమ్. లింగమూర్తిగారు, రామదాసు పాత్రలో నిజాయితీ పరుడుగానూ, శాంతస్వభావుడు గానూ నటిస్తూ, చక్కని దర్శకత్వంలో తానెంత బాగా నటించగల్గిందీ, నిరూపించారు. ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ రామచంద్ర కాశ్యప గారు కూడా తన పాత్రౌచిత్యాన్ని గుర్తించి నటించారు. శ్రీరంజనికి ఆ పద్మ పాత్ర కొత్తది కాదు; కనుక అవిడ కూడా సునాయాసంగా మామూలు ఫక్కీలోనే నటించింది. చిత్రానికి ఆయువుపట్టు తిక్కశంకరంగా నటించిన రేలంగి. ఇదివరకు చిత్రాలలో రేలంగి ధరించిన పాత్రలు ఒక ఎత్తూ, ఈ తిక్కశంకరం పాత్ర ఒక ఎత్తు. నటులలో రేలంగికే అగ్రతాంబూలం. తతిమ్మా పాత్రధారులు కూడా తమ పాత్రలకు న్యాయం చేకూరుస్తూ చక్కగా నటించారు.

ఇక సంభాషణలు. చిత్రలోకానికి డి. వి. నరసరాజుగారు క్రొత్తవారైనా— ఆ క్రొత్తవారన్న సంగతిని చిత్రం చూస్తున్నంత సేపూ ప్రేక్షకులు మరచిపోతారు. సహజమైన సంభాషణలతో, రసవత్తరమైన సంఘర్షణలో, హాస్యంతో సినిమా సంభాషణల రచనలో ఒక విశిష్టరూపాన్ని సృష్టించింది నరసరాజుగారి కలం. సిద్ధాంతి మాట్లాడే భాషకూ, శేషావతారం భాషకూ ఎంతో తేడావుంది. ఇలా పాత్రౌచిత్యాన్ని గమనించి కథకు ఎంతో జీవంపోశారు నరసరాజుగారు. నిజానికి, ఒక్క ముక్కలో చెప్పాలంటే—సంభాషణలను ఇంతకన్నా బాగా రాయటానికి వీల్లేదు—అన్నంతగా రచించారు ఆయన.

కొండారెడ్డిగారి ఛాయాగ్రహణం విశిష్టంగా వుంది. ఇన్ డోర్ సీన్స్ కన్నా, ఔట్ డోర్ షాట్స్ మాత్రం - చాలా బాగున్నాయ్. పాటల్లో 'శివశివ మూర్తివి గణనాథా,' 'నందామయా గురుడ నందామయా' అన్న రెండు పాటలూ చాలా బాగున్నాయ్.

ఈ చిత్రపు ఔన్నత్యానికి మూలకారణం - కె. వి. రెడ్డి, నరసరాజు, తిలక్ గార్ల సినేరియా రచన. ఇక పాత్ర రచనా విషయంలోనూ, కంటిన్యూయిటీ పాటించటంలోనూ రెడ్డిగారి నైపుణ్యం ఎలాంటిదో చెప్పనక్కర్లేదు. పాత్రధారుల నుండి తనకు కావలసిన నటన ఏమిటో, దాన్ని ఎలా పొందాలో తెలుసుకునే సమర్థత గల దర్శకులు కె. వి. రెడ్డిగారొక్కరే

నారసింహ లేహ్యము



బంగారు చేర్చబడినది. మేహము, నీర్కాక, నిస్సత్తువ, శుక్లనష్టమును హరించి బలమును, కాంతిని, వీర్యవృద్ధిని కలిగించు వరప్రసాదము—

20 తు॥ డబ్బి రు. 8-4-0 పోస్టేజి 15 అ.

పి. సి. ఎ & కంపెని. "ఆయుర్వేదసమాజం"
పెరిదేపి- నెల్లూరు జిల్లా.



అశ్వరాజ్ వారి "అన్నదాత" లో సావిత్రి నాటక ఘట్టం: సత్యవంతుడి ప్రాణాలు యముడు తీసుకుపోతున్న సన్నివేశంలో రంగారావు, నాగేశ్వరరావు, అంజలీదేవి.

"పెద్దమనుషులు"

అని చిత్రం చూస్తున్నంత సేపూ బాగా స్పష్టమవుతుంది. పెద్దమనుషులు దేవాలయం త్రవ్వే కార్యక్రమంలో అప్పుడప్పుడూ ఓవల్టిన్నూ, తాంబూలాలూ సేవించేటప్పుడూ; ఛైర్మన్ తన విధవ సోదరి ప్రియుడగు కార్ డ్రైవర్‌ను తుపాకితో కాల్చేముందు సృష్టించిన గాలి దుమారాలూ, ఆయా సన్నివేశాల వాతావరణం దర్శకుని ప్రతిభను నిరూపిస్తున్నాయి. 'వాన్నా పులి' నీతి దాయక నృత్య నాటిక సందర్భోచితంగానూ, చక్కగానూ వుంది. ఇలా కె. వి. రెడ్డిగారి మెళుకువలు చిత్రమంతా కన్పిస్తూనే వున్నాయి.

ఎంత మంచి చిత్రానికైనా కొన్ని స్వల్పలోపాలు వుండక తప్పదు. ఇతరదర్శకులను మల్లేనే కె. వి. రెడ్డిగారుకూడా అనవసరంగా వీధిగాయకుల నృత్యాన్నీ, వే పస్య గానాలనూ, శ్రీరంజని చేత ఆ రెండు శోకగీతాలనూ ఎందుకు ప్రవేశ పెట్టారో బోధపడకుండా వుంది. పైగా రామదాసు 'క్రెడిల్' పని చేయిస్తూండగా అందులో ఒకభాగం ఉన్నట్లుండి విరిగి అమాంతంగా ఊడిపడిపోవటమూ, త్రవ్వుతూండగా దేవాలయపు పునాదికి దెబ్బతగిలి ఆలయం నేలకూలటమూ ఇత్యాది దృశ్యాలు అసహజంగా వున్నాయి. పునాదిని తొలగిస్తే కట్టడము నేల కూలుతుందన్న సంగతి నాగోజీరావ్ లాటి కంట్రాక్టర్‌కైనా తెలియక పోతుందా? లేదా కాస్సేపటికి నేలకూలే ఆ కట్టడము అవశ్యాన ఊగుతూంటే నెత్తిన పడుతుందని ఎవరికైనా తెలియక పోతుందా? ధనరాసులమూల్గుడు ధ్వనులు కూడా అసహజంగా ఉన్నాయి. పెద్దమనుషుల గూడు పురాణీలను తిక్క శంకరం బయట పెట్టినప్పుడూ, వారి మోసాలనూ, అత్యాచారాలనూ రామదాసు పత్రిక ద్వారా బహిరంగ పరచినప్పుడూ అవి ప్రజల్లో ఎలాటి భావాలను కల్గించాయో ఒక్క సీనులోనైనా చూపించి వుంటే చిత్రం మరింత రక్తికట్టివుండేది.

ఏది ఎలావున్నా, పదేపదే పాత్రలనోట ఊత పదాలను పల్కరించకుండా, "జువరి జమ్స్" అనబడే వెకిలి వేషాలను వేయించకుండానే ఇంత మంచి చిత్రాన్ని నిర్మించిన కె. వి. రెడ్డిగారు ఎంతో అభినందనీయులు.

"పెద్దమనుషులు" చిత్రం వాహినీ జేవర్ విశిష్టతకు మరోక గీటురాయి.


జి. వి. జి. కె, —మద్రాసు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press. 7, Thambu Chetty St. Madras

అమ్మకమునకు సిద్ధముగా వున్నది!

ప్రఖ్యాత ఫ్రెంచి నవలాకారుడు

విక్టర్ హ్యూగో రచించిన



నవలకు పుస్తకరూపంలో తెనుగు అనువాదం


అనువాదకులు: సూరంపూడి సీతారాం

(ఆంధ్రపత్రిక - సచిత్ర వారపత్రిక నుండి పునర్ముద్రితం

వెల: రూ. 1-8-0 ★ **పోస్టుఖర్చులు ప్రత్యేకం.**

మీ కాపీకై నేడే వ్రాయండి.

ఆంధ్ర గ్రంథమాల, మద్రాసు-1.



అవును, ఈ ప్రణాళిక నా కొరకే!

వేలాది గ్రామములలో విద్యుద్దీపములు నెలకొల్పబడును. చేనేత మగ్గాలు, లేతులు, కుంకారములు పనిచేయ నారంభించును. ప్రతి చిన్న శిల్పి సంఘముపై గ్రామ పరిశ్రమాభివృద్ధి ఆధారపడియుండును. ప్రతియొక్కనికి ఉపాధి లభించును. మన శక్తి సంపదల నభివృద్ధిచేసి యినుమడింపచేయుటకై పంచవర్ష ప్రణాళికలో 127 కోట్ల రూపాయలు కేటాయించబడినవి. వివిధోపయోగకరములగు హైడ్రో ఎలక్ట్రిక్ స్కీములద్వారా పరిశ్రమలకు చౌకగా విద్యుచ్ఛక్తి లభించగలదు. ప్రపంచములోని ప్రముఖ రాజ్యములలో నొకటిగా పరిగణింపబడుటయే మన దేశపు దృఢ సంకల్పమనుట కిదే తార్కాణము.

ఎన్నో వేల టన్నుల ఉక్కు ఈ ప్రణాళికనందలి వివిధ కార్యక్రమములను అమలుపరచుట కవసరము. ఇటులనే పలువిధములుగా ఉక్కు మనదేశము; ప్రజల భావిసౌభాగ్యత, ఐశ్వర్యములకు పునాది వేయుచున్నది.

ది తాతా ఐరన్ అండ్ స్టీల్ కంపెనీ లిమిటెడ్

TN